www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

బుధవారం
25-12-2024

సంపుటి : 01 | సంచిక : 233 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




## ఎన్నికల నిబంధనల్లో మార్పులపై సుప్రీంను ఆశ్రయించిన కాంగ్రెస్

- సవరణలను సవాలు చేస్తూ రిట్ పిటిషన్ దాఖలు
- ఎలక్ట్రానిక్ రికార్డులను తనిఖీ నిబంధనల్లో ఇటీవల మార్పులు చేసిన ఎన్నికల సంఘం
- ఏకపక్షంగా మార్పులు చేయడం దారుణంః జైరాం రమేశ్

**ఢిల్లీ:** ఎన్నికల ప్రక్రియకు సంబంధించి నిబంధనల్లో మార్పులు చేయడాన్ని వ్యతిరేకిస్తోన్న కాంగ్రెస్.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఈ చర్యల వల్ల ఎన్నికల ప్రక్రియ సమగ్రతకు భంగం కలగవచ్చని కాంగ్రెస్ పేర్కొంది. ఎన్నికల కమిషన్ ఇటీవల చేసిన సవరణలను సవాలు చేస్తూ రిట్ పిటిషన్ మిగతా2లో...



## నాలుగేళ్లలో 20లక్షల ఇళ్లు నిర్మించి తీరుతాం

- సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం
- దరఖాస్తుదారుల సర్వేలో వేగం పెరిగింది
- ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి
- వెబ్‌సైట్, టోల్ ఫ్రీ నంబరు అందుబాటులోకి తీసుకొస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:** కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించనున్నట్టు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల సర్వేలో వేగం పెరిగిందని, ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి చేసి మొబైల్ యాప్‌లో నమోదు చేసినట్లు వెల్లడించారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వెబ్‌సైట్, టోల్ ఫ్రీ నంబరు అందుబాటులోకి తీసుకొస్తామని పొంగులేటి చెప్పారు. మిగతా2లో...

## ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు


- 5 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు నియామకం
- ఆమోదముద్రవేసిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



2

## కేసీఆర్, హరీశ్‌రావుకు హైకోర్టులో ఊరట

- భూపాలపల్లి జిల్లా సెషన్స్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ
- పిటిషన్ వేసిన రాజలింగమూర్తికి ఉన్నత న్యాయస్థానం నోటీసులు



2

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఎపిసోడ్ రోజుకో మలుపు తిరుగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా అల్లు అర్జున్ యాక్టివిటీ ఉందంటూ పోలీస్ శాఖ భావిస్తోంది. ప్రత్యేకించి బెయిల్ రూల్స్‌కు విరుద్ధంగా అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టారు. దీంతో సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో పోలీసులు సీరియస్ యాక్షన్‌కు దిగుతున్నారు. ఇప్పటికే మధ్యంతర బెయిల్‌పై ఉండటంతో జనవరి 21 వరకైతే అరెస్ట్ అవకాశం లేదు. కానీ, బెయిల్ రద్దుపై ఫోకస్ పెట్టారు పోలీసులు. హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను సవాల్ చేస్తూ.. సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. అందుకోసం సీసీటీవీ ఫుటేజీ, ఘటన జరిగిన రోజు దొరికిన వీడియో ఫుటేజ్ ఆధారంగా పక్కా విచారణ బృందం పక్కా ఆధారాలు సేకరిస్తోన్నట్లు తెలుస్తోంది. దీంతో అల్లు అర్జున్‌ను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారణ చేపట్టారు. పలు కీలక అంశాలపై ప్రశ్నలు వేసిన స్టేట్ మెంట్ రికార్డు చేశారు.



# మూడున్నర గంటలు 20 ప్రశ్నలు!

### సంధ్య థియేటర్ ఘటనలో రోజుకో మలుపు

- నిబంధనలకు విరుద్ధంగా అల్లు అర్జున్ యాక్టివిటీ..
- బెయిల్ రూల్స్‌కు విరుద్ధంగా వ్యవహరించడంపై పోలీసులు సీరియస్
- బెయిల్ రద్దుపై సుప్రీంకోర్టుకు పోయే యోచన
- అందుకోసం పక్కా ఆధారాలు సేకరణ
- బన్నీకి నోటీసులు జారీ చేసి పోలీస్ స్టేషన్‌కు పిలిచి విచారణ
- తొక్కిసలాట వీడియో చూపించి ప్రశ్నలు
- ప్రెస్‌మీట్‌లో బన్నీ మాట్లాడిన అంశాలపైనా ప్రశ్నలు
- పలు కీలక అంశాలపై ప్రశ్నలు..స్టేట్‌మెంట్ రికార్డు..
- మరోసారి విచారణకు రావాలని వెల్లడి

**విశ్వంభర, హైదరాబాద్:** సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో హైదరాబాద్ లోని చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో సినీ నటుడు అల్లు అర్జున్ విచారణ పూర్తయింది.. పోలీసులు అల్లు అర్జున్ ను మూడున్నర గంటల పాటు విచారణ జరిపారు..మంగళవారం అడ్వొకేట్ అశోక్ రెడ్డితో కలిసి అల్లు అర్జున్ విచారణకు హాజరయ్యారు.. అనంతరం స్టేషన్ లో పోలీసులు అల్లు అర్జున్ స్టేట్‌మెంట్ ను రికార్డు చేశారు.. స్టేట్మెంట్ రికార్డు తర్వాత అల్లు అర్జున్ పోలీస్ స్టేషన్ నుంచి ఇంటికి వెళ్లిపోయారు.. డిసెంబర్ 4న అల్లు అర్జున్ పుష్ప2 ప్రిమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌కి వెళ్లినప్పుడు అక్కడ తోపులాట జరిగింది.. లోయర్ బాల్కనీలో గేట్ తీసినప్పుడు అక్కడ జరిగిన తోపులాటలో రేవతి చనిపోయింది. ఆతర్వాత అమెను అక్కడి నుంచి థియేటర్ బయటకు తీసుకొచ్చారు. రేవతితోపాటు ఆమె కొడుకు శ్రీతేజ కూడా అప్పుడు అపస్మారక స్థితిలో ఉన్నారు. ఈ తొక్కిసలాట మిగతా2లో...

## సర్పంచులు, ఎంపీటీసీల పెండింగ్ బిల్లుల విడుదలకు చర్యలు

- గత బీఆర్ఎస్ ప్రభుత్వమే పనులు చేయించి బిల్లులు పెండింగ్‌లో పెట్టారు
- వారే రోడ్లపైకి వస్తాం.. ధర్నాలు చేస్తామనడం ఎంతవరకు సమంజసం
- ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**విశ్వంభర, హైదరాబాద్:** సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీల పెండింగ్ బిల్లుల విడుదలకు ఆలోచన చేస్తున్నామని, ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అన్నారు. పెండింగ్ బిల్లులకు సంబంధించిన అంశాలపై డిప్యూటీ సీఎం ప్రకటన విడుదల చేశారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు చేసిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు సుమారు రూ.1,300 కోట్ల వరకు ఉన్నాయన్నారు. అందులో రూ. 10 లక్షల లోపు ఉన్న బకాయిల విలువ సుమారు రూ.400 కోట్లు ఉన్నట్లు చెప్పారు. మొదటగా రూ.10 లక్షల లోపు ఉన్న పెండింగ్ బిల్లులను విడుదల చేసేందుకు ఆలోచన చేస్తున్నట్లు భట్టి పేర్కొన్నారు. సర్పంచులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు తానూ గమనించి మిగతా2లో...

## 42 శాతం రిజర్వేషన్లను ఎగవేసే ప్రయత్నం చేస్తే ఊరుకోం

- బీసీలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ఏడాది గడిచినా ఒక్క హామీ కూడా అమలు చేయలేదు
- బీసీలకు అన్యాయం చేస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు: ఎమ్మెల్సీ కవిత



2

## హైడ్రా ఏర్పాటు తర్వాత ప్రజల్లో చైతన్యం

- గూగుల్ మ్యాప్స్ ద్వారా బఫర్‌జోన్‌లు తెలుసుకునే అవకాశం
- ప్రజలు నివాసం ఉంటున్న ఎలాంటి భవనాలు కూల్చబోం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్

**విశ్వంభర, హైదరాబాద్:** హైడ్రా ఏర్పాటు తర్వాత ప్రజల్లో చైతన్యం పెరిగిందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో ఈటీవీ నిర్వహించిన ఫోన్-ఇన్ కార్యక్రమంలో ఆయన ప్రజలు అడిగిన ప్రశ్నలకు మిగతా2లో...



మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

## అక్రిడేషన్ కార్డుల గడువు మరో 3 నెలలు పొడిగింపు



- రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హరీశ్ ఉత్తర్వులు జారీ

2



## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 98 | ₹ 120 |
| **స్కిన్** | **స్కిన్ లెస్** |
| ₹ 174 | ₹ 198 |

## రైతుకే భరోసా లేదు

- రూ.26వేల కోట్ల రైతు భరోసా ఎగ్గొట్టారు
- కల్లోల కాంగ్రెస్ పాలనలో.. ధాన్యం కొనుగోళ్లు లేక రైతన్నల ఆందోళనలు
- ఉత్పత్తి 1.53కోట్ల మెట్రిక్ టన్నులు.. ప్రభుత్వం కన్నది 46 లక్షల మెట్రిక్ టన్నులు
- ఎక్స్ వేదికగా కేటీఆర్



2




### ముల్కీ రూల్స్ పోరాటం నుంచి తెలంగాణ ఉద్యమం వరకు

# పుస్తక రూపం తేవాలి

నేటికీ వర్గాల మధ్య పోరుతో దేశంలోని కొన్ని ప్రాంతాలు అట్టుడుకిపోతున్నాయి

అలాంటి చోట శాంతి నెలకొనాలి

'నట్స్ అండ్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్' పుస్తక ఆవిష్కరణలో రేవంత్

**విశ్వంభర, హైదరాబాద్:** యుద్ధం వద్దు - శాంతి ముద్దు అంటూ అఖిల భారత శాంతి, సహృద్భావన సంస్థ మాజీ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ ఎమ్మెల్సీ కొంపెల్లి యాదవరెడ్డి రాసిన 'నట్స్ అండ్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్' పుస్తకాన్ని హైదరాబాద్ రవింద్రభారతిలో సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. శాంతిని కాంక్షిస్తూ 35 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో ఈ పుస్తకం రాయడం గొప్ప విషయమని సీఎం కొనియాడారు. నేటికీ వర్గాల మధ్య పోరుతో దేశంలోని కొన్ని ప్రాంతాలు అట్టుడుకిపోతున్నాయని, అలాంటి చోట శాంతి నెలకొనాలని సీఎం కాంక్షించారు. ముల్కీ రూల్స్ పోరాటం నుంచి నేటి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు ప్రత్యేక పరిణామ ఘట్టాలపై కూడా పుస్తకం తీసుకురావాలని సీఎం కోరారు. శాంతి తనంతట తాను రాదని.. దానికోసం అందరం కృషి చేయాలని, క్షిపణుల కోసం కాకుండా శాంతి మిగతా2లో...

# 42 శాతం రిజర్వేషన్లను ఎగవేసే ప్రయత్నం చేస్తే ఊరుకోం

**విశ్వంభర, హైదరాబాద్ :** కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట బీసీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని, హామీల అమలు కోసం పోరాటం చేస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా బీసీలకు ఒక్క హామీ కూడా అమలు చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మరీ ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనను ఎగవేసే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. మంగళవారం నాడు తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు, విశ్వకర్మ కుల సంఘాల నాయకులు ఎమ్మెల్సీ కవితను తన నివాసంలో కలిశారు. తమకు ఇచ్చిన హామీల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... బీసీల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులవృత్తులను కుదేలు చేస్తున్నదని విమర్శించారు. కుల వృత్తుల వారికి ప్రభుత్వం కనీస మద్ధతు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అత్యధికంగా బీసీ విద్యార్థులు లబ్ది పొందే ఫీజు రియింబర్స్‌మెంట్, పూలే స్కాలర్ షిప్ పథకాల నిధుల విడుదలలో ప్రభుత్వం జాప్యం చేయడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. బీసీలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఐక్యతను చాటి హామీల అమలుకు ప్రభుత్వాన్ని నిలదీద్దామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో బీసీల కోసం అనేక విప్లవాత్మక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని, ఇప్పుడు వాటికి కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. ఇప్పటి వరకు బీసీ సంక్షేమానికి ఎంత ఖర్చు చేశారని చెప్పాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యునైటెడ్ ఫులే ఫ్రంట్ నాయకులు బొల్లా శివ శంకర్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు కొట్టాల యాదగిరి ముదిరాజ్, దాసరి నరేష్ ముదిరాజ్, నాగభూషణం ముదిరాజ్, భిక్షపతి ముదిరాజ్, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ చీఫ్ & ఫౌండర్ విశ్వనాథుల పుష్పగిరి, జాతీయ సహాయ కార్యదర్శి చొల్లేటి ప్రభాకర్, అబ్బోజు రామ్ సుధాకరాచారి, హేమ జిల్లోజు, స్థపతి, యూత్ వింగ్ కార్యదర్శి నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు.



# నాలుగేళ్లలో 20లక్షల ఇళ్లు నిర్మించి తీరుతాం

(మొదటి పేజీ తరువాయి)
జిల్లాకు ఒక ప్రాజెక్టు డైరెక్టర్‌ను నియమించినట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినప్పటికీ నాలుగేళ్లలో 20లక్షల ఇళ్లు నిర్మించి తీరుతామని మంత్రి పునరుద్ఘాటించారు. హిమాయత్‌నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలన జనవరి మొదటి వారానికి పూర్తవుతుందన్నారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేసి సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన హౌసింగ్ కార్పొరేషన్‌ను తిరిగి బలోపేతం చేస్తున్నామని.. వివిధ విభాగాల్లో ఉన్న కార్పొరేషన్ ఉద్యోగులను 95శాతం వెనక్కి తీసుకొచ్చినట్లు మంత్రి వెల్లడించారు. నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లు నిర్మించడానికి అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై త్వరలో విధివిధానాలు ప్రకటించనున్నట్లు పొంగులేటి తెలిపారు.

# మూడున్నర గంటలు.. 20 ప్రశ్నలు!

(మొదటి పేజీ తరువాయి)
విషాదంలో రేవతి చనిపోగా.. శ్రీతేజ ఇంకా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. శ్రీతేజ్ పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది. పోలీసులు అనుమతి నిరాకరించినా ర్యాలీ నిర్వహించి ఒకరి మృతికి కారణమయ్యాడనే అభియోగంతో చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఆయనకు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయటంతో చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యారు. కాగా.. సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాట కేసులో చిక్కడపల్లి పోలీసులు 18 మందిపై కేసు నమోదు చేశారుఈ కేసుకు సంబంధించి ఇటీవల పోలీసులు ప్రెస్‌మీట్ నిర్వహించి పలు వీడియోలు బయటపెట్టారు. అయితే అంతకుముందు రోజు అల్లు అర్జున్ కూడా ప్రెస్‌మీట్ నిర్వహించి తాను చెప్పాలనుకున్నది చెప్పేశాడు. ఘటన జరిగినట్లు తర్వాతి రోజు తెలిసిందని.. ఆ వార్త విని కుంగిపోయానన్నాడు అల్లు అర్జున్. ఈ నేపథ్యంలోనే అల్లు అర్జున్ ను విచారణకు పిలిచారు. దీంతో సినీనటుడు అల్లు అర్జున్ తన తండ్రి, నిర్మాత అల్లు అరవింద్‌తో కలిసి మంగళవారం ఉదయం 11.05 గంటలకు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. వారితో పాటు అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్‌రెడ్డి, బన్నీ వాసు ఉన్నారు. సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన.. తదనంతర పరిణామాలపై పోలీసులు అల్లు అర్జున్‌ను మధ్యాహ్నం 2.47 గంటల వరకు ప్రశ్నించారు. ఏసీపీ రమేశ్, ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ సమక్షంలో సెంట్రల్ జోన్ డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ ఆయన్ను ప్రశ్నించారు. తొక్కిసలాట ఘటనపై పోలీసులు ఇటీవల 10 నిమిషాల వీడియోను విడుదల చేశారు. దాని ఆధారంగా ప్రశ్నించినట్టు సమాచారం.అల్లు అర్జున్ ను విచారించిన పోలీసులు ఏయే అంశాలపై స్టేట్‌మెంట్ రికార్డు చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఈతొక్కిసలాటకు దారి తీసిన పరిస్థితులపై అల్లు అర్జున్‌ని పోలీసులు ప్రశ్నించారు. రోడ్‌షో లేదా ర్యాలీకి పోలీసులు అనుమతి ఇవ్వలేదని అయినా థియేటర్‌కు ఎందుకు వచ్చారని పోలీసులు ప్రశ్నించినట్లు తెలుస్తోంది.. అల్లు అర్జున్ ప్రెస్‌మీట్‌లో ప్రస్తావించిన అంశాలపైనా పోలీసులు ఆరా తీసినట్లు తెలుస్తోంది. సంధ్య థియేటర్ సీనియర్ మేనేజర్ నాగరాజును పోలీసులు రెండు రోజుల కస్టడీకి తీసుకొని వివరాలు రాబట్టారు. పుష్ప-2 ప్రీమియర్ షోకు అల్లు అర్జున్ సహా ఇతర నటీనటుల రాకకు పోలీసులు అనుమతి తిరస్కరించినట్లు నాగరాజు అంగీకరించారు. అయితే, ఈ విషయాన్ని నాగరాజు చెప్పారా? లేదా? అనే విషయంపై అల్లు అర్జున్‌ను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. థియేటర్ యాజమాన్యం నుంచి సమాచారం అందిందా?.. లేదా? అందినప్పటికీ అల్లు అర్జున్ ప్రీమియర్ షోకు వచ్చారా?అనే అంశంపై ప్రశ్నలు అడిగినట్లు సమాచారం. మూడున్నర గంటల పాటు కొనసాగిన విచారణలో పలు కీలక అంశాలపై ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది.దాదాపు 20 ప్రశ్నలకు పోలీసులు సమాధానాలు అడిగారు.. కొన్ని ప్రశ్నలకు అల్లు అర్జున్ మౌనంగానే ఉండిపోయారు.. విచారణ సమయంలో అల్లు అర్జున్‌కి పోలీసులు తొక్కిసలాట వీడియో చూపించినట్టు తెలుస్తోంది.. 4వతేదీన సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాటతోపాటు.. శనివారం ప్రెస్‌మీట్‌లో బన్నీ మాట్లాడిన అంశాలపైనా ప్రశ్నలు సంధించారు.. పలు ప్రశ్నలకు అల్లు అర్జున్ సమాధానం ఇచ్చారు.. కొన్ని ప్రశ్నలకు మాత్రం అల్లు అర్జున్ మౌనంగా ఉండిపోయినట్లు సమాచారం..అల్లు అర్జున్ విచారణ అనంతరం.. అవసరమైతే మరోసారి విచారణకు రావాలని పోలీసులు వెల్లడించారు.. దీనిపై అల్లు అర్జున్ మాట్లాడుతూ.. పోలీస్ విచారణకు సహకరిస్తానని తెలిపారు. కాగా, స్టేట్‌మెంట్ ను రికార్డు చేసిన పోలీసులు..విచారణ అనంతరం అల్లు అర్జున్ నేరుగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి వెళ్లిపోయారు. మరోసారి విచారణకు పిలుస్తారా లేదా అనేదానిపై క్లారిటీ రావాల్సి ఉంది..

## ముల్కీ రూల్స్ పోరాటం నుంచి తెలంగాణ ఉద్యమం వరకు
# పుస్తక రూపం తేవాలి




(మొదటి పేజీ తరువాయి)
కోసం ఖర్చు చేయాలని యాదవరెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా ప్రచ్ఛన్న యుద్ధాలు కూడా శాంతియుతంగానే జరిగాయని అన్నారు. పార్టీలకు అతీతంగా సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేపథ్యాలున్న పలువురు నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మూడో ప్రపంచ యుద్ధం జరుగుతుందేమోననే సంకేతాలు వస్తున్న వేళ శాంతిని కాంక్షిస్తూ ఆ పుస్తకం తేవడం ఆహ్వానించదగ్గ పరిణామమని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా యాదవరెడ్డి దంపతులను సీఎం సత్కరించారు.

## ఆ ప్రిన్సిపాల్ మాకొద్దంటూ.. 18 కి.మీ.
# పాదయాత్ర చేసిన విద్యార్థులు



**విశ్వంభర, జోగులాంబ గద్వాల:** రాష్ట్రంలోని గురుకుల విద్యాలయాల్లో ప్రిన్సిపాళ్ల ప్రవర్తన మారడం లేదు. నిత్యం ఏదో ఒక చోట విద్యార్థులను మానసిక వేధింపులకు గురి చేస్తూ హింసకు పాల్పడుతున్నారు. ఇలాంటి ఘటనలపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం నోరు విప్పడం లేదు. నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం.తాజాగా ఓ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు.. ఆ ప్రిన్సిపాల్ మాకొద్దు అంటూ ఏకంగా 18 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. ఈ ఘటన జోగులాంబ గద్వాల జిల్లాలోని బీచుపల్లి రెసిడెన్షియల్ స్కూల్‌లో వెలుగు చూసింది.బీచుపల్లి రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పట్ల ప్రిన్సిపాల్ అనుచితంగా ప్రవర్తిస్తూ, వారిని మానసిక క్షోభకు గురి చేస్తున్నాడు. ప్రిన్సిపాల్ వేధింపులు భరించలేని విద్యార్థులు.. ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో.. ఈ ప్రిన్సిపాల్ మాకొద్దు అంటూ 18 కిలోమీటర్ల దూరంలో ఉన్న కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందించి, తమ సమస్యలను వివరిస్తామని బాధిత విద్యార్థులు పేర్కొన్నారు.

# ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు



**ఢిల్లీ:** దేశంలో పలు రాష్ట్రాలకు కేంద్రం గవర్నర్లను నియమించింది. మూడు రాష్ట్రాల్లో గవర్నర్లను బదిలీ చేసి.. రెండు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించింది. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ నియమకాలకు ఆమోద ముద్ర వేశారు. ప్రస్తుతం మిజోరం గవర్నర్‌గా ఉన్న డాక్టర్ కంభంపాటి హరిబాబు ఒడిశా గవర్నర్‌గా నియమితులయ్యారు. అలాగే, బిహార్ గవర్నర్‌గా కొనసాగుతున్న రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను కేరళ గవర్నర్‌గా; ప్రస్తుతం కేరళ గవర్నర్‌గా ఉన్న ఆరిఫ్ మహ్మద్ ఖాన్‌ను బిహార్‌కు బదిలీ చేశారు. మిజోరం గవర్నర్‌గా జనరల్ విజయ్ కుమార్ సింగ్, మణిపూర్ గవర్నర్‌గా కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లాను నియమించినట్లు రాష్ట్రపతి భవన్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. కంభంపాటి హరిబాబు ప్రకాశం జిల్లాలోని తిమ్మసముద్రం గ్రామంలో జన్మించారు. విశాఖపట్నంలోని ఆంధ్రా విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ చేశారు. తరువాత అదే విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పొందారు. ఆంధ్రా విశ్వవిద్యాలయంలోనే అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేసి 1993వ సంవత్సరంలో స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. తరువాత క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించిన ఆయన ఏపీ భాజపాలో కీలకంగా వ్యవహరించారు. ఎమ్మెల్యేగా, ఎంపీగానూ సేవలందించారు. 2021 జులైలో తొలిసారి ఆయన మిజోరం గవర్నర్‌గా నియమితులైన విషయం తెలిసిందే. ఒడిశా గవర్నర్ రఘుబర్‌దాస్ రాజీనామాకు ఆమోదం తెలిపిన రాష్ట్రపతి.. తాజాగా ఆయన స్థానంలో హరిబాబును నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# కేసీఆర్, హరీశ్‌రావుకు హైకోర్టులో ఊరట

**విశ్వంభర, హైదరాబాద్:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ , మాజీ మంత్రి హరీశ్‌రావు లకు హైకోర్టులో ఊరట లభించింది. భూపాలపల్లి జిల్లా సెషన్స్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను కోర్టు సస్పెండ్ చేసింది. జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలు సరిగా లేవని న్యాయమూర్తి పేర్కొన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్ కుంగడంపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు క్రిమినల్ రివిజన్ పిటిషన్ విచారణ చేపట్టింది. దీనిని సస్పెండ్ చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. జిల్లా కోర్టులో పిటిషన్ వేసిన రాజలింగమూర్తికి ఉన్నత న్యాయస్థానం నోటీసులు ఇచ్చింది. ఈ అంశంలో జిల్లా కోర్టుకు విచారణ పరిధి లేదని కేసీఆర్, హరీశ్ రావు తరపు న్యాయవాది కోర్టుకు తెలపారు. ఈ మేరకు హైకోర్టు, సుప్రీంకోర్టు సైతం తీర్పులు ఇచ్చిందని పేర్కొన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టుజజ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సెషన్స్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సస్పెండ్ చేసింది. తదుపరి విచారణను జనవరి 7కు వాయిదా వేసింది.

# హైడ్రా ఏర్పాటు తర్వాత ప్రజల్లో చైతన్యం

(మొదటి పేజీ తరువాయి)
సమాధానమిచ్చారు. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధికి సంబంధించిన వివరాలను త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. గూగుల్ మ్యాప్స్ ద్వారా బఫర్‌జోన్ల వివరాలు తెలుసుకునే విధంగా అవకాశం కల్పిస్తామన్నారు. ''హైడ్రా ఏర్పాటుకు ముందు ఇచ్చిన అనుమతులు చెల్లుతాయి. ఏర్పాటు తర్వాత జరుగుతున్న అక్రమ నిర్మాణాలను మాత్రమే కూల్చుతాం. కాలనీ సంఘాలు చేస్తున్న ఫిర్యాదులకు తొలి ప్రాధాన్యత ఇస్తాం. ఎఫ్‌టీఎల్‌లో ప్రజలు నివాసం ఉంటున్న భవనాలు కూల్చం. ప్రజలు నివాసం ఉంటున్న ఎలాంటి భవనాలు కూల్చబోం. అక్రమ నిర్మాణాలపైనే హైడ్రా చర్యలుంటాయి.

**సూరత్‌లో 45 ఏళ్ల తర్వాత అక్రమ నిర్మాణాలు కూల్చారు..**

అనధికార నిర్మాణాలు ఎప్పటికైనా ప్రమాదమే. సూరత్‌లో 45 ఏళ్ల తర్వాత కూడా అక్రమ నిర్మాణాలు కూల్చారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై సుప్రీంకోర్టు తీర్పులు కూడా ఉన్నాయి. ఇప్పటి వరకు 27 చోట్ల కూల్చివేతలు చేపట్టాం. ఇప్పుడు స్థలాలు కొనేవారు అన్నీ చెక్ చేసుకుంటున్నారు. కూలగొట్టడం ఒక్కటే హైడ్రా పనికాదు. 12 చెరువుల పునరుద్ధరణ చేపడుతున్నాం. పార్కుల కబ్జాలపై వేలాది ఫిర్యాదులు వస్తున్నాయి. ఇప్పటికే ఎన్నో పార్కులు కాపాడాం. ఓఆర్ఆర్ లోపలే హైడ్రా పరిధి ఉంది. జీఎస్ఐ, ఎన్ఆర్ఎస్‌సీ సహకారం కూడా తీసుకుంటున్నాం. చెరువులకు సంబంధించిన వివరాలు త్వరలో అందుబాటులోకి తెస్తాం'' అని రంగనాథ్ వెల్లడించారు.

# అక్రిడేషన్ కార్డుల గడువు మరో 3 నెలలు పొడిగింపు

**విశ్వంభర, హైదరాబాద్:** రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ (గుర్తింపు కార్డు) గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హరీశ్ ఉత్తర్వులు జారీ చేశారు. డిసెంబర్ 31వ తేదీతో అక్రిడేషన్ కార్డుల గడువు ముగియనుంది. తదితర కారణాల వల్ల ఈ గడువును మరో మూడు నెలల పాటు పొడిగిస్తున్నట్లు ఐ అండ్ పీఆర్ అధికారులు పేర్కొన్నారు. జనవరి 1 నుంచి మార్చి 31వ తేదీ వరకు అక్రిడేషన్ల గడువును పొడిగిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీసీ సంస్థకు అధికారులు తెలియజేశారు.

# రైతుకే భరోసా లేదు

**విశ్వంభర, హైదరాబాద్:** ధాన్యం కొనుగోళ్ల విషయంలో కొన్నది కాకరకాయ.. కొసిరింది గుమ్మడికాయ అన్నట్లు కాంగ్రెస్ సర్కార్ తీరు ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయితే ప్రభుత్వం కొన్నది 46 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమేనని విమర్శించారు. రైతుభరోసా కింద ఎకరాకు ఏడాదికి రూ.15 వేల కోట్లకుగాను గత వానాకాలం, యాసంగి కలిపి ఎగ్గొట్టింది రూ.26 వేల కోట్లని చెప్పారు.క్వింటాలుకు రూ.500 బోనస్ అని రైతులలో ఆశలు రేపి దొడ్డు వడ్లకు.. తెడ్డు చూపి, సన్న వడ్లకు సవాలక్ష కొర్రీలు పెట్టి విదిలించింది కేవలం రూ.530 కోట్లని మండిపడ్డారు. అసలు రైతుకే భరోసా లేదని, ఇక కౌలు రైతులు, రైతుకూలీల ఊసెక్కడిదని ధ్వజమెత్తారు. కల్లాల వద్దకే కొనుగోళ్లతో కేసీఆర్ ప్రభుత్వంలో రైతుకు భరోసా కల్పించామన్నారు. కల్లోల కాంగ్రెస్ పాలనలో ధాన్యం కొనుగోళ్లు లేక రైతన్నలు నిత్యం ఆందోళనలు చేస్తున్నారని విమర్శించారు. జాగో తెలంగాణ జాగో అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# ఎన్నికల నిబంధనల్లో మార్పులపై సుప్రీంను ఆశ్రయించిన కాంగ్రెస్


(మొదటి పేజీ తరువాయి)
దాఖలు చేసింది.ఎన్నికలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ రికార్డులను ఎవరైనా తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో ఎన్నికల సంఘం ఇటీవల మార్పులు చేసింది. పోలింగ్‌కు సంబంధించిన సీసీ టీవీ ఫుటేజ్‌ను, వెబ్‌కాస్టింగ్ రికార్డులను, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా నిషేధం విధించింది. ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు.. ఎన్నికల నిర్వహణ నిబంధనలు-1961లోని రూల్ 93(2)(ఏ)ను కేంద్ర న్యాయశాఖ సవరించింది. ఈ చర్యలను కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. ఇదే అంశంపై ఏఐసీసీ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్.. సుప్రీం కోర్టులో తాజాగా రిట్ పిటిషన్ దాఖలు చేశారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాల్సిన ఎన్నికల కమిషన్.. ఏకపక్షంగా, ప్రజలతో సంప్రదింపులు లేకుండా ఎన్నికల ప్రక్రియ నిబంధనల్లో మార్పులు చేయడం దారుణమన్నారు.

**ఓట్లను ఏకపక్షంగా తొలగించలేదు: ఈసీ..**

ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లను ఏకపక్షంగా తొలగించడం లేదా చేర్చడం వంటి చర్యలకు పాల్పడలేదని కేంద్ర ఎన్నికల సంఘం కాంగ్రెస్‌కు తెలిపింది. ఓటర్ల జాబితా తయారీలో పాదర్శకత, నిబంధనలు పాటించినట్లు పేర్కొంది. మహారాష్ట్రలో ఓటర్ల తొలగింపులో అవతవకలు జరగలేదన్న ఈసీ.. కాంగ్రెస్ ప్రతినిధుల భాగస్వామ్యంతో పాటు తగిన ప్రక్రియను అనుసరించామని తెలిపింది.

# సర్పంచులు, ఎంపీటీసీల పెండింగ్ బిల్లుల విడుదలకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)
ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ పెద్దలు స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులతో పనులు చేయించి బిల్లులు పెండింగ్‌లో పెట్టారని విమర్శించారు. ఇందుకు కారణమైన బీఆర్ఎస్ నేతలే.. పెండింగ్ బిల్లుల కోసం రోడ్లపైకి వస్తాం, ధర్నాలు చేస్తామని ప్రకటనలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.



# ఐపీఎస్ అధికారి ఎన్.సంజయ్‌పై ఏసీబీ కేసు నమోదు

- నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నివేదిక
- ఏసీబీ విచారణకు ఆదేశించిన ప్రభుత్వం

**విశ్వంభర, అమరావతి:** వైసీపీతో అంటకాగిన సీనియర్ ఐపీఎస్ అధికారి ఎన్.సంజయ్‌పై ఏసీబీ కేసు నమోదైంది. గత ప్రభుత్వ హయాంలో అగ్నిమాపక శాఖ డీజీ, సీఐడీ విభాగాధిపతిగా పనిచేసిన సంజయ్ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇచ్చిన నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయనపై ఏసీబీ విచారణకు ఆదేశించింది. దీనిపై అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ కింద అనుమతి కోరుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఏసీబీ అధికారులు లేఖ రాశారు. సీఎస్ నుంచి అనుమతి లభించడంతో సంజయ్‌పై కేసు నమోదైంది. ఏ1గా సంజయ్, ఏ2గా సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా, ఏ3గా క్రిత్వ్యాప్ టెక్నాలజీస్‌పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు.

**రూ.2 కోట్లకు పైగా నిధులు దుర్వినియోగం..**

'అగ్నిమాపక శాఖలో నిరభ్యంతర పత్రాలు (ఎన్వోసీలు) ఆన్‌లైన్‌లో జారీచేసేందుకు అగ్ని-ఎన్వోసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ అభివృద్ధి, నిర్వహణ, 150 ట్యాబ్‌ల సరఫరా కాంట్రాక్టును సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా సంస్థకు సంజయ్ అప్పగించారు. ఎలాంటి పనులూ జరగకపోయినా ఆ సంస్థకు రూ.59.93 లక్షల బిల్లులు చెల్లించేశారు. సీఐడీ తరఫున ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ నిరోధక చట్టంపై దళితులు, గిరిజనులకు అవగాహన సదస్సుల నిర్వహణ కాంట్రాక్టును క్రిత్వ్యాప్ టెక్నాలజీస్‌కు ఇచ్చి, రూ.1.19 కోట్లు చెల్లించారు. సదస్సులు మొత్తం సీఐడీ అధికారులే నిర్వహించారు. క్రిత్వ్యాప్ సంస్థ అసలు సదస్సులే నిర్వహించకపోయినా బిల్లుల పేరిట దోచేశారు. ఈ మేరకు ప్రభుత్వ ఖజానాకు దాదాపు రూ.2 కోట్ల మేర నష్టం కలిగించారు' అని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ప్రభుత్వానికి రెండు వేర్వేరు నివేదికలు సమర్పించింది. వాటి ఆధారంగా ఇప్పటికే సంజయ్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేయగా.. తాజాగా ఏసీబీ కేసు నమోదైంది.

**ఆ సొమ్ము ఎవరికి చేరింది?..**

సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా, క్రిత్వ్యాప్ టెక్నాలజీస్ సంస్థల ఖాతాల్లో జమైన సొమ్ము ఎవరు విత్‌డ్రా చేశారు? అంతిమంగా ఎవరి వద్దకు చేరిందనేదానిపై ఏసీబీ విచారణ చేయనుంది. క్రిత్వ్యాప్, సౌత్రికా రెండూ ఒకే చిరునామాలో ఉన్నాయని, క్రిత్వ్యాప్ టెక్నాలజీస్ డొల్ల కంపెనీ అని విజిలెన్స్ తేల్చింది. ఆ డొల్ల కంపెనీ ఏర్పాటు వెనక ఎవరున్నారు? ఎందుకు ఏర్పాటు చేశారు? నిధులు ఎలా పక్కదారి పట్టించారనేదానిపై ఏసీబీ వివరాలు సేకరించనుంది.

# కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావు..

## హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు




**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. హరీశ్‌రావు నేషనల్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.
చట్టం నీకు, కాంగ్రెస్ నాయకులకు చుట్టమా రేవంత్ రెడ్డి..? సినీ నటుడు అల్లు అర్జున్ విషయంలో చూపుతున్న చొరవను అన్ని వర్గాల మీద చూపాలనే బీఆర్ఎస్ కోరుతున్నది. ఒక వ్యక్తిని టార్గెట్ చేసి కేసులు పెడుతున్నట్లుగా కనబడుతున్నది. రేవతి అనే మహిళ చనిపోవడం దురదృష్టకరం. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 50 మందికి పైగా గురుకుల పిల్లలు చనిపోతే ఇంత వరకు స్పందన లేదు. ఆ పిల్లల ప్రాణాలకు విలువ లేదా సీఎం రేవంత్ రెడ్డి. ఆ పిల్లల తల్లిదండ్రులకు ఎందుకు ఒక్క రూపాయి ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదు..? ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్ మంత్రిగా మీరే ఉన్నారు కదా..? అని సీఎంను హరీశ్‌రావు నిలదీశారు. నీ తమ్ముడి అరాచకాల వల్ల చనిపోతున్నానని సూసైడ్ నోట్ రాసి మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకుంటే ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. ఇంత వరకు నీ తమ్ముడిని ఎందుకు అరెస్టు చేయలేదు. చట్టం అందరికీ సమానంగా ఉండాలి కదా..? చట్టం నీకు చుట్టమైందా..? 80 మందికి పైగా ఆటో డ్రైవర్లు చనిపోతే నీలో చలనం లేదు. 450 మందికి పైగా రైతులు చనిపోతే నీలో స్పందన లేదు. కానీ ఒక వ్యక్తిని టార్గెట్ చేసి ఉద్దేశపూర్వకంగా అరెస్టు చేయడం వల్ల రాష్ట్రం ఇమేజ్ దెబ్బతిని నష్టం జరిగే అవకాశం ఉంది. అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేసిన కాంగ్రెస్ గూండాలంతా రేవంత్‌తో ఫొటో దిగారు.
వాళ్లే అల్లు అర్జున్ ఇంటి మీద దాడి చేశారు. సిద్దిపేటలో కూడా గూండాలతో నా క్యాంపు ఆఫీసు మీద దాడి చేయించారని హరీశ్‌రావు గుర్తు చేశారు. ప్రశ్నించే గొంతుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం దాడి చేస్తున్నది. భౌతిక దాడుల ద్వారా ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురి చేయాలని ప్రశ్నించకుండా చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఇలాంటి సంస్కృతి తెలంగాణలో ఎప్పుడూ లేదు. రాయలసీమ తరహా ఫ్యాక్షనిస్టు సంస్కృతిని తెలంగాణలో తెచ్చి రేవంత్ రెడ్డి లా అండ్ ఆర్డర్‌ను కుప్పకూలుస్తున్నడు. ఈ సంస్కృతిని తెలంగాణ సమాజం, తెలంగాణ ప్రజలు హర్షించరు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించక తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు.

# కల్యాణ లక్ష్మి , షాదీముబారక్ చెక్కుల పంపిణీ..



**విశ్వంభర, ఉప్పల్ :** ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఉప్పల్ మండలానికి చెందిన లబ్ధిదారులకు 160 (రూ. 1కోటి 60 లక్షల) కల్యాణ లక్ష్మి, షాదీముభారక్ చెక్కులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్కుల పంపిణీ కార్యాలయం పారదర్శకంగా జరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా ఒక యూనిట్‌కు లక్ష నూట పదహారు రూపాయలతో తులం బంగారం ఇవ్వాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వాణీ రెడ్డి, కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, పన్నాల దేవేందర్ రెడ్డి, శాంతి సాయిజెన్ శేఖర్, ప్రభుదాస్, రజిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి కేటీఆర్, హరీశ్‌రావు పరామర్శ



**విశ్వంభర, నాగర్‌కర్నూల్ :** నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం నేరళ్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ రెడ్డిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు పరామర్శించారు. మర్రి జనార్ధన్ రెడ్డి తండ్రి జంగిరెడ్డి ఇటీవల మరణించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇవాళ నేరళ్లపల్లిలో జనార్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మర్రి జనార్ధన్ రెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ నేతలు సానుభూతి ప్రకటించారు.

## భారతమాత కన్న తెలంగాణ ముద్దుబిడ్డ.. శ్యామ్ బెనెగల్: కేసీఆర్



**విశ్వంభర, హైదరాబాద్:** భారతీయ సినిమా దర్శక దిగ్గజం, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మ భూషణ్ శ్యామ్ బెనగల్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. విస్మరించబడిన మనుషుల సామాజిక నేపథ్యాలకు సినీమా రంగంలో సమాంతర స్థానం కల్పించి, సామాన్యుల జీవన ఇతివృత్తాలకు వెండితెర గౌరవం కల్పించిన గొప్ప దర్శకుడని, భరత మాత కన్న తెలంగాణ ముద్దు బిడ్డ శ్యామ్ బెనగల్ (బెనగల్ల శ్యామ్ సుందర్ రావు) అని కొనియాడారు. ఇటు తెలంగాణ జీవన నేపథ్యాన్ని, అటు దేశీయ సామాజిక సంస్కృతిక వైవిధ్యాన్ని ఇరుసుగా చేసుకుని, ఆలోచింప చేసేవిధంగా దృశ్యమానం చేస్తూ, డాక్యుమెంటరీలు సినిమాల రూపంలో వారందించిన సేవలను ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. హైదరాబాద్ గడ్డ మీద పుట్టిన బిడ్డగా చలన చిత్ర రంగంలో తన కృషితో ప్రతిష్టాత్మక అవార్డులు సాధించి, భారతీయ సినిమాకు వన్నె తెచ్చిన శ్యామ్ బెనెగల్ తెలంగాణకు గర్వకారణం అని అన్నారు.

## పాపులను సైతం క్షమించిన క్రీస్తు మానవాళికి ఆదర్శం : కేసీఆర్



**విశ్వంభర, హైదరాబాద్ :** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాపులను సైతం క్షమించిన క్రీస్తు మానవాళికి ఆదర్శం అని ఆయన పేర్కొన్నారు. విద్వేషాన్ని వీడి వివేకంతో జీవించాలనేదే క్రీస్తు బోధనా సారాంశం అని చెప్పారు. విశ్వశాంతిని కాంక్షించే పరోపకారులకు యేసు బోధనలు అనుసరణీయం అని పేర్కొన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో క్రిస్టియన్ మైనార్టీలకు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని గుర్తు చేశారు. సర్వమత సమానత్వాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం ఆచరించింది.. క్రిస్మస్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని కేసీఆర్ తెలిపారు.

## ప్రధాని మోడీ 'పరీక్షా పే చర్చ'కు భారీగా రిజిస్ట్రేషన్లు..

**ఢిల్లీ:** విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయాన్ని పోగొట్టేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఏటా నిర్వహిస్తున్న 'పరీక్షా పే చర్చ'కు రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయి. జనవరిలో నిర్వహించే 8వ ఎడిషన్ కార్యక్రమానికి 6 నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, టీచర్ల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఆసక్తి ఉన్నవారు జనవరి 14, 2025 వరకు రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు. ప్రధానితో నేరుగా మాట్లాడి, ప్రశ్నలు అడిగే అవకాశం దక్కించుకునేందుకు అధికారిక వెబ్‌సైట్ https://innovateindia1.mygov.in/లో వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. డిసెంబర్ 14న రిజిస్ట్రేషన్లు ప్రారంభం కాగా.. ఈనెల 24 ఉదయం 10గంటల వరకు వరకు దేశ వ్యాప్తంగా 9.72లక్షల మంది విద్యార్థులు, 1.01లక్షల మంది టీచర్లు, 24,289మంది తల్లిదండ్రులు రిజిస్టర్ అయినట్లు అధికారులు వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. ఈ ఈవెంట్‌లో పాల్గొనేందుకు ఎంపికైన 2500 మంది విద్యార్థులకు కేంద్ర విద్యాశాఖ నుంచి పీపీసీ కిట్‌లు అందిస్తారు. పరీక్షా పే చర్చలో పాల్గొనేవారిని ఎంపిక చేసేందుకు https://innovateindia1.mygov.in/లో ఆన్‌లైన్ మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలతో ఓ పోటీ నిర్వహిస్తున్నారు. జనవరిలో దిల్లీలోని భారత్ మండపం టౌన్ హాల్‌లో పరీక్షపే చర్చ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం నిర్వహించేందుకు తేదీని ఇంకా ప్రకటించలేదు.



## ఈ క్రైస్తవ బిడ్డలు ఏం పాపం చేశారు.. రేవంత్ రెడ్డి గారూ..?

### - ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**విశ్వంభర, హైదరాబాద్ :** క్రిస్మస్ వేడుకలకు క్రైస్తవులు అందరూ సిద్ధమయ్యారు. చర్చిలు కళకళలాడుతున్నాయి. ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలు కూడా క్రిస్మస్ పండుగకు హాలీడేస్ ఇచ్చాయి. కానీ రాష్ట్రంలోని గురుకుల విద్యాలయాలకు సీఎం రేవంత్ రెడ్డి సెలవులు ప్రకటించలేదు. సెలవులు ఇవ్వకపోవడంతో గురుకులాల్లో చదువుతున్న క్రిస్టియన్ విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. ఈ క్రైస్తవ బిడ్డలు ఏం పాపం చేసింర్రు రేవంత్ రెడ్డి గారూ..? అని ఆర్ఎస్పీ ప్రశ్నించారు. అందరి పిల్లల లాగా వీళ్లకు కూడా పండగ పూట వాళ్ళ తల్లిదండ్రులతో కలిసి సరదాగా గడిపే అవకాశం ఉండాలె కదా? మీ రాహుల్ గాంధీ చెప్తున్న లౌకితత్వం అంతా ఉట్టిదేనా? అని సీఎం రేవంత్ రెడ్డిని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.
ప్రతి సంవత్సరం ఇచ్చిన విధంగానే ఈ ఏడాది కూడా 3 రోజులు క్రిస్మస్ సెలవులివ్వాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సొసైటీకి చెందిన విద్యార్థులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఏడాది సెలవులను ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్రిస్మస్‌ను పురస్కరించుకుని సొసైటీలో ప్రతి సంవత్సరం 24,25,26న సెలవులు ఇచ్చేవారు. ఈ ఏడాది ఇప్పటివరకు ఆదేశాలు జారీ చేయలేదు. విద్యార్థులను ఇళ్లకు పంపకపోవడంతో ఉపాధ్యాయులతో తల్లిదండ్రులు వాగ్వాదానికి దిగుతున్నారు. తమకు అతిపెద్ద పండుగ క్రిస్మస్ అని, దానికి కూడా విద్యార్థులను పంపకపోతే ఎలా అని మండిపడుతున్నారు.

## భారత్‌పోల్.. ఇక తేలికగా ఇంటర్‌పోల్‌కు విజ్ఞప్తులు!




**ఢిల్లీ:** విదేశాలకు పారిపోయిన నిందితులను స్వదేశానికి రప్పించేందుకు దర్యాప్తు సంస్థలు కృషి చేస్తుంటాయి. ఇందుకోసం ఇంటర్‌పోల్‌కు విజ్ఞప్తి చేస్తాయి. అయితే, ఈ తరహా వ్యవహారాలను మరింత సులభతరం చేసేందుకు భారత్‌పోల్ పేరుతో కేంద్ర దర్యాప్తు సంస్థ సరికొత్త వేదికను రూపొందించింది. దీంతో రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల పోలీసులు, కేంద్ర సంస్థలు చేసే విజ్ఞప్తుల ప్రక్రియ సులభతరం కానుంది. ఇంటర్‌పోల్ సంబంధిత వ్యవహారాలకు సంబంధించి భారత్ తరఫున కేంద్ర సంస్థగా సీబీఐ వ్యవహరిస్తోంది. భారత్‌లోని నేరాల దర్యాప్తులు, నేరస్థుల సమాచారాన్ని ఇతర దేశాల ఇంటర్‌పోల్ విభాగాలతో పరస్పరం పంచుకుంటుంది. విదేశాలకు పారిపోయిన నిందితులను పట్టుకునేందుకు రెడ్‌కార్నర్, ఆచూకీ లభించని వారికి ఎల్లో నోటీసులు, ఆయా వ్యక్తుల గుర్తింపు, నివాసం వంటి సమాచారం కోసం బ్లూ నోటీసులు అవసరమవుతాయి.
రెడ్‌కార్నర్‌తోపాటు ఇతర నోటీసులను జారీ చేయాల్సి వచ్చినప్పుడు ఆయా దర్యాప్తు సంస్థలు సీబీఐకి తమ విజ్ఞప్తులను పంపించాల్సి ఉంటుంది. ఇందుకోసం సీబీఐతో సమన్వయం చేసుకునేందుకు ఓ ఇంటర్‌పోల్ సమన్వయకర్తను నియమించుకుంటాయి. ఈమెయిల్, ఫ్యాక్స్, లేఖల ద్వారా ఈ ప్రక్రియ కొనసాగుతోంది. ఇది సమయం తీసుకోవడంతోపాటు కొన్నిసార్లు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ సూచన మేరకు.. దీనికోసం ప్రత్యేకంగా ఓ ఆన్‌లైన్ వేదికను రూపొందించాలని నిర్ణయించారు. దీనివల్ల ప్రాసెసింగ్ సమయం తగ్గడంతోపాటు ప్రతి కేసు అప్‌డేట్‌ను తేలికగా పర్యవేక్షించే వీలుంటుందని సీబీఐ వర్గాలు వెల్లడించాయి. సీబీఐ అంతర్గతంగా రూపొందించిన ఈ ప్రాజెక్టు ప్రస్తుతం ట్రయల్స్ మోడ్‌లో ఉందని సమాచారం. జనవరి 7న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దీనిని ప్రారంభించే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇదిలాఉంటే, ఇంటర్‌పోల్ సాయంతో 2021 నుంచి 100 మంది వాంటెడ్ జాబితాలో ఉన్న నేరస్థులను భారత్‌కు తీసుకురాగా.. 2024లో 26 మందిని తీసుకువచ్చినట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి.

## వాజ్‌పేయీ శత జయంతి వేళ..


# 25న ఎన్డీయే నేతల కీలక భేటీ

**ఢిల్లీ:** అధికార ఎన్డీయే కూటమి భాగస్వామ్యపక్షాలు బుధవారం ఢిల్లీలో భేటీ కానున్నాయి. దివంగత నేత, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ శత జయంతి వేడుకల నేపథ్యంలో ఎన్డీయే నేతలు ఆయనకు ఘనంగా నివాళులర్పించనున్నారు. అనంతరం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో బుధవారం సాయంత్రం 4గంటలకు భేటీ కానున్నట్లు సమాచారం. దేశంలో తాజా రాజకీయ పరిస్థితులు, ఇటీవల పార్లమెంటు సమావేశాల్లో చోటుచేసుకున్న ఘటనల, తదుపరి కార్యాచరణపై చర్చించే అవకాశం ఉంది. ఈ కీలక భేటీకి టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సహా ఎన్డీయే పక్షాలకు చెందిన నేతలు హాజరుకానున్నారు.
రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారం నెలకొంది. దీంతో ఈ అంశంపై ఎన్డీయే మిత్రపక్షాల మధ్య మరింత మెరుగైన సమన్వయం సాధించడంతో పాటు కాంగ్రెస్‌కు గట్టిగా సమాధానం చెప్పే విషయంపైనా ఎన్డీయే మిత్రపక్షాల నేతలు చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం జేపీసీ పరిశీలనకు పంపాలని నిర్ణయించిన జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లుల విషయంలో అనుసరించాల్సిన వ్యూహాలు, వచ్చే ఏడాదిలో దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటంతో కూటమి పక్షాల మధ్య సీట్ల సర్దుబాటు వంటి పలు అంశాలపైనా ఈ భేటీలో చర్చించే అవకాశం ఉంది. ఇటీవల పార్లమెంటు సమావేశాల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఎన్డీయే భాగస్వామ్య పక్షాల మధ్య మరింత సమన్వయం పెంపొందించేందుకు వీలుగా ప్రతి నెలా సమావేశం కావాలని సూచించిన విషయం తెలిసిందే.




రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన పుస్తకావిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన వరల్డ్ పీస్ కౌన్సిల్ చైర్మన్ పల్లపు సేన్ గుప్తాను శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ విమానాశ్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆల్ ఇండియా పీస్ అండ్ సాలిడారిటీ ఆర్గనైజేషన్ సమన్వయ ప్రధాన కార్యదర్శి కేవీఎల్ , జనరల్ సెక్రెటరీ - వీ3 న్యూస్ ఛానల్ , విశ్వంభర దినపత్రిక చైర్మన్ డా. కాచం సత్యనారాయణ , ఇరుగు శ్రీధర్ , కూర రమేష్ సాదర స్వాగతం పలికారు .

- విశ్వంభర, శంషాబాద్









# పాఠకుడిని వెంబడించే సమ్మోహన రాగం నేనే

కాలువగట్టు, కుంట కట్ట, తెలుగు రంగుల గాలిపటం, పసిపిల్లలా అల్లుకునే పజ్జెం, పరుగు పందెం, గిల్లిదండు, రైల్వే ట్రాక్ దగ్గర భిక్షగాడి ఫ్లూట్ వాయిద్యం - ఏది అనుభవంలోకి వచ్చినా చటుక్కున గుర్తొచ్చే కవిత్వం 'నేనే'. ఎక్కడికెళ్లినా పాఠకుడితో పాటు పయనించే కవిత్వ పంక్తులు 'నేనే'. పాఠకుడిని వెంబడించే సమ్మోహన రాగం 'నేనే'. 'అహం బ్రహ్మాస్మి' అన్నట్టు సర్వవ్యాపిత కవిత్వం 'నేనే'. అంటే తానే బ్రహ్మననే అహంభావం కాదు, అన్నింటా తానున్నానన్న భావన. చెట్టూ పుట్టా రాయీ రప్పా.. అన్నింటిపైకీ ప్రసరించిన నిండు పున్నమి వెన్నెల నరసింహారెడ్డి రాసిన 'నేనే'. అప్పుడప్పుడు తాత్త్విక చింతనలోకి తీసుకెళ్ళే కవిత్వం, ఒక్కోసారి ఉద్విగ్న అనుభూతుల అంచుల్లోకి పాఠకుడిని లాక్కెళ్ళే కవిత్వం 'నేనే'.

'కష్టజీవికి అటూ ఇటూ నిలిచేవాడే కవి' అని శ్రీరంగం శ్రీనివాసరావు ఏనాడో అన్నారు. ఏనుగు నరసింహారెడ్డి కవిత్వం శ్రీశ్రీ మాటకు నిదర్శనంగా చూపవచ్చు. ఆయన కవిత్వం కష్టజీవికి సోపతిగా ఉంటుంది. నీరుడిని 'గంగ చుట్టూరా ఓ వెట్టి కాపలా'గా, 'నిజమైన మట్టిబావుటా'గా పేర్కొనడం దానికి ఉదాహరణగా నిలుస్తుంది. తెలంగాణ ప్రాంత గ్రామ పాలనకు పునాదిరాళ్లుగా నిలిచే గ్రామసేవకులైన మస్కూరీల దైన్యానికి 'నీటిపిట్ట' అనే కవిత అద్దం పడుతుంది. భారీ వర్షాలకు గండిపడే చెరువు వల్ల ఊరికి ఎలాంటి ఇబ్బందీ రాకుండా గ్రామ సేవకులు పడే కష్టాన్ని కవిత్వ భాషలో ఏకరువు పెడతారు నరసింహారెడ్డి ఈ కవితలో. 'నిండుకున్న వంకలు, కమ్ముకున్న మబ్బులు' నీరుడి వంకే చూస్తాయంటారు.

ప్రకృతిలోని అందాలకు పరవశం చెందని కవి ఉంటాడా! అందులోనూ ఏనుగు నరసింహారెడ్డి చక్కటి భావుకుడు, ప్రకృతి ప్రేమికుడు. రమణీయ ప్రకృతితో పాటు సామాన్యుడికంటికి ఆనని అనేక ముచ్చట్లను ఎంతో ఒడుపుతో కంటి కటకంతో క్లిక్మనిపించి, ప్రతిబింబాన్ని సిరాచుక్కల్లో ఇమిడ్చే ఔత్సాహిక ఫోటోగ్రాఫర్ ఆయన. అందుకే ఆయన కవిత్వంలో ప్రకృతి సోయగం అంతర్లీనంగా గుబాళిస్తూ ఉంటుంది. ఆకాశం, మబ్బులు, జాబిలి, ఇంద్ర ధనుస్సు, వాన ఆయన కవిత్వంలో అక్కడక్కడా కాంతులు వెదజల్లుతూ ఉంటాయి. అర్ధ సెంచరీకి ఒకటి తక్కువగా కవితలు ఉన్న నేనే' కవితా సంపుటిలో డజనున్నర కవితల్లో పిట్ట ఏదో ఒక రూపంలో తొంగిచూడడం విశేషం. పావురాయిగా, సీతాకోకచిలుకగా, కోకిలగా, ఇంకా ఇతర రూపాల్లో 18 కవితల్లో పక్షి ప్రస్తావనను చూడవచ్చు. పాట, పద్యం, కవిత్వం మొదలైన పదాలంటే కూడా కవికి ఉన్న వల్లమాలిన ప్రేమ ఈ కవితాసంపుటి పేజీల నిండా కనబడుతుంది.

పేర్లు పెట్టడంలో ఈ కవికి ఉన్న ప్రత్యేక దృష్టి 'నేనే' కవితాసంపుటిలో గమనించవచ్చు. గ్రామనీటి అవసరాలు తీర్చే నీరుడిపై రాసిన కవితకు 'నీటి పిట్ట' అనే పేరు పెట్టారు. బంజారాహిల్స్ యాంత్రిక వాతావరణాన్ని కళ్లకు కట్టే కవితకు 'బంజారా బుల్స్' అని నామకరణం చేశారు. శంకర్మఠ్ రైల్వే ట్రాక్ దగ్గర వేణునాదం వినిపించే భిక్షగాడిపై రాసిన కవిత 'ఓహెూ పాటగాడా... బతుకంతా ఈలలేనా...' అని ప్రశ్నిస్తూ శీర్షిక పెట్టారు. 'అసందర్భ జ్ఞాపకం... ఓ వాన కన్నీరు', 'మరిచిన పద్యం', 'సమూహ ఏకాంతం... జాబిలి సంతకం' మొదలైన మిగతా కవితల శీర్షికల్లో కూడా వైవిధ్యం కనబడుతుంది.

'ఓహెూ పాటగాడా... బతుకంతా ఈలలేనా...' ఉత్తమ కవిత. ఏ మతమూ చేయలేని పనిని ఈలవాద్యంతో భిక్షగాడు చేస్తున్నాడంటారు ఏనుగు నరసింహారెడ్డి. మతం చేయలేని ఆ పని మనుషుల్ని ఏకం చేయడం. 'చిగురిస్తున్న మొహాల మీద కూడా / మత్తయి సువార్త పగుళ్లుబారినప్పుడు / మక్కాకు జోడించిన దోసిలి / గొంతై ప్రేమగీతాల్ని ఆలపించలేనపుడు / బిర్లా పాలరాళ్ల ప్రభాత గీతాలు / వన్నెవన్నెల పావురాల్ని ఏకం చేయలేనపుడు... అపుడు ఈ భిక్షగాడి వేణుగానం మనుషులను ఏకం చేసే గొప్ప పని చేస్తుందని సుస్పష్టంగా చెప్తారు. కవి. మూడు మతాల పేర్లు లేకుండా, ప్రార్థనా స్థలాల పేర్లు చెప్పకుండా తాను చెప్పదలచుకున్న విషయాన్ని పాఠకుడికి చేర్చడంలో కృతకృత్యులయ్యారు ఏనుగు నరసింహారెడ్డి.

పిట్టలు చెట్లపై దుప్పట్లయ్యాయంటారు కవి. చెరువు నవ్వేది కమలం పెదవులతోనంటారు. ఆ దుప్పట్లను తీయకముందే, చెరువు నవ్వకముందే 'తంగేడు పూలమీద మంచు చుక్కల్ని తుడిచే వేకువ తుమ్మెదల ' య్యే బ్యాచ్ బతుకమ్మకు పేర్చాల్సిన పూలకోసం శెల్కల్లో శేనుల్లో వెతుకులాడే యువత. బతుకమ్మపై స్త్రీ కోణంలో వచ్చిన కవిత్వం చాలా ఉంది. కానీ పురుషుల దృష్టితో రాసిన కవిత్వం తక్కువ. అలాంటి కోవలోదే నరసింహారెడ్డి రాసిన 'బతుకమ్మ కల' కవిత.

ఏదైనా పరీక్షలో అభ్యర్థికి తక్కువ మార్కులొస్తే ఆ అభ్యర్థి అనుత్తీర్ణుడయ్యాడంటాం. కానీ నరసింహారెడ్డి అలా అనరు. ఆ విద్యార్థికి పాఠం చెప్పిన ఉపాధ్యాయుడే ఫెయిలయ్యాడంటారు. అంతేకాదు, ఉపాధ్యాయుడికి సున్నా మార్కులొచ్చినట్టేనంటారు. 'కొన్ని సందేహాలు' కవితలో 'ఫేలవడమంటే / మాష్టార్లకు సున్నా / మార్కులొచ్చినట్లు లెక్క' అని మాష్టార్ల ప్రోగ్రెస్ కార్డులోని వృత్తాలను చూపిస్తారు. ఆఫీసుకు వెళ్ళడం, తిరిగి ఏ రాత్రికో గూటికి చేరడం అందరికీ నిత్యకృత్యం. దీన్నే కవిత్వీకరించిన ఏనుగు నరసింహారెడ్డి 'ఎగరేసిన గాలిపటంలా / పొద్దున్నే ఆఫీసుకు / ఎదురుచూపులు గట్టిగా లాగితే / ఏ అర్ధరాత్రో ఇళ్లకు' అంటారు. గాలిపటం స్వేచ్ఛగా కదిలినట్టే ఉంటుంది. కానీ దారమనే ఆధారాన్ని వీడని తత్వం గాలిపటానిది. ఎదురుచూపులు ఆ దారాన్ని లాగితే గాలిపటం వెనక్కి రాక తప్పుదుగదా!

తెలుగు సాహిత్యంలో విశేష కృషి చేసిన మహాకవి బోయి భీమన్న. ఆయన కుమార్తె బోయి విజయేందిర. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ సంచాలకులుగా ఉన్న ఆమె గతంలో మెదక్ జిల్లాలో పనిచేసి, బదిలీపై వెళ్ళిన సందర్భంలో నరసింహారెడ్డి రాసిన కవిత 'సమూహ ఏకాంతం.. జాబిలి సంతకం...'. రెవెన్యూ అధికారిగా ఆమె సేవలను ప్రస్తుతిస్తూ 'ఇక్కడ కొన్నేళ్లుగా వెన్నెల కాసింది / కారుచీకటి పాలనలోనూ/ మెతుకు మండలాల కవి.

మూడు మతాల పేర్లు లేకుండా, ప్రార్థనా స్థలాల పేర్లు చెప్పకుండా తాను చెప్పదలచుకున్న విషయాన్ని పాఠకుడికి చేర్చడంలో కృతకృత్యులయ్యారు ఏనుగు నరసింహారెడ్డి.

పిట్టలు చెట్లపై దుప్పట్లయ్యాయంటారు కవి. చెరువు నవ్వేది కమలం పెదవులతోనంటారు. ఆ దుప్పట్లను తీయకముందే, చెరువు నవ్వకముందే 'తంగేడు పూలమీద మంచు చుక్కల్ని తుడిచే వేకువ తుమ్మెదల ' య్యే బ్యాచ్ బతుకమ్మకు పేర్చాల్సిన పూలకోసం శెల్కల్లో శేనుల్లో వెతుకులాడే యువత. బతుకమ్మపై స్త్రీ కోణంలో వచ్చిన కవిత్వం చాలా ఉంది. కానీ పురుషుల దృష్టితో రాసిన కవిత్వం తక్కువ. అలాంటి కోవలోదే నరసింహారెడ్డి రాసిన 'బతుకమ్మ కల' కవిత.

ఏదైనా పరీక్షలో అభ్యర్థికి తక్కువ మార్కులొస్తే ఆ అభ్యర్థి అనుత్తీర్ణుడయ్యాడంటాం. కానీ నరసింహారెడ్డి అలా అనరు. ఆ విద్యార్థికి పాఠం చెప్పిన ఉపాధ్యాయుడే ఫెయిలయ్యాడంటారు. అంతేకాదు, ఉపాధ్యాయుడికి సున్నా మార్కులొచ్చినట్టేనంటారు. 'కొన్ని సందేహాలు' కవితలో 'ఫేలవడమంటే / మాష్టార్లకు సున్నా / మార్కులొచ్చినట్లు లెక్క' అని మాష్టార్ల ప్రోగ్రెస్ కార్డులోని వృత్తాలను చూపిస్తారు. ఆఫీసుకు వెళ్ళడం, తిరిగి ఏ రాత్రికో గూటికి చేరడం అందరికీ నిత్యకృత్యం. దీన్నే కవిత్వీకరించిన ఏనుగు నరసింహారెడ్డి 'ఎగరేసిన గాలిపటంలా / పొద్దున్నే ఆఫీసుకు / ఎదురుచూపులు గట్టిగా లాగితే / ఏ అర్ధరాత్రో ఇళ్లకు' అంటారు. గాలిపటం స్వేచ్ఛగా కదిలినట్టే ఉంటుంది. కానీ దారమనే ఆధారాన్ని వీడని తత్వం గాలిపటానిది. ఎదురుచూపులు ఆ దారాన్ని లాగితే గాలిపటం వెనక్కి రాక తప్పుదుగదా!

తెలుగు సాహిత్యంలో విశేష కృషి చేసిన మహాకవి బోయి భీమన్న. ఆయన కుమార్తె బోయి విజయేందిర. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ సంచాలకులుగా ఉన్న ఆమె గతంలో మెదక్ జిల్లాలో పనిచేసి, బదిలీపై వెళ్ళిన సందర్భంలో నరసింహారెడ్డి రాసిన కవిత 'సమూహ ఏకాంతం.. జాబిలి సంతకం...'. రెవెన్యూ అధికారిగా ఆమె సేవలను ప్రస్తుతిస్తూ 'ఇక్కడ కొన్నేళ్లుగా వెన్నెల కాసింది / కారుచీకటి పాలనలోనూ/ మెతుకు మండలాలమీద జాబిలి నిలిచింది' అంటారు. చీకటిలో వెన్నెల కురిపించిన జాబిలి విజయేందిర అనే విషయం వేరే చెప్పనక్కర్లేదు కదా! బదిలీ ఏ స్థాయివారికైనా తప్పదు. ఉద్యోగజీవిత రైలు ప్రయాణంలో ఒక మజిలీ నుండి మరో గమ్యానికి చేర్చేది బదిలీ. బదిలీ ఉత్తర్వులతో ఆ మజిలీ ఒక జ్ఞాపకంగా మిగిలిపోతుంది. అందుకే నరసింహారెడ్డి 'దారి గడవాల్సిందే / వూరు మారాల్సిందే / బదిలీ పేరుమీద మజిలీ పూర్తయినప్పుడు / కళ్లవెంట నీటి బిందువులు / రాలాల్సిందే' అంటారు. ఆ అధికారితో పరిచయంలేనివారి కళ్లను కూడా వర్షింపజేసే పంక్తులివి. అధికారం ముళ్ల సింహాసనం. అందుకే 'అధికారపు ముళ్లమీద దరహాసపు వ్యక్తిత్వ వెలుగులను ప్రసరింపజేసిన రెవెన్యూ అధికారిగా విజయేందిరను గుర్తుకు తెచ్చుకుంటారు ఏనుగు నరసింహారెడ్డి.

బాల్యంలో, నూనూగు మీసాల యవ్వనంలో గురువులపై ఉండే అభిప్రాయం ఒక రకంగా ఉంటుంది. ఆ అభిప్రాయాన్ని సాధారణంగా తరగతి గది ప్రభావితం చేస్తుంది. పాఠశాలలు, కళాశాలల చదువుల దశ దాటి లోకాన్ని చదువుకున్న తరువాత అప్పుడు గురువులను చూస్తే... ఆ అభిప్రాయం ఎలా ఉంటుంది? ఈ ప్రశ్నకు సమాధానం 'విఠలేశ్వర శతకం' కవిత. విఠ్ఠలేశ్వర శతకకర్త కూరెళ్ల విఠలాచార్య 'నేనే' కవితాసంపుటి రచించిన కవి ఏనుగు నరసింహారెడ్డికి గురువు. 'అప్పుడెప్పుడో తెలిసీ తెలియని ఇంటర్మీడియట్లో లా కాక / కొంత లోకాన్ని చూసి / మళ్ళీ మిమ్మల్ని చూసాక / ప్రవహించే సాహితీ ఝరి తీరాన /నొకటీ రెండు బిందువుల్ని / అందుకున్నట్లు భ్రమించి / మళ్ళీ మిమ్మల్ని కొన్ని కొత్త దృక్కుల్తో చూసాక / తొణకని నిండు సముద్రంలా / ఏ ఈదురుగాలికీ చెదరని మహావృక్షంలా' అప్పుడు గురువు దర్శనమిస్తారు. బాల్యపు జ్ఞాపకాలకు అనంతర కాల అనుభవం తోడైన తర్వాత అభిప్రాయం కొంతమేరకు మారుతుందనడం వాస్తవమే. పైగా విఠలాచార్య సామాన్యులు కారు. అందుకే అలాంటి ఛేంజ్ ఆఫ్ ఒపీనియన్ ఏనుగు నరసింహారెడ్డిలో కలగడంలో వింతేమీ లేదు. అయినా ఇది అభిప్రాయంలో మార్పు అనడం కంటే ప్రాథమిక అభిప్రాయాన్ని బలోపేతం చేయడం అనడం సరైనదేమో!ఆధునిక సమాజపు అవసరార్థ బాంధవ్యాలకు దర్పణంగా నిలిచే కవిత 'తీగ కాస్తా తెగిందా...'. మెటీరియలిస్టిక్ నాగరికత దుష్టబుద్ధిని తూర్పారబట్టిన కవిత ఇది. 'అరుదైన మనసును లాగి చూపిన వాళ్లే / అపూర్వమైన ప్రేమను నటించిన వాళ్లే / నీటికుండను మోస్తున్న నిశ్చలత్వాన్ని / ప్రత్యేకంగా ప్రశంసించిన వాళ్లే / ఎప్పుడెరగని / జీవితానుభవాన్ని / మౌనంగా బోధిస్తారు' అని కవి విమర్శిస్తారు. ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్న మనిషి ఎలా ఉంటాడో కూడా ఈ కవిత చెపుతుంది. "దిగులు దుప్పట్లు కప్పుకొని / పాత జ్ఞాపకాల మీంచి / ముఖం చాటేసే దొంగ ప్రేమల్నుంచి / అవసరాల్ని దిగేసుకున్న / అభిమానాల్నుంచి / ఒంటరిగానే నువ్వు" అని సమూహపు ఆనందాతిశయాల్ని అనుభవించి, ఏకాకిగా మిగిలిపోయిన ఒంటరిపక్షి ఆవేదనను అక్షరాల్లో కూర్చారు.

దేశంలో బ్యూరోక్రసీపై ఏనుగు నరసింహారెడ్డి రాసిన కవిత 'తహసీల్ తరీఖా'. ఈ కవితలో అధికార వర్గాల వైఖరిపట్ల నిరసన కనబడుతుంది. పేద ప్రజల గోడు పట్టించుకోని అధికారులను "నోరెత్తి ఒక్క మాటైనా, తిట్టైనా, శాపనార్థమైనా పెట్టవే / చీమూ నెత్తురూ గడ్డ కట్టినోళ్లను చీకాకైనా పెట్టవే" అని అవ్వను కోరుతారు. ఆ అవ్వ 'ఆకులు రాలిపడుతున్న నిండు శీతాకాలపుటడవి లాంటిదంటారు. ఎవరైనా రాజకీయనాయకుడో, పైరవీకారుడో వస్తే తప్ప ఫైళ్ల వేగం పెంచని అధికారులను నిరసిస్తూ "అవ్వా! / ఇంకెప్పుడూ ఈ దగుల్బాజీ తహసీల్ మెట్లెక్కకు / కడుపులో తలను దాచుకొని కాసిని నీళ్ళు తాగి బతుకు / చావో బతుకో తేలాల్సి వచ్చినప్పుడు / ఖద్దర్గాన్నో కబ్జాగాన్నో వెంటేసుకుని రా" అంటారు. దరఖాస్తులిచ్చి ఏళ్లు గడిచినా కదలని ఫైళ్లు అలాంటివాళ్లు వస్తే ఎలా చకచకా కదులుతాయో చెపుతూ "అవ్వా! / మొదట పనిచేసి తర్వాత దరఖాస్తు రాయించుకుంటాం" అని చెప్తారు. అధికార యంత్రాంగం పనితీరుకు దర్పణం పట్టిన కవిత ఇది.

ఏ మధురక్షణంలోనో నరసింహారెడ్డి మెదడులో మో, నాలుకపై పఠాభి నిలిచి పేల్చిన ఫిరంగుల' కవిత 'ఓ 'మో'కు'. పదాలతో ఫన్ చేయగల కవి శక్తికి నిదర్శనంగా నిలుస్తుందీ కవిత. 'కలల పట్టుకుచ్చులు / కన్యాృజై గుంజినట్టుండు / డిలానూ పఠాభి / అజంతాబోదలేరు వాళ్లబ్బా, గ్రాండబ్బా పొయెట్రీ జామెట్రీ / మనుషుల్లో 'మో'ల్లా / కవుల్లో ఓ 'మో'.. రీడరు హార్టులను హర్టు చేయకుండా చేరుకునే ప్రయత్నం. పార్టులు పార్టులుగా 'తెంగ్లీషు'కు అబ్బలాంటి భాషతో కనువిందు చేసి, పాఠకుడి మనసును కిడ్నాప్ చేసే క్రీడలు. 'కారం, మిర్యం / కార్ఖానా జిందాతిలిస్మాత్ / నిన్నటిలా నేడా?' 'అస్పష్టపు కవిత్వంలో / సుస్పష్టపు గళాసేరుకో / రుకో / సుఖో".... గుర్రాల్లా దౌడు తీసే కళ్ల కళ్ళేలను అదుపు చేయలేని బలహీనతలో రీడరును ఎక్కడికో తీసుకెళ్ళే కవిత్వం. అందుకే 'మనసు గుర్రమురోరి మనిషీ / దౌడు తీయుము కళ్ళెమిడిసీ' అనే ఉచిత సలహా కూడా ఇస్తారు.

ఈ వ్యాసం మొదట్లో పేర్కొన్నట్టు నరసింహారెడ్డి పద్యం పాఠకుడిని ఎప్పుడూ వెంటాడే జ్ఞాపకం. అయినా తన పద్యాన్ని గుర్తుంచుకొమ్మని చెప్పరు ఆయన. పైగా 'బాతాఖానీల్లో బైఠాయింపుల్లో/ బహుతెలివైన సంభాషణల్లో / మమ్మల్ని మర్చిపొండి / మా పద్యం మిమ్మల్ని వెంటాడుతుంటే / అతి కష్టమ్మీద / దాన్ని మర్చిపోయినట్లు నటించండి' అంటారు. అలా నటించడం కూడా తేలికేమీ కాదు, ఎందుకంటే అది నరసింహారెడ్డి పద్యం. మరపు రాని, మధురమైన కోయిల పాట. దాన్ని మర్చిపోగలమా? ఏమో' కాదు, నో.. నో... అదే 'నేనే'.

"ఎడతెరిపిలేని అర్జీల ఆక్రందనల నడుమ / ఉద్విగ్న హృదయం సిరాలో ముంచుకోగానే / పాలీ కళ్ళెంనెవడో బలంగా లాగేసినప్పుడు / అక్కరకు రాని చుట్టం మాదిరి / అశోకచక్రం తలలు వంచేసుకున్నప్పుడు / జాగరణం రోజు నిద్రలా పజ్జెం నను కావులించుకుంటుంది.."

... అలా పాఠకుడిని కావులించుకునే పజ్జెమే ఏనుగు నరసింహారెడ్డి 'నేనే'.



- డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావు
9441046839

# కూరలు తరిగే కత్తితో సర్జరీ చేస్తారా?

- అభిశంసన తీర్మానంపై ధన్‌ఖడ్ వ్యాఖ్యలు
- తొలిసారి బహిరంగంగా స్పందించిన రాజ్యసభ ఛైర్మన్
- ప్రతిపక్షాల చర్యపై తీవ్ర స్థాయిలో మండిపాటు




**ఢిల్లీ:** తనపై విపక్షాలు ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానంపై రాజ్యసభకు ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ తొలిసారి బహిరంగంగా స్పందించారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాల చర్యపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బైపాస్ సర్జరీ కోసం కూరగాయలు కోసే కత్తిని ఉపయోగించకూడదు కదా అంటూ వ్యాఖ్యానించారు.

**ఎంతో బాధపడ్డా..**

''ఉపరాష్ట్రపతికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన ఆ తీర్మానాన్ని చూడండి. దాన్ని చూసి ఎంతో ఆశ్చర్యపోయా. ఎవరైనా కూరగాయలు కోసే కత్తితో బైపాస్ సర్జరీ చేయాలనుకుంటారా..?అని గతంలో మాజీ ప్రధానమంత్రి చంద్రశేఖర్ అన్నారు. ఆయన అన్నట్లుగా అలాంటి కత్తితో ఎవరూ అలా చేయరు. ఆ నోటీసు కనీసం కూరలు తరిగే కత్తి కూడా కాదు. పూర్తిగా తుప్పుపట్టింది. కాంగ్రెస్ నాకు వ్యతిరేకంగా చేస్తున్న అసత్య ప్రచారానికి వ్యక్తిగతంగా ఎంతో బాధపడ్డా. కానీ, నేను రైతు బిడ్డను.. ఎప్పటికీ బలహీనపడను'' అని మహిళా విలేకరులతో మాట్లాడుతూ ధన్‌ఖడ్ ఈ వ్యాఖ్యలు చేశారు. డిసెంబరు 10 కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి జగదీప్ ధన్‌ఖడ్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఛైర్మన్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని.. ఆయనపై నమ్మకం లేదని ఆరోపించింది. ఈ అవిశ్వాస తీర్మానానికి తృణమూల్ కాంగ్రెస్, ఆప్‌ల నుంచి 60 మంది ఇండియా కూటమి నేతలు మద్దతిచ్చినట్లు తెలుస్తోంది. అయితే.. దీనిని డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ తిరస్కరించారు. ప్రజాస్వామ్యంలో రెండో అత్యున్నత రాజ్యాంగ హోదా కలిగిన ఉప రాష్ట్రపతిని అప్రతిష్ఠ పాల్జేసే ఇటువంటి చర్యలు తగవని మండిపడ్డారు. ఉపరాష్ట్రపతిని తొలగించేందుకు ఇచ్చిన నోటీసు అనాలోచిత చర్యగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా స్పందించిన జగదీప్ ధన్‌ఖడ్.. తనపై ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానంపై ఈ విధంగా స్పందించారు.

# ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్.. ఆర్థిక నిపుణులతో ప్రధాని భేటీ!



**ఢిల్లీ:** వచ్చే ఏడాది పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్నది. బడ్జెట్‌కు సంబంధించి అభిప్రాయాలు, సూచనలను స్వీకరించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఆర్థికవేత్తలు, నిపుణులతో సమావేశమయ్యారు. ఫిబ్రవరి 1న లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెడుతారు. ఈ సమావేశంలో సీతారామన్, నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ బేరీ, నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం, ముఖ్య ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన్, సుర్జిత్ భల్లా, డీకే జోషి సహా ప్రముఖ ఆర్థికవేత్తలు సమావేశానికి హాజరయ్యారు.ఇదిలా ఉండగా భారతదేశ 2024-25 ఆర్థిక వృద్ధి మందగమనం నేపథ్యంలో ప్రధాని సమావేశం నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ త్రైమాసికంలో భారత ఆర్థిక వృద్ధి 5.4 శాతానికి పడిపోయింది. దాదాపు రెండేళ్ల కనిష్ఠానికి చేరింది. ఆర్‌బీఐ, రేటింగ్ ఏజెన్సీల అంచనాల కంటే ఘోరంగా తగ్గింది. గతేడాది ఇదే త్రైమాసికంలో జీడిపి ఏకంగా 8.1 శాతం పెరుగుదల చోటుచేసుకుంది. గడిచిన ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 6.7 శాతానికి పరిమితమైంది. ఈ రెండింటితోనూ పోల్చినా జీడీపీ భారీ తగ్గుదల నమోదవడం ఆందోళన కలిగిస్తున్నది. మరోవైపు రేటింగ్ ఏజెన్సీలు కూడా 6శాతం ఎగువన వృద్ధి ఉండొచ్చని అంచనా వేయగా.. వాటి కంటే తక్కువగా పడిపోవడం గమనార్హం. జీడీపీ 7శాతం పెరుగుతుందని రిజర్వ్ బ్యాంక్ అంచనా వేయగా.. అంచనాలకు మించి జీడీపీ పతనమైంది. రాబోయే బడ్జెట్‌లో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కేంద్రం ప్రోత్సాహకాలు ప్రకటిస్తుందా? లేదంటే సంస్కరణలు తీసుకువస్తుందా? అనేది ఆసక్తి నెలకొన్నది. జనవరి 20న అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇటీవల ట్రంప్ భారత్, చైనా, బ్రెజిల్ సహా ఇతర దేశాల వస్తువులపై సుంకాలను పెంచనున్నట్లు హెచ్చరించారు. మరో వైపు ఈ నెల 20న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో ఆర్థిక మంత్రి ప్రీ-బడ్జెట్ సమావేశం నిర్వహించారు. పంజాబ్, కేరళ సహా పలు రాష్ట్రాలకు చెందిన ఆర్థిక మంత్రులు కేంద్రం నుంచి ప్యాకేజీ ప్రకటించాలని కోరారు. దీర్ఘకాలిక మౌలిక సదుపాయాలు, మూల ధనం వ్యయం కోసం 50 సంవత్సరాల వడ్డీ లేని రుణాల కేటాయింపును పెంచాలని కేంద్రాన్ని కోరారు.



## అంతరిక్షంలో క్రిస్మస్ వేడుకల్లో సునీతా విలియమ్స్

**ఢిల్లీ:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో సునీతా విలియమ్స్, ఇతర వ్యోమగాములు క్రిస్మస్ వేడుకలు చేసుకున్నారు. దీనికి సంబంధించిన వీడియోను నాసా పోస్టు చేసింది.ఈ ఏడాది జూన్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లిన సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌లు.. వ్యోమనౌకలో సాంకేతిక సమస్యలతో అక్కడే చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది మార్చి చివర్లో లేదా ఏప్రిల్ తొలి వారంలో వారు భూమిని చేరుకునే అవకాశముందని ఇటీవల నాసా వెల్లడించింది.

# సౌరశక్తి ఉత్పత్తి ప్లాంట్లు మహిళలకే

- కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి
- పైలట్ ప్రాజెక్టుగా 5 జిల్లాల్లో 231 ఎకరాల్లో ఏర్పాటు
- ప్రభుత్వ భూముల పరిశీలన



**విశ్వంభర, మహేశ్వరం:** సోలార్ పవర్ ప్రాజెక్టులను మహిళా సంఘాల గ్రూపులకు అప్పగించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామ రైతులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం ప్రభుత్వ, అసైన్డ్ 300 ఎకరాల భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు డ్వాక్రా సంఘాలకు సౌరశక్తి యూనిట్లను కేటాయిస్తున్నామన్నారు. భూములిచ్చిన రైతులకు ప్లాంట్లతోపాటు బ్యాంకు గ్యారెంటీ, గవర్నమెంట్ సబ్సిటీ వంద శాతం కల్పించి సౌరశక్తి ఉత్పత్తికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సోలార్ ఎనర్జీ, ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కాలేజీలు, సాఫ్ట్ వేర్ కంపెనీల రాకతో ఉద్యోగ, ఉపాధి పెరగడంతోపాటు భూముల విలువ పెరిగి ఈ ప్రాంతం మరో హైటెక్ సిటీలాగా తయారవుతుందని లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతిగా వ్యవహరిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. మట్టిని నమ్ముకున్న రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అన్యాయం చేయాదని వారితో కలిసి భోజనం చేశారు. కే ఎల్ ఆర్ రాష్ట్రంలో 5 జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా 231 ఎకరాల్లో తొలివిడతగా సోలార్ ప్లాంట్లను మహిళా గ్రూపులతో ఏర్పాటు చేసేందుకు సర్కార్ కసరత్తు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, సిరిగిపురం రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## కనులపండువగా స్వామివారి కల్యాణ మహోత్సవం



**విశ్వంభర, రాజన్న సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా0 తంగళ్లపల్లి మండల కేంద్రంలో లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణ మహోత్సవం కనులపండువగా జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా రాచ విద్యాసాగర్ గురు స్వాములు దంపతులు హాజరయ్యారు. ఈ మేరకు రెండవ రోజు వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం, అన్నదానం, పూజ, కుంకుమ పూజ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మచ్చ శ్రీనివాస్ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు, ప్రజలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనపై ఆరోపణలు సరికాదు

**బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు రాచకొండ గిరి**



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** గత బీఆర్ఎస్ పాలనపై కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపణలు చేయడం సరికాదని మునుగోడు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు రాచకొండ గిరి అన్నారు, యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో రాష్ట్రానికి చేసింది ఏమి లేదని విమర్శించారు. విద్యాశాఖ హోంశాఖ మంత్రులు లేకపోవడంతో రాష్ట్రంలో వరుస సంఘటనలు జరుగుతున్నాయన్నారు. విద్యావ్యవస్థలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని మృతిచెందుతున్నారన్నారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తానన్న 6 గ్యారంటీలు ఏడాది పూర్తయిన అమలుకు నోచుకోలేకపోవడం తెలంగాణ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పు రామకృష్ణ, సంధ శ్రీకాంత్, గుండమల్ల కిరణ్, అరవింద శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజ్‌పేయి శతాబ్ది జన్మదిన వేడుకలు



**విశ్వంభర, హైదరాబాద్:** అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఫోటో ఎగ్జిబిషన్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు సుదాన్షు త్రివేది ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు, ఆర్గనైజేషన్ సెక్రటరీ చంద్రశేఖర్ తివారీ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## 'నువ్వెళ్ళిన దారిలో' పుస్తకావిష్కరణ



**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్ వేదికగా బుక్ ఫెయిర్‌లో జీఎన్ సాయిబాబా స్ఫూర్తి కవిత్వం 'నువ్వెళ్ళిన దారిలో' పుస్తకావిష్కరణ జరిగింది. ఈ పుస్తకం వైష్ణవి సంపాదకత్వంలో వెలువడింది. గూడూరు సీతామహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జీఎన్ సాయిబాబా సహచరి ఎఎస్ వసంత కుమారి పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఎస్ వసంతకుమారి మాట్లాడుతూ.. తారతమ్యాలు లేని సమాజాన్ని నిర్మించాలని సాయిబాబా కలలు కన్నారు. సాయిబాబాని స్మరించుకుంటూ తీసుకొచ్చిన ఈ కవితల పుస్తకాన్ని చదివాకా సాయిబాబా ఇంకా మనమధ్యే ఉన్నాడనిపిస్తుందని భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో అరణ్య కృష్ణ, ఎన్. వేణుగోపాల్ పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యా బోధన ముఖ్యం

**ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు**



**విశ్వంభర, ఎల్బీనగర్:** విలువలతో కూడిన విద్య బోధన ఎంతో ముఖ్యమని ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆర్కే పురం భాష్యం పాఠశాల 14వ వార్షికోత్సవ వేడుకలు చింతలకుంటలోని పల్లవి గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భాష్యం పాఠశాల సీఈఓ చైతన్య, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావులు హాజరై జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. నేటి యువత సెల్ ఫోన్, ఐప్యాడ్, కంప్యూటర్ లాంటి వాటికి వీలైనంతవరకు దూరంగా ఉండాలని అన్నారు. సెల్ ఫోన్ వాడడంతో విలువైన సమయాన్ని కోల్పోతారని, అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటారని అన్నారు. సీఈఓ చైతన్య మాట్లాడుతూ.. తమ పాఠశాలలో విద్యా విధానం విద్యార్థుల సర్వముఖాభివృద్ధికి తోడ్పాడుతుందన్నారు. అనంతరం వివిధ విభాగాలలో గెలుపొందిన విద్యార్థులకు జెడ్ ఈవో అంకమ్మా రావు, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అప్పారావు, చాంప్స్ ప్రిన్సిపాల్ అనుపమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**విశ్వంభర, డిండి:** దేవత్ పల్లి తండా గ్రామానికి చెందిన రామావత్ కుమార్ వయస్సు 27 ఏళ్లు మంగళవారం తన పొలం వద్ద వేపచెట్టుకు చీరతో ఉరివేసుకుని చనిపోయి ఉండగా బంధువులు చూసి శవాన్ని ఇంటికి తీసుకుని వెళ్లారు. మృతిని తల్లిఅయిన సుకిని పిర్యాదు మేరకు తనభార్య లక్ష్మీ మరికొంతమంది కలిసి కుటుంబ గొడవల కారణంగా కూమార్ ను చంపి ఉరివేసారని అనుమానం వ్యక్తం చేసారు. పోలీసులకు ఫిర్యాదు ఇవ్వగా స్థానిక ఎస్సై మర్డర్ కేసు నమోదు చేసి క్లూజ్ టీం సహాయంతో సాక్షాలు సేకరించి ఇన్ వేస్ట్ గేషన్ నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి కి పంపించామని పోలీసులు తెలిపారు

## నూతన బేకరీ ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**విశ్వంభర, మహేశ్వరం:** మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ స్వాగత్ గ్రాండ్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన జస్ట్ బేక్ బేకరీను మహేశ్వరం ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎం.దుర్గా దీప్ లాల్ చౌహాన్, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మీర్ పేట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, కార్పొరేటర్లు బొక్క రాజేందర్ రెడ్డి, సిద్దల లావణ్య బీరప్ప, మధరి సురేఖ రమేష్, నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిరూర్ బాల్ రాజ్, యువ నాయకులు రమణ్, మహిళ అధ్యక్షురాలు జమాల్పూర్ సునీత బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## త్రిపురారం గ్రామ పంచాయతీని విభజించవద్దు

**– బీజేపీ మండల అధ్యక్షుడు పొనుగోటి హరీష్**



**విశ్వంభర, త్రిపురారం:** ప్రజలు అభిప్రాయం మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు పొనుగోటి హరీష్ అన్నారు. త్రిపురారం గ్రామపంచాయతీలోని దుబ్బ ప్రాంతాన్ని కొత్త గ్రామ పంచాయతీగా చేయాలనే ప్రతిపాదనను స్థానిక రాజకీయ నాయకుల ఆలోచనపై బీజేపీ త్రిపురారం గ్రామ శాఖ ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారికి, త్రిపురారం గ్రామ ప్రజల అభిప్రాయం ముఖ్యంగా దుబ్బ ప్రాంత ప్రజల అభిప్రాయాలు తీసుకోని వారి అభిష్టం ప్రకారం ముందుకు వెళ్లాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రెమడాలా రమేష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు వల్లపుదాసు హుస్సేన్, మండల కార్యదర్శి మామిడి మహేష్, మండల సీనియర్ నాయకులు కోటూరి వెంకటేశ్వర్లు, మండల కార్యవర్గ సభ్యులు బొంత శంకర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు తప్పవు



**విశ్వంబర,మిర్యాలగూడ:** మిర్యాలగూడలోని పలు ప్రాంతాల్లో సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు మంగళవారం ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ మేరకు హద్దులు పెట్టి హెచ్చరిక బోర్డుల స్థాపన క్రమంలో భాగంగా వెంకటాద్రి పాలెంలో సర్వేనెంబర్ 14లో ప్రభుత్వ భూమి ఒక ఎకరా ఎనిమిది గంటలుగా గుర్తించారన్నారు. అనంతరం సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. ఎవరైనా దీనిని తొలగించిన ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల్ మండలంలోని సలార్పూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ కు మంజూరైన రూ.30వేల సీఎం సహాయ నిధి చెక్కులను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా బాధితులకు అందించారు. పేద బడుగు బలహీన వర్గాలకు ఆపద వస్తే కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకొని సీఎం సహాయ నిధిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ మాజీ ఎంపీటీసీ ప్రియా రమేష్, డైరెక్టర్ సేవ్య నాయక్, నాయకులు పాండు, శ్రీను, టిక్ లాల్, శ్రీను, భీమన్ నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా ఉండండి

**– మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్**



**విశ్వంభర, మిర్యాలగూడ:** రైతులకు అండగా ఉండాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మిర్యాలగూడ మార్కెట్ యార్డును సందర్శించారు. ఈ మేరకు సంతకి విచ్చేసిన రైతులతో కలిసి మాట్లాడి మార్కెట్‌లోని మౌలిక వసతులను పరిశీలించారు. అలాగే ధాన్యం గోదాంలను పరిశీలించారు. అనంతరం మార్కెట్‌లోని ఐకేపీ సెంటర్‌లో నిల్వ ఉంచిన ధాన్యాన్ని పరిశీలించారు. తడిసిన ధాన్యం, మొలకెత్తిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి రైతులకు అండగా ఉండాలని రైస్ మిల్లర్స్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఆర్ బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక శాఖలోని ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని కక్కిరేణి, ఎన్నారం గ్రామాలలో ఉన్న భవన నిర్మాణ, ఎలక్ట్రికల్, ప్లంబర్, పెయింటర్, సెంట్రింగ్ మేస్త్రి, కార్పెంటర్ తదితర రంగాలలో ఉన్న కార్మికులందరికీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆద్వర్యంలో సభ్యత్వ కార్యక్రమం ప్రారంభించి, తదనంతరం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు పాల్గొని మాట్లాడుతూ, యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడి పది సంవత్సరాలు అవుతున్నా, కార్మిక శాఖలో ఏ.సి.ఎల్, డి.సి.ఎల్ పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, కార్మికులకు వివిధ రకాలుగా సంక్షేమ పథకాలు (వివిధ క్లైములు) అందించడంలో జాప్యం జరుగుతుందని, అలాగే ప్రజా పాలన ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్నా కార్మిక శాఖలో కార్మిక శాఖ మంత్రి లేకపోవడంతో కార్మికులకు సంక్షేమ ఫలాలు అందలేక పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వ స్పందించి ఏసిఎల్ డీసీఎల్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో కార్మికులందరినీ సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వంగాల మారయ్య, నాయకులు బడే సత్తయ్య, కోట వేంకన్న, తెడ్ల మధు, బోడ శంకరయ్య, బాసాని సత్తయ్య, నరసింహ, సింగారం కృష్ణ, కన్నెబోయిన యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతే దేశానికి వెన్నెముక

**ప్రిన్సిపల్ హరిప్రసాద్**



**విశ్వంభర, ఎల్బీనగర్:** రైతే దేశానికి వెన్నెముక అని నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ హరిప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతు వేష ధారణ లో పలుగు, పారా, నాగలి పట్టుకొని ఆకట్టుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు రైతు ఏ విధంగా పంటలు పండిస్తారో, వారు పడే కష్టాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ కరుణాకర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అమిత్ షా వ్యాఖ్యలపై నిరసన





**విశ్వంభర, హైదరాబాద్:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసనగా టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మాజీ పీసీసీ వి.హనుమంతు రావులు హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. అక్కడనుంచి యూత్ కాంగ్రెస్ నేత మోత రోహిత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా హైదరాబాద్ కలెక్టరేట్ కార్యాలయం వరకు వెళ్లి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐసీసీ చీఫ్ కో ఆర్డినేటర్ కొప్పుల రాజు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, డీసీసీ రోహిన్ రెడ్డి, ఎంపీ రఘువీర్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**విశ్వంభర, పరిగి:** భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హోం మంత్రి అమిత్ షా ను వెంటనే బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పరిగి పట్టణంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి హనుమంతు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించి, నిరసన చేశారు. ఈ సందర్భంగా హనుమంతు మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురించి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. అతడిని వెంటనే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ, ఉపాధ్యక్షులు ఎజాజ్, కుల్కచర్ల చౌడపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ కుమార్, ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు, గోపాల్, శ్రీనివాస్, నాసిరోద్దీన్, జగన్ నాగవర్ధన్ రామకృష్ణారెడ్డి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**విశ్వంభర, మహేశ్వరం:** కేంద్రమంత్రి అమిత్ షా వ్యాఖ్యలపై ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్‌పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ అమిత్ షాను తక్షణమే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. ఈ మేరకు కొంగర కలాన్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి, వీర్లపల్లి శంకర్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, మార్కెట్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మాజీ జెడ్పీ చైర్మన్, జెపిటీసీలు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల శ్రేణులు పాల్గొన్నారు.

# అలరించిన సెమీ క్రిస్మస్ వేడుకలు

ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు

**విశ్వంభర, చండూర్:** కరుణామయుడు ఏసుక్రీస్తు అని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థలలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శాంతా క్లాజ్ వేషధారణలో ఉన్న విద్యార్థులు కేక్ కట్ చేసి చాక్లెట్లను విద్యార్థులకు పంచారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక పాల్గొన్నారు.

### క్రీస్తుజ్యోతి చర్చిలో క్రిస్మస్ వేడుకలకు ఏర్పాట్లు

**విశ్వంభర, కరుణాపురం :** క్రీస్తు జ్యోతి చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఏర్పాట్లు చేశామని డాక్టర్ రెవరెండ్ ప్రకాష్ రాజ్, డాక్టర్ రెవరెండ్ పాల్సన్ రాజ్, విలేకరుల సమావేశంలో తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ మాసం వస్తేనే క్రిస్మస్ వేడుకలు కనిపిస్తాయని ప్రపంచ స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు అందరూ క్రైస్తవులు నిర్వహించుకునే పండగ ఘనంగా క్రిస్మస్ పండుగను నిర్వహించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్చార్జ్ సంఘాల ఐర్నియా పాస్టర్. రవిపాల్ పాల్గొన్నారు.

### క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే మురళి నాయక్

**విశ్వంభర, కేసముద్రం :** మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు, సోదరమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, సీఐ సర్వయ, ఎస్సై మురళీధర్ రాజ్, మాజీ జడ్పీటిసి బండారు వెంకన్న, డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బండారు దయాకర్, కేసముద్రం పట్టణ అధ్యక్షుడు రావుల మురళి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, మాజీ ఉప సర్పంచ్ వెంకన్న, చర్చ్ పాస్టర్స్ జోసెఫ్, కుమారస్వామి, ఎలేందర్, బన్నిశెట్టి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



### నారాయణలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**విశ్వంభర ,ఎల్బీనగర్ :** నారాయణ పాఠశాలల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమం కు సరూర్ నగర్ ఏం ఈ ఓ వాసునాయక్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. చదువు తో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ హరిప్రసాద్, ఏ ఓ కరుణాకర్ పాల్గొన్నారు.



## గురుకుల మహిళా డిగ్రీ కళాశాలకు అరుదైన ఘనత




**విశ్వంభర, రాజన్న సిరిసిల్ల :** తంగళ్ళపల్లి మండలంలో తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో బీ ప్లస్ ప్లస్ గ్రేడు సాధించారు. తంగళ్ళపల్లి గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మొదటి ప్రయత్నంలోనే గ్రేడ్ సాధించినందుకు గర్వంగా ఉందని కళాశాల ప్రిన్సిపల్ రెహనా ఇఫ్పత్ తెలియజేశారు. కాగా, 9, 10వ తేదీల్లో న్యా క్ నిపుణుల బృందం సందర్శించి విద్య ప్రమాణాలను పరిశీలించిందని తెలియజేశారు. డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం సంస్థ కార్యదర్శి కే సీత లక్ష్మి అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేశారని, గ్రేడ్ సాధించడానికి కీలకంగా వ్యవహరించిన వైస్ ప్రిన్సిపాల్ వి క్యు ఏసి కోఆర్డినేటర్ బోధన బోధనె తర సిబ్బంది విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పూర్వపు విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు.

## రామన్నపేట సింగిల్ విండోలో నూతన సభ్యత్వ నమోదు చేయాలి



**విశ్వంభర, రామన్నపేట:** మండల పిఏసిఎస్ లో నూతన సభ్యత్వాల నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో సిబ్బంది సాలయ్యకు వినతిపత్రం అందించి, అనంతరం మాట్లాడుతూ, గత 5 సంవత్సరాలుగా నూతన సభ్యుల నమోదు కార్యక్రమం జరగకపోవడంతో మండలంలోని అన్ని గ్రామాల్లో అనేక మంది రైతులు సభ్యులు కాకుండా ఉన్నారని, పాలకవర్గం కాల పరిమితి ముగియక ముందే పాలకవర్గ తీర్మాణం చేసి నూతన సభ్యత్వం ఇవ్వాలని అన్నారు. ఇతర మండలాల్లో ఇప్పటికే సభ్యత్వ నమోదు జరుగుతుంటే, రామన్నపేట మండలంలో జరగడం లేదన్నారు. సభ్యత్వం లేకపోవడంతో చాలామంది సబ్సిడీలు కోల్పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యవర్గ సభ్యుడు నాగటి ఉపేందర్, గొరిగె సోములు, రషీద్, నాయకులు కొమ్ము అంజయ్య, గుండాల బిక్షం, అప్పం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మాన్ మార్చ్‌లో నిరసన తెలిపిన కుడా చైర్మన్

**విశ్వంభర, హనుమకొండ :** డా. బీఆర్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా హనుమకొండ అంబేద్కర్ జంక్షన్ లోని ఆయన విగ్రహం వద్ద నిరసన తెల్పి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు శాసనసభ్యులు నాయిని



రాజేందర్ రెడ్డి , స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి వర్ధన్నపేట శాసనసభ్యులు, కే ఆర్ నాగరాజు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి. ఈ సందర్భంగా కుడా చైర్మన్ మాట్లాడుతూ అంబేద్కర్‌పై హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యను ఖండిస్తూ, కేంద్ర హెూంమంత్రి తన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి కేంద్ర మంత్రి మండలి నుంచి తొలగించాలని లేదంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. అనంతరం భారత రాష్ట్రపతి ద్రౌపతి మూర్మ్ కి లేఖ రాసి జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య , సత్య శారదా లకు మెమోరండం అందించారు.

## ఉచిత వైద్య శిబిరాలకు మంచి స్పందన



**విశ్వంభర, కడ్తాల్ :** కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామపంచాయతీలో మంగళవారం ఆమనగల్లు, సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరత్ నాయక్ మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఆనంద్ సర్పంచ్ తులసి రామ్ నాయక్ లతో కలిసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు ఉప్పల అఖిల్, పరీక్షలు చేసి అనంతరం అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగపరచుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో సుమారుగా 211 మందికి పైగా రోగులను పరీక్షించి మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ సేవియా నాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ పాండు నాయక్, మాజీ ఎంపీటీసీ రమేష్, నాయకులు భీమ్లా నాయక్, బిమ్లాల్, భాస్కర్, బిక్య, మహేష్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గట్ల రవీంద్రకు శుభాకాంక్షలు



**విశ్వంభర, సరూర్ నగర్:** కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్ల రవీంద్ర ( హైటెక్ రాము) పుట్టినరోజు సందర్భంగా శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీ పిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ యాదవ్, కళ్యాణ్, నభి తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ సామాజిక సేవకుడు భాస్కర్ గౌడ్ అన్నదానం



**విశ్వంభర, దోమ :** మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో ఉపాధ్యాయులు కీర్తిశేషులు లక్ష్మారెడ్డి జ్ఞాపకార్థం మంగళవారం పూర్వ జడ్పిహెచ్ఎస్ ఐనాపూర్ విద్యార్థులు వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహించారు. భాస్కర్ గౌడ్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. కీర్తిశేషులు లక్ష్మారెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం బాధాకరమన్నారు. విద్యార్థులు అతడు చేసిన సేవలను గుర్తించి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిరీష లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు మహేందర్, రాములు, శివకుమార్, మజీద్, గ్రామస్తులు భాస్కర్ గౌడ్, సాయిలు, రవి గౌడ్,ఆంజనేయులు, గోవర్ధన్, ఆర్గనైజర్స్ గోపాల్, దిలీప్ కుమార్, అశోక్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పొదుపుపై అవగాహన




**విశ్వంభర, ఎల్బీనగర్ :** సాయి మోడల్ హై స్కూల్ లో ది ఆదర్శ్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, బోయినపల్లి శాఖ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు సేవింగ్ బ్యాంకు ఖాతా కిడ్డి బ్యాంక్ ద్వారా దాని యొక్క ప్రాముఖ్యత గురించి సహాయ మేనేజర్ పి.వెంకటేశము తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ..విద్యార్థులకు ఇప్పటి నుంచే బంధువులు, మిత్రులు పండుగలకు,ఫంక్షన్లకు ఇచ్చే డబ్బును వృధాగా ఖర్చు చేయకుండ బ్యాంకు లో దాచుకోవాలని, చిన్న మొత్తల పొదుపుతో పెద్ద మొత్తములో ఏర్పడి భవిష్యత్తులో ఉపయోగపడుతుంది. విద్యార్థుల నుంచి మంచి స్పందన వచ్చినది. దాదాపుగా 100 విద్యార్థులు పాల్గొన్నారు. స్కూల్ యాజమాన్యం కూడా విద్యార్థులకు వివరించినారు. బ్యాంకు శాఖ మేనేజర్ కె. బ్రహ్మానందం, ఐ. శ్రావణి స్కూల్ ప్రిన్సిపాల్ డి. విజయ , రమేష్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత



**విశ్వంభర, మహబూబాబాద్ :** కేసముద్రం మండలం కల్వల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎదునూరి లక్ష్మీ, ఆరేపు సాయిలు కుటుంబాలకు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి 50 కిలోల బియ్యం మంగళవారం అందజేశారు. కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు గండి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గంట అశోక్ రెడ్డి, నాయకులు ఓరుగంటి శ్రీనివాస్, బొడ్డు బిక్షం, జల్లే లచ్చయ్య, వీరస్వామి, హరీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల రక్షణ చట్టాలపై ప్రజలకు అవగాహన

అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మాచారి

**విశ్వంభర, మహబూబాబాద్ :** మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మాచారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టం 1986 డిసెంబర్ 24 న అమలులోకి వచ్చిందని అలాగే వినియోగుదారు ల ప్రయోజనాలను పరిరక్షించడానికి వినియోగదారుల ఫోరమ్స్ చక్కగా పనిచేస్తున్నాయని అన్నారు. డిజిటల్ విధానం, వర్చువల్ విచారణాల ద్వారా వినియోగదారులకు సత్వర న్యాయం అందేలా సంఘాలు పనిచేయాలని సూచించారు. వినియోగదారులు ఆహార పదార్థాలు,




నగలు, ఇతర ఏ వస్తువైన కొనుగోలు చేసేటప్పుడు ధర, నాణ్యతా ప్రమాణాలు తెలుసుకొని కొనుగోలు చేయాలని అన్నారు.

# ఆధునిక సమాజంలో కుటుంబ విలువలను పరిరక్షించాలి

దుర్గా వాహిని సభలో వక్తల సందేశం

**విశ్వంభర, ఎల్బీనగర్:** నేటి తరం యువతులు చదువు, ఉద్యోగాలతో పాటు నాటి వీర వనితల పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సునీత రెడ్డి అన్నారు. యువతులు సున్నితత్వంతో పాటు శూరత్వం కలిగి ఉండాలని సూచించారు. ఆదివారం అష్టలక్ష్మి దేవాలయం సమీపంలో విశ్వహిందూ పరిషత్ యువతి విభాగం దుర్గా వాహిని సమావేశం నిర్వహించారు. అంతకుముందు అష్టలక్ష్మి దేవాలయం పరిసర ప్రాంతం మొదలుకొని చైతన్యపురి, కొత్తపేట, విక్టోరియా మెమోరియల్ మెట్రో రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలలో ప్రధాన రహదారి వెంబడి 1500 మంది దుర్గా వాహిని యువతులు ర్యాలీ నిర్వహించారు. దాదాపు 100 మంది చిన్నారులు భరతమాత తో పాటు నాటి వీర మాతల వేషాధరణతో అలరించారు. అనంతరం అష్టలక్ష్మి దేవాలయ ప్రాంగణంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. దుర్గా వాహిని రాష్ట్ర కన్వీనర్ వాణి సక్కు భాయి సభా అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా డాక్టర్ శిరీష , ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త డాక్టర్ శిల్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ.. నేటి యువతులు ఆధునికత పేరుతో అస్తవ్యస్తమైన జీవన విధానాన్ని అవలంబించడం వల్ల ప్రమాదాల బారిన



పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. . దుర్గా వాహిని రాష్ట్ర కన్వీనర్ వాణి సక్కుబాయి మాట్లాడుతూ.. ఆత్మరక్షణ కోసం విద్యలు నేర్చుకొని తమను తాము కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు భోజన పల్లి నరసింహమూర్తి, లక్ష్మీనారాయణ, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు సురేందర్ రెడ్డి , జాతీయ అధికార ప్రతినిధి శశిధర్, మాతృ శక్తి రాష్ట్ర కన్వీనర్ పద్మశ్రీ, దుర్గా వాహిని నాయకులు సింధుజ, మాధవి, ఉమారాణి, శిరీష, నిఖిల, సంకల్ప, భవాని, మీనా, లత శ్రీ , జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**విశ్వంభర, హనుమకొండ:** అంబేద్కర్‌ను అవమానించేలా పార్లమెంట్ లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టి, కేంద్ర కేబినెట్ నుంచి అమిత్ షాను బర్తరఫ్ చేయాలంటూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం హనుమకొండ కలెక్టర్ ప్రావిణ్య కు కేంద్ర మంత్రి అమిత్ షా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద చేసిన అనుచిత వ్యాఖ్యల మీద వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కరే మాకు దేవుడు అని బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన



వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శనం అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్య, ఉపాధిపై దృష్టి సారించాలి



**విశ్వంభర, హైదరాబాద్:** బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బర్కత్పూర అవంతి డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో టెక్ స్టార్మ్-2024 పేరిట విద్యార్థులకు కంప్యూటర్ సైన్స్ జాతీయ సెమినార్ నిర్వహించారు. తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్.కే. మహమూద్ మాట్లాడారు విద్యార్థులు విద్య ఉపాధి, కేరీర్పై దృష్టి సారించాలి అన్నారు. ఆర్టిఫియల్ ఇంటెలిజెన్స్ తో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఏఐ హబ్ గా మారుతుందన్నారు. పార్మా తదితర సంస్థలు ఏర్పాటుతో రాష్ట్రంలో అవకాశాలు వస్తున్నాయని అన్నారు. విద్యా ఉపాధి, జీవితంలో కేరీర్ మొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. బిట్స్ పిలానీ మీ డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ హెడ్ డాక్టర్ ఎన్.కిషోర్ కుమార్ గణితశాస్త్రం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ ఉసదస్సుతంలో అవంతి గ్రూప్ ఆప్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ ఎం.శ్రీనివాసరావు, కాగ్నిజెంట్ క్యాంపస్ రిక్రూట్మెంట్, హెచ్‌ఆర్ మేనేజర్ జితేందర్ సింగ్, ఓయూ ఇంజనీరింగ్ ప్యాకల్టీ ప్రొఫెసర్ కె.శ్యామల, జేఎన్టీయూ కంప్యూటర్ సైన్స, ఐటీ విభాగం డాక్ట బికె.పురుషోత్తం రావు, ఓయూ ప్రొఫెసర్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్ రెడ్డి, అవంంతి కళాశాల హెచ్ఐర్ డైరెక్టర్ డాక్టర్ వై.జయప్రద తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టంతో సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదు

డీసీపీ రాందాస్ తేజావత్



**విశ్వంభర, ఎల్బీనగర్ :** విద్యార్థిని, విద్యార్థులు ఇష్టంతో సాధన చేస్తే ఎంత కష్టమైనా పనీనైనా సాధించవచ్చు అని ఈస్ట్ జోన్ డిసిపి రాందాస్ తేజావత్ అన్నారు. నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీలో ఫిజికల్ ట్రైనింగ్ తీసుకోని కేంద్ర రక్షణలో ఎస్ఎస్‌సి జిడి లో 60 పైగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థిలకు అకాడమీ చైర్మన్ నందు లాల్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన సభకి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఆయన మాట్లాడుతూ నందు ఆర్మీలో ఫిజికల్ ట్రైనింగ్ అంటే ప్రభుత్వ ఉద్యోగల కి అడ్డా అని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంలో ఏ ఫిజికల్ టెస్ట్ ఉద్యోగాలు అయిన కేర్ ఆఫ్ అడ్రస్ నందు అకాడమీ అయిందన్నారు. విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపుతూ ఎంతో మంది విద్యార్థులు సక్సెస్ అయ్యే విధంగా ప్రయత్నం చేపించిన అకాడమీ నందు ఆర్మీ అకాడమీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ నాయక్, గోపాల్, జిఎంసి విశ్వనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు ఆచరణీయం

ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్



**విశ్వంభర, నెల్లికుదురు :** ప్రేమ స్వరూపుడు యేసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ అన్నారు. మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సెయింట్ పీటర్స్ ఇంటీరియర్ బాప్టిస్ట్ ప్రార్థన మందిరంలో మంగళవారం అధికారికంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.దీనికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ..మీ వినతి మేరకు క్రైస్తవ సమాధుల కోసం భూమి ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను శాల్వాతో సన్మానించారు.క్రిస్మస్ కేకును కట్ చేసి మిఠాయిలను పంపించేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ కోనిచింతల రాజు,ఎంపీడీవో బాలరాజు,మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు మోజస్ పాల్ ప్రధాన కార్యదర్శి జి అబ్రహం కోశాధికారి ఇ.విజయ్ పాల్ సీనియర్ పాస్టర్లు ఆర్.రాజేంద్రకుమార్ జేవి రత్నం హెచ్ మహేందర్ పాస్టర్లు జోసఫ్ రెడ్డి సత్యం నాదం నోవాలాలు ఏలియా రాజు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ఆఫీస్ ఎదుట సిపిఎం ఆందోళన



**విశ్వంభర, ఇనుగుర్తి :** ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రం ఇనుగుర్తి తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆవుల వెంకన్న ఆధ్వర్యంలో సిపిఎం మంగళవారం ఆందోళన చేసింది.పార్టీ మండల కార్యదర్శి గౌడిశాల వెంకన్న మాట్లాడుతూ.. పేదలకు 1998 సం.లో అప్పటి ప్రభుత్వం సర్వేనెం.597,598,599,600 లలో 6 ఎకరాల భూమి పేద ఎస్సీ,ఎస్టీ,బీసీల ఇళ్ల స్థలాల కోసం పట్టాలిచ్చి ఇప్పటికీ పంచ లేదని వెంటనే పంచాలన్నారు.పెండింగ్ ఉపాధి బిల్లులు చెల్లించాలని, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు.లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఈ మేరకు తహసిల్దార్ రవికి వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కావటి నరసయ్య,ఎల్లయ్య, నత్యం,నంజీవరెడ్డి,ఉప్పలయ్య,నరనయ్య, జన్నయ్య,అమీర్,అనిల్,యా కయ్య,హరీష్ పాల్గొన్నారు.

## పెద్దగట్టు జాతర ప్రాంగణాన్ని పరిశీలించిన ఎస్పీ



**విశ్వంభర, దురాజుపల్లి/ చివ్వెంల:** త్వరలో జరగనున్న దురాజుపల్లి పెద్దగట్టు జాతర పరిసరాలను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం పరిశీలించారు. జాతర పరిసరాలను, దేవాలయ ప్రదేశాన్ని, రోడ్డు మార్గాలను, భక్తులు వేచి ఉండే స్థలాలు, వాహనాల పార్కింగ్, ప్రవేశాల స్థితిగతులను ఎస్పీ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగినదని ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లి జాతరను ప్రశాంతంగా నిర్వహిస్తామని, పెద్దగట్టు జాతర యొక్క పోలీసు బందోబస్తు కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించాలని స్థానిక పోలీస్ అధికారులకు, స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు తెలిపారు. జాతీయ రహదారి వెంట వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇతర శాఖల అధికారులతో కలిసి సమన్వయంగా పని చేయాలని తెలిపారు. జాతర ప్రాంగణంలో కావాల్సిన రక్షణ ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళిక రూపొందించుకోవాలని ఇతర శాఖలతో సమన్వయంతో ముందుకెళ్లాలని సిబ్బందికి సూచించారు. బందోబస్తు ప్రణాళిక పై స్పెషల్ బ్రాంచ్ దృష్టి పెట్టి పని చేయాలని అన్నారు. అనంతరం దైవ దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు. ఎస్పీ వెంట డీఎస్పీ రవి, సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, స్థానిక ఎస్ఐ మహేశ్వర్, సిబ్బంది ఉన్నారు.

# అంబులెన్స్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే



**విశ్వంభర, మహబూబ్ నగర్ :** మూసాపేట మండలంలోని జానంపేట గ్రామంలోప్రభుత్వ ఆస్పత్రిలో సోమవారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన108 అంబులెన్స్ ను దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్షత గాత్రులను వైద్యం కోసం తరలించేందుకు అంబులెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుంది పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ హయాంలో కుంటూ పడిన రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పక్షలిస్తుందని ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే వైద్య ఆరోగ్య శాఖపై ఏకంగా 10 వేల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. గత పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి పనిచేసిన జానంపేట ఆసుపత్రికి అంబులెన్స్ 108 తీసుకురాలేకపోయారని అన్నారు. ఈ కార్యక్రమములో మెడికల్ ఆఫీసర్.దిలీప్ కుమార్ వైద్య సిబ్బంది మెడికల్ ఆఫీసర్ మేరాజ్ జయపాల్ రామ్ చందర్ జి. లక్ష్మీ రాధ జయషీలా ( రాణి ఏ ఎన్ ఎం ) సువర్ణ శకుంతల మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి శేఖర్ మాజీ ఎంపీపీ బగ్గీ కృష్ణయ్య, పల్లి పెంటయ్య యాదవ్, లక్ష్మీనారాయణ, సుధాకర్ రెడ్డి ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయ రవి ,వైద్య సిబ్బంది ,గ్రామస్తులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో క్షేత్రస్థాయిలో పక్క సమాచారం సేకరించాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**విశ్వంభర, మహబూబాబాద్ :** ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా వివరాలను నమోదు చేయాలన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, సంబంధిత అధికారులు మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు, ఎంపీఓలతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల సర్వే లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి సర్వే ఇంటింటి కి వెళ్లి మొబైల్ యాప్ ద్వారా నమోదు చేస్తున్న వివారాలు సంబంధిత డాక్యుమెంట్ల ను సేకరించి మొబైల్ యాప్ ద్వారా అడుగుతున్న అన్ని కాలమ్స్ కరెక్టుగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా జిల్లాలో వచ్చిన దరఖాస్తులు ప్రజాపాలన పెట్టుకోవడం జరిగిందన్నారు. ఈ సర్వేను ప్రభుత్వం సూచించిన గడువులోగా పూర్తి చేయాలని, సర్వే చేసే సర్వేయర్ లు ఎలాంటి పొరపాట్లు జరగకుండా సర్వే చేయాలని, సర్వే చేసేటప్పుడు ఇందిరమ్మ కమిటీ సభ్యుల సహాయ సహకారాలు తీసుకోవాలని, ఇందిరమ్మ కమిటి సభ్యులు తప్పకుండా ఈ సర్వేలో పాల్గొనాలని, సర్వేకు సంబంధించిన ప్రతి అవసరం ఉన్న డాక్యుమెంట్లను ఇంటి సభ్యులు చూపించి సర్వే సాఫీగా జరిగేందుకు సహకరించాలని అన్నారు.

# కట్ట పోచారంలో ఎల్లమ్మ జాతర



విశ్వంభర, సంగారెడ్డి : పటాన్ చేరు నియోజకవర్గం కట్ట పోచారం గ్రామంలో శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం, జాతర తాజా మాజీ సర్పంచ్ జగన్ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ మహిళలు నైవేద్యం వండుకుని బోనంకుండా నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుల మధ్య, శివసత్తుల పూనకాల మధ్య, అమ్మవారి ఆలయానికి చేరుకుని తీర్థప్రసాదాలు, నైవేద్యాలను సమర్పించారు. ఈ సందర్భంగా కట్ట పోచారం తాజా మాజీ సర్పంచ్ జగన్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ కళ్యాణము , జాతరను ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించామని ఇది అనాదిగా వస్తున్న ఆచార సాంప్రదాయమని తెలియజేశారు. అనంతరం ఒగ్గు కళాకారులచే శ్రీ రేణుక ఎల్లమ్మ యొక్క జీవిత చరిత్రను ఆటపాటలతో అలరిస్తూ భక్తులను ఆకట్టుకున్నారు. రేణుక ఎల్లమ్మ గుడి వద్ద ప్రజలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రవాణా, మంచినీరు, టెంట్ అన్ని రకాల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, (ఎండిఆర్) ఫౌండర్ పృథ్వీరాజ్, పటాన్ చేరు పట్టణ యువ నాయకులు సామాజిక వాది జలగరి దేవకుమార్, ఎట్టయ్య, పలు గ్రామాల సర్పంచులు కార్పొరేటర్లు, కట్టపోచారం గ్రామ మాజీ సర్పంచ్ జగన్, మాజీ ఎంపీటీసీ రామరాజు, మాజీ సర్పంచ్ బిక్షపతి యాదవ్,కిష్టయ్య, అశోక్ గౌడ్, బాలయ్య, మల్లేష్, ముత్యాలు, అశోక్, మహిళలు, యువతీ యువకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే



**విశ్వంభర, ఆమనగల్లు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్దిదారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే కార్యక్రమం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీలో ముమ్మరంగా కొనసాగుతోంది. మేడిగడ్డ తాండలో జరుగుతున్న సర్వేను కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్ రాథోడ్, హరిలాల్ సందర్శించి పరిశీలించారు. సర్వేను అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దానికోసం ఎల్లవేళల శ్రమిస్తామని తెలిపారు.

# ఘనంగా క్రిస్మస్ విందు వేడుకలు



**విశ్వంభర, తలకొండపల్లి:** కల్వకుర్తి నియోజకవర్గం (ఆమనగల్,మాడుగుల కడ్తాల్,తలకొండపల్లి) న్యూ జెరుసలేం గాస్పల్ చర్చ్ పాస్టర్స్‌ఆహ్వానమేరకు తలకొండపల్లిలో నిర్వహించిన క్రిస్మస్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి హాజరై చర్చిలో కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సమాధాన ఆత్మీయ సహవాస పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సత్యరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ని శాలువాతో సన్మానించి చిన్నపిల్లలతో మేరీమేరీ క్రిస్మస్ హ్యాపీహ్యాపీ క్రిస్మస్ అంటూచప్పట్లతోమ్యూజిక్ డ్రంమ్ సౌండ్స్ తో పాటలు పాడుతూ ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పరలోకంలో ఉన్న ప్రభువు ను ప్రార్థిస్తున్నా యేసుబిడ్డలందరికి ఈ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటదని సమాజంలో అందరికీ మతస్వేచ్ఛ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ యాట గీత నరసింహ తలకొండపల్లి మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి డైరెక్టర్లు అంజయ్య గుప్తా అజీమ్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**అలరించిన క్రిస్మస్ వేడుకలు**

**విశ్వంభర, ఇనుగుర్తి :** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రం లోని విజ్ఞాన్ హై స్కూల్ లో క్రిస్మస్ వేడుకలు పురస్కరించుకుని మంగళవారం బాల బాలికలు గీసిన చిత్రలేఖనాలు,తయారుచేసిన క్రిస్మస్ ట్రీ, మేరీ వేషధారణ ఎంతో ఆకట్టుకుంది. నృత్యాలతో కూడిన ఆటపాటల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి వెనగండ్ల చంద్రమోహన్,ఉపాధ్యాయినిలు కుంచాల నిర్మల,కొనతం స్వప్న,యనమల్ల అనిత, మద్దెల నీరజ ,తోట అనిత, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏసు ప్రభువు బోధనలు మానవాళి మార్గనిర్దేశం

**మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి**



**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణులు ఆనందోత్సాహాలతో క్రిస్మస్ పండుగని జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ మాజీమంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు ప్రపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు, గొప్ప శాంతి దూత అని దామన్న పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ శుభ సందర్భంగా అందరికీ శాంతి, సౌభాగ్యాలు చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. క్రిస్మస్ వేడుకలు ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలని, ఇంటింటా అనంద కాంతులు వెల్లివిరియాలని వారు శాంతి మార్గంలో పయనించేలా ప్రేమను చూపాలని, వారి మార్గం అందరికీ ఆదర్శనీయమని, ఆయన చూపిన శాంతి మార్గంలో పయనించాలని కోరారు.

## శాంతి, సామరస్యాలకు ప్రతీక క్రిస్మస్

**– సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి**



**విశ్వంభర, సూర్యాపేట:** శాంతి, సామరస్యాలకు ప్రతీకగా జరుపుకునే క్రీస్తు జననం పండుగ క్రిస్మస్ అని మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా అయన ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో క్రీస్తు బోధనలు మానవాళికి ఆచరనీయమని, ఏసుప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. అయన బోధనల ద్వారా మానవాళి సన్మార్గం వైపు నడవాలన్నారు. నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ, క్షమా, సహనం, దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలన్నారు. ఎల్లప్పుడూ ఆ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు ప్రజలకు ఉండాలని కోరుతూ ప్రశాంత వతావరణంలో పండుగ వేడుకలు జరుపుకోవాలన్నారు.

## జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

**రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట ప్రజల జీవితాల్లో సంతోషాన్ని నింపాలని,ప్రతి ఇంట ఆనందపు కాంతులు వెదజల్లాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. క్రిస్మస్ సందర్భంగా సూర్యాపేట జిల్లా ప్రజలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు జన్మించిన ఈ పవిత్ర దినం ప్రతి జీవితానికి కావాలి పర్వదినం.ప్రపంచ శాంతి కొరకు మనమందరం కలిసి ఉండాలని మంత్రి ఆకాక్షించారు.జిల్లా ప్రజలకు దేవుడి దయ వల్ల దీర్ఘాయువు కలగాలని, మరింత కాలం సుఖ సంతోషాలతో జీవించాలని మంత్రి ఆకాక్షించారు.

## నార్కెట్ పల్లికి విచ్చేసిన యాదగిరి గుట్ట ప్రచార రథం



**విశ్వంభర, నార్కెట్ పల్లి:** తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరి గుట్ట లక్ష్మి నరసింహ స్వామి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం పురస్కరించుకొని నిర్వహించే గిరి ప్రదక్షిణ భక్తులందరికి తెలిసేలా దేవస్థాన ప్రచార రథంను గ్రామ గ్రామాన తిప్పుతూ ప్రచారం నిర్వహిస్తున్న యాదగిరి గుట్ట దేవస్థానం, దానిలో భాగంగా నిన్న నార్కెట్ పల్లి కి విచ్చేసిన సందర్భం గా ప్రజలు ఆసక్తి గా ప్రచార రథం దగ్గర కు వెళ్లి అందులోని స్వామి వారిని దర్శించుకొని అర్చన చేపించు కుని, నిజంగా కొండ పైన స్వామి వారిని దర్శనం చేసుకొని అనుభూతిని పొందారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రచార రథం ద్వారా ప్రతి ఒకరికి తెలియ చేయటం పట్ల చాలా సంతోషంగా ఉందని భక్తులు వ్యాఖ్యానిస్తూ దేవస్థాన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

## బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ఆహ్వానం



**విశ్వంభర,సంస్థాన్ నారాయణపురం:** సంస్థాన్ నారాయణపురం మండలంలోని రాచకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని రాచకొండ రాచప్ప సమితి సభ్యులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 5 వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ఈనెల 26 నుండి 28 వరకు ఉంటాయని తెలిపారు అలాగే రాచకొండ ప్రాంత అభివృద్ధి చేయాలని కోరారు,ఇలాంటి పురాతన కట్టడాలు రాచకొండ లో ఎన్నో ఉన్నాయి వెలికి తీసి అభివృద్ధి చేయాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల లింగస్వామి, వట్టికోటి శేఖర్,రాచకొండ రాచప్ప సమితి సభ్యులు బద్దుల కృష్ణ కుమార్, సురపల్లి వెంకటేష్, కడారు అంజిరెడ్డి,శ్రీదేవి,కెశెట్టి దశరథ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ ద్వారా స్ప్రింకర్లు, పైపులు



**విశ్వంభర, తలకొండపల్లి :** తలకొండపల్లి మండల పరిధిలో గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం సబ్సిడీ ద్వారా మన కలవకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 31 మంది రైతులకు స్ప్రింకర్లు, పైపులు మంజూరు చేశారు. వాటిని మంగళవారం అధికారులు నాయకులతో కలిసి రైతులకు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డేవిడ్,రేణు రెడ్డి,సొప్పరి శ్రీను, శెట్టి రాజశేఖర్,మట్ట అంజయ్య, కిషన్ వాల్మీకి,చంద్రమౌళి, ఏదుల మచ్చందర్,పరమేష్, పవన్ వాల్మీకి,బొల్లి బలరాం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిడియల్ భానూర్ పోలీసు స్టేషన్ ఆకస్మిక తనిఖీ..

- అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, స్టేషన్ రికార్డుల పరిశీలన.. తగు సలహాలు సూచనలు చేసిన ఎస్ పి..



విశ్వంభర, బిడియల్ భానూర్ : వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం రోజు , సంగారెడ్డి జిల్లా, బిడియల్ భానూర్ పోలీసు స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్.పి రూపేష్. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం సిబ్బంది టర్న్ అవుట్, పోలీసు స్టేషన్ ఆవరణ, సిబ్బంది బ్యారెక్ పరిశుభ్రత, చెక్ చేయడం జరిగింది. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను, స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసులను చెక్ చేస్తూ.. ప్రతి కేసులో నాణ్యమైన, ఇన్వెస్టిగేషన్ చేయాలని, యు.ఐ కేసులు పరిమిత లిమిట్ నందు ఉండేలా చూడాలన్నారు. బిడియల్ హైదరాబాద్ పరీవాహక ప్రాంతం కావడం వలన భూసంభందిత తగాదాలు అధికంగా ఉంటాయని సివిల్ కేసులల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. మరియు అధిక పరిశ్రమలు ఉండటం వలన ఇతర రాష్ట్రాల నుండి వచ్చే మైగ్రేట్ లేబర్ ఎక్కువగా ఉంటారని, ఎక్కువ దొంగ తనాలు జరగడానికి అవకాశం ఉంటుందని, డే/రాత్రి బీట్ డ్యూటి, పెట్రోలింగ్ అధికారులు రౌడీ, కేడి, సస్పెక్ట్ లను చెక్ చేస్తూ.. అనుమానస్పదంగా ఉన్న ప్రతి వ్యక్తుల ను చెక్ చేయాలని అన్నారు.

## క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు



**విశ్వంభర, హైదరాబాద్:** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి క్రిస్టియన్ సోదరులకు, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు ఇప్పటికీ ఎప్పటికీ ప్రపంచంలోని మానవాళికి మార్గదర్శకమని అన్నారు. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూచిగా నిలుస్తోందన్నారు. ఇతరుల పట్ల ప్రేమ, సహనం, శాంతి, సేవాభావం వంటి గొప్ప గుణాలను ఆచరించాలని శాంతి దూత ఇచ్చిన సందేశం మనందరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఏసు ప్రభువు బోధనలను అనుసరించి అన్ని మతాల సంక్షేమం, అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. క్రిస్టియన్ మైనారిటీల సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. రాష్ట్రమంతటా క్రిస్మస్ వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## ఎస్సీ రిజర్వేషన్ కల్పించుటకు వినతి



**విశ్వంభర, త్రిపురారం :** మాటూరు గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ యువ నాయకులు మంగళవారం రోజున హైదరాబాదు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మందకృష్ణ మాదిగ కలిశారు. ఈ సందర్భంగా మాటూర్ గ్రామపంచాయతీ గ్రామానికి సర్పంచ్ పదవికిఎస్సీ రిజర్వేషన్ కల్పించుట గురించి వినతి పత్రం సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో మాటూరు గ్రామానికి చెందిన యువ నాయకులు కలకొండ శ్రీనివాస్, మడుపు అభిరాం,కలకొండ శివశంకర మల్లయ్య, కొత్తపల్లి మహేష్,వడ్డే యేసు ,ఉప్పరి మహేష్,కొత్తపల్లి శ్రీకాంత్ మడుపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి సచ్చిదానంద స్వామిని కలిసిన హర్యానా గవర్నర్



**విశ్వంభర, హర్యానా :** హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మర్యాదపూర్వక పర్యటన సందర్భంగా మంగళవారం నాడు హర్యానా రాజ్ భవన్‌లో పరమ పవిత్రమైన శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిని కలిశారు. రాజ్‌భవన్‌కు చేరుకున్న స్వామిజీని గవర్నర్ శ్రీ దత్తాత్రయ శాలువాతో సత్కరించి, విశ్వరూపంలో ఉన్న శ్రీకృష్ణుడి విగ్రహాన్ని బహూకరించారు. ఈ పర్యటనలో, శ్రీస్వామిజీ కూడా గవర్నర్ దత్తాత్రయ, లేడీ గవర్నర్ బండారు వసంత , ఇతర కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ప్రసాదాలు పంపిణీ చేశారు.

## వరంగల్ పార్లమెంట్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

### - ఎంపీ డా. కడియం కావ్య



**విశ్వంభర, వరంగల్ :** ప్రేమాభావం, సేవా తత్పరతను క్షమా గుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినమై క్రిస్మస్ పండుగను క్రైస్తవులు సంతోషంగా జరుపుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆకాంక్షించారు. ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకునే క్రిస్మస్ పండుగ సందర్భంగా నియోజకవర్గ, దేశవ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులకు ఎంపీ డా.కడియం కావ్య శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అన్నారు. క్రిస్మస్ పండుగ వేళ అందరికీ శుభం కలగాలని ఏసు ప్రభును ప్రత్యేకంగా ప్రార్థించారు. క్రీస్తు దీవెనలు అందరికీ చేకురాలని.. క్రైస్తవులు ఏసు ప్రభువు చూపిన మార్గంలో పయ నిస్తూ, ప్రపంచ శాంతి కోసం ప్రార్థించటం గొప్ప విషయం అన్నారు. క్రిస్టియన్ సోదర, సోదరీమణులు ఆనందోత్సహాలతో క్రిస్మస్ ను జరుపుకోవాలని కోరారు.

## ఆహార సలహా సంఘాలు, ధరల నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేయాలి

### పౌర సరఫరాల శాఖ, కమిషనర్ డి ఎస్ చౌహాన్ కు వినతి అందజేసిన - ఏలే వెంకటేశ్వర్లు

**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర, జిల్లా, మండలాల స్థాయిల్లో వినియోగదారుల సంఘాల ప్రతినిధులతో ఆహార సలహా సంఘాలు, ధరల నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేయాలనీ కోరుతూ జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ, కమిషనర్ డి ఎస్ చౌహాన్ కు తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలే వెంకటేశ్వర్లు వినతి పత్రం అందజేశారు. వీరితో పాటు క్యాట్ కో అధ్యక్షుడు శంకర్ లాల్ చౌరాసియా ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో లేకపోవడం వలన పేద, మధ్య తరగతి ప్రజలు ఆర్థికభారంతో ఇబందిపడుతున్నారు. కొంతమంది దళాలీ వ్యాపారస్తులు ఆహార ఉత్పత్తులను బ్లాక్ మార్కెట్ చేయడం జరుగుతుంది. కావున తమరు బ్లాక్ మార్కెట్ వ్యాపారాన్ని అదుపు చేసి, రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్థాయిల్లో




ఆహార సలహా సంఘాలు, ధరల నియంత్రణ కమిటీలు, మరియు వినియోగదారుల రక్షణ మండలిలను ఏర్పాటు చేయాలనీ కోరారు.

## శివాని హై స్కూల్, భీమారం విశృత్ ఫెస్ట్



**విశ్వంభర, భీమారం :** చింతగట్టులో గల ఎంటి ఆర్ గార్డెన్ లో శివాని హైస్కూల్, భీమారం 10 సంవత్సరాల నిర్వహించిన విశృత్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సిబిఐ జేడీ లక్ష్మీనారాయణ పాల్గొని విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. జీవితం అంటే నిన్ను నువ్వు చూసుకోవటం కాదు, నిన్ను నువ్వు రూపు దిద్దుకోవటం సక్రమంగా ఆలోచించినట్టయితే ఈ ప్రపంచంలో అస్సలు సాధ్యంకానీ విషయం అంటూ ఏది లేదు. మనకు కావాల్సింది అల్లా పాజిటివ్ గా ఆలోచించి ముందడుగు వేయాలి. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ తాళ్లపల్లి స్వామి మాట్లాడుతూ జీవితంలో కేవలం నువ్వు ఒక్కసారే జీవిస్తావు. కానీ ఆ జీవితంలో నువ్వు సరైన పనులను చేస్తే ఒక్కసారి జీవించినా చాలు అది అందరి మదిలో నిలిచిపోతావు. అని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.

## యేసు బోధనలతో ప్రశాంత జీవనం..

### ఎమ్మెల్యే మురళి నాయక్



**విశ్వంభర, ఇనుగుర్తి:** యేసు బోధనలను పాటిస్తే ప్రశాంత జీవనం గడపవచ్చని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ ఉద్బోధించారు. మండల కేంద్రంలోని పరమగురు క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు,ప్రేమ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తనకు శక్తిని ఇచ్చేలా ప్రభువుకు ప్రార్థనలు చేయాలని కోరారు.

## అంతర్ విభాగ శోధనకు ప్రాధాన్యం

### - నైపుణ్యోపన్యాసంలో స్పష్టీకరించిన జార్జ్ వాషింగ్టన్ వర్సిటీ ప్రొఫెసర్ కౌసిక్ సర్కార్

**విశ్వంభర, సంగారెడ్డి:** అంతర్ విభాగ పరిశోధన(ఇంటర్ డిసిప్లినరీ రీసెర్చ్)కు ప్రాధాన్యం పెరుగుతోందని, అత్యాధునిక పరిశోధనలు అందుకు ఊతం ఇస్తున్నాయని అమెరికాలోని జార్జ్ వాషింగ్టన్ విశ్వవిద్యాలయ మెకానికల్, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ కౌసిక్ సర్కార్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'రెండు అంశాల కథ: ఇమేజింగ్, థెరప్యూటిక్స్, టిష్యూ ఇంజనీరింగ్ కోసం బబుల్స్ (బుడగలు), విస్కోలాస్టిక్ మీడియంలో వినియోగం' అనే అంశంపై మంగళవారం ఆయన నైపుణ్యోపన్యాసం చేశారు. ఈ రంగంలో తాను చేస్తున్న బహుళ విభాగ పరిశోధనలను వివరిస్తూ, ఆరోగ్య పరిరక్షణ, అంతరిక్షం (ఏరోస్పేస్)లో ఇంజనీరింగ్ అప్లికేషన్లు, వాటి భవిష్యత్తు గురించి ఆసక్తిని పెంపొందించారు.అల్ట్రాసౌండ్‌సహాయక ఎముక, మృదులాస్థి కణజాల ఇంజనీరింగ్ లో మైక్రోబబుల్, వాటి వినియోగాలను ప్రొఫెసర్ కౌసిక్ వివరించారు. ముఖ్యంగా త్రీడీప్రింటెడ్ పరంజాల సందర్భంలో, చికిత్సా విధానాలను విప్లవాత్మకంగా మార్చడానికి, రోగి ఫలితాలను మెరుగుపరచడానికి ఈ సాంకేతికతల సామర్థ్యాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.



## క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చిలు



**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్ మండలంలోని చర్చిలు క్రిస్మస్ పండుగ సందర్భంగా అందంగా ముస్తాబయ్యాయి. మండలంలోని రాంనుంతల పెద్దతండా లో ఇమ్మానుయేల్ బైబిల్ చర్చ్ ఆధ్వర్యంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాండ నాయకులు మరియు సర్పంచ్ శ్రీనివాస్ ఎంపీటీసీ సరిత పంతు సంఘ సభ్యులందరు కలిసి సెమి క్రిస్మస్ వేడుకల లో పాల్గొన్నారు పాస్టర్లు రెవ కేతావత్ శ్రీధర్ నాయక్, రెవ భూక్య లక్ష్మన్ నాయక్ క్రిస్మస్ను అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు.

## అమిత్ షా బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

### - డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్




**విశ్వంభర, మీర్ పెట్ :** మహేశ్వరం రంగారెడ్డి జిల్లా ఆధ్యర్యంలో బహుజన సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి ఆదేశానుసారం బడంగ్ పేట్ లో బారీ నిరసన ర్యాలీ చేపట్టడం జరిగింది. భారతదేశ పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా కేంద్ర హోమ్ శాఖ మంత్రి తన బాధ్యత మరిచి బారత రాజ్యాంగ నిర్మాత, సామాన్యాలా జీవితాలకి స్వర్గం చూపిన మహానాయకుడు డా. అంబేద్కర్ ని అవమానించడం సిగ్గుచేటు, బేషరతుగా దేశ ప్రజలందరికీ క్షమాపణలు చెప్పాలి అని అన్నారు.తెలంగాణ బి ఎస్ పికోఆర్డినేటర్ ,బడంగపేట్ మున్సిపాలిటీ డిప్యూటీ మేయర్ ఇబ్రామ్ శేఖర్ మీడియాతో మాట్లాడుతూ తండ్రి అంబేద్కర్ గురించి మాట్లాడే అర్హత అమిత్ షా కు లేదని అన్నారు. తనకు రాజకీయ భవిష్యత్తు ప్రసాదించిందే బారత రాజ్యాంగం అని గుర్తు చేశారు, దేశంలో అందరూ బాబా సాహెబ్ కు రుణపడి ఉండాలని ఆకాంక్షించారు.

## అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా వైదొలగాలి



**విశ్వంభర, రంగారెడ్డి :** ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ అమిత్ షాను తక్షణమే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని కోరుతూ మంగళవారం కొంగర కలాన్ లోని డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడ నుండి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ గా వెళ్లి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ని కలిసి జిల్లా కాంగ్రెస్ నేతలు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, స్టేట్ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామ్ రెడ్డి , స్టేట్ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఫ్రూట్ మార్కెట్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, , ఎల్ బి నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, కల్వకుర్తి నియోజక వర్గం నుండి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళకు కుట్టు మిషన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**విశ్వంభర, సంగారెడ్డి :** పటాన్ చేరు నిరుపేదలకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని పటాన్ చేరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చేరు డివిజన్ పరిధిలోని అంబేడ్కర్ కాలనీకి చెందిన ఎండి గౌసియా బేగం భర్తను కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. తనకు అండగా నిలవాలని ఎమ్మెల్యే జిఎంఆర్ ను కోరగా.. కుట్టు మిషన్ కొనుగోలు చేసి అందించారు. ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ప్రమోద్ గౌడ్, సత్తయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## మంజూరైన నూతన 108 వాహనాలను ప్రారంభించిన సాగర్ ఎమ్మెల్యే

**విశ్వంభర, హాలియా :** క్యాంప్ కార్యాలయంలో సాగర్ నియోజకవర్గంలోని త్రిపురారం ,పెద్దవూర మండలాలకు 108 వాహనాలు మంజూరైన సందర్భంగా వాటిని స్థానిక శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి మంగళవారం రోజున ప్రారంభించారు. ఈ సంద్భంగా ఎంఎల్ఎ జైవీర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రమాదాలు జరిగిన సమయంలో తక్షణ సహాయం కోసం ఆ ప్రమాద బాధితులను అధునాతన హాస్పిటల్ కి చేర్చి వారి ప్రాణాలను నిలబెట్టడంలో ఈ 108 వాహనాలు కీలకపాత్రను పోషించనున్నాయి. ఇట్టి వాహనాలను మండల ప్రజలు అత్యవసర సేవలకు 108 కి కాల్ చేసి ఉచిత సేవలనుఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ,మాజీ ప్రజా ప్రతినిధులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూం ఇండ్ల పెండింగ్ పనులు పూర్తి చేయాలి

### - ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



విశ్వంభర, కుత్బుల్లాపూర్ : పెట్ బషీరాబాద్ లోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ హౌసింగ్ బోర్డ్, విద్యుత్ శాఖ, జిహెచ్ఎంసితో పాటు పలు విభాగాల అధికారులు మరియు నియోజకవర్గంలోని దుందిగల్, డి. పోచంపల్లి, బహదూర్ పల్లి, బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల లబ్ధిదారులతో మౌలిక వసతుల కల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చి వారు ఆత్మగౌరవంతో బ్రతకాలనే ఆలోచనతో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గారు విశాలవంతమైన గదులతో కూడిన ఇండ్లను నిర్మించి ఇచ్చారన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులకు త్రాగునీటి వసతి, విద్యుత్ సదుపాయం, రోడ్లతోపాటు ఇతర మౌలిక వసతుల పనులను వెంటనే పూర్తి చేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారు సంతోషంగా వారికి కేటాయించిన ఇళ్లలో నివాసం ఉండేటట్లు చూడాలని అధికారులను ఆదేశించారు.

## రోడ్డు కబ్జా, అధికారులు స్పందించండి



**విశ్వంభర, అచ్చంపేట :** కాలనీ 9 వార్డు లోని బాల్ లింగం రైస్ మిల్ వెనకాల ఉన్నటువంటి 33 ఫీట్ల రోడ్డును కొందరు రాజకీయ నాయకులు కబ్జా చేసి అక్రమంగా కట్టడాలు చేస్తున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ మరియు టౌన్ ప్లానర్ దృష్టికి తీసుకువెళ్లినా కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదు తక్షణమే ఉన్నతాధికారులు దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## గద్దర్ వెన్నెలను కలిసిన మాల మహానాడు నాయకులు



**విశ్వంభర, పరిగి :** వికారాబాద్ జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో హైదరాబాదులో మంగళవారం తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి గద్దర్ వెన్నెల ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు సుల్తాన్పూర్ వెంకటయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధనకు అనుకూలంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గురించి అవహేళనగా మాట్లాడడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్ ,తెలంగాణ మాల యువసేన రాష్ట్ర అధ్యక్షులు రాజేందర్, కోళ్ల యాదయ్య, రాములు ,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# కేరళలో న్యూక్లియర్ పవర్‌స్టేషన్ ఏర్పాటు!



**తిరువనంతపురం:** కేరళలో అణువిద్యుత్ కేంద్రం స్థాపించడానికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఈ విషయంపై ఇటీవల రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కె.కృష్ణన్‌కుట్టి, కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో అత్యున్నత స్థాయి చర్చల్లో పాల్గొన్నట్లు తెలిపాయి. తమ రాష్ట్రంలో సమృద్ధిగా ఉన్న థోరియం నిక్షేపాలను సద్వినియోగం చేసుకొని.. వాటినుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను కేరళకు సరఫరా చేయాలని కేంద్ర మంత్రికి సమర్పించిన మెమోలో పేర్కొన్నట్లు వివరించాయి. కేంద్ర ప్రభుత్వం అణు విద్యుత్‌ను మంజూరుచేసే ఆలోచనకు సిద్ధంగా ఉందని.. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం భూమిని సమకూరిస్తే న్యూక్లియర్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు మార్గం సుగమం అవుతుందని మనోహర్ లాల్ ఖట్టర్ సూచించినట్లు పేర్కొన్నాయి.కేరళ విద్యుత్ లోటును ఎదుర్కొంటూ పక్క రాష్ట్రాల నుంచి కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో న్యూక్లియర్ పవర్‌ప్లాంట్ ఏర్పాటు గురించి నిర్ణయం తీసుకోవాలని కేంద్రమంత్రి సూచించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ విషయం చర్చల దశలోనే ఉందని.. దీనికోసం ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. మరోవైపు రాష్ట్రంలో న్యూక్లియర్ పవర్ ప్లాంట్ ఏర్పాటును కేరళ రాష్ట్ర ప్రభుత్వం కోరలేదని, రాష్ట్రంలోని థోరియం నిక్షేపాలను కేంద్ర ప్రభుత్వం ఉపయోగించుకోవాలని మాత్రమే సూచించిందని రాష్ట్ర విద్యుత్ మంత్రిత్వశాఖ వర్గాలు పేర్కొనడం గమనార్హం.ఈ సమావేశం గురించి మంత్రి కె.కృష్ణన్‌కుట్టి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కీలకమైన మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వాన్ని ఆర్థికసాయం కోరామని తెలిపారు. "ప్రభుత్వ అంచనాల ప్రకారం 2030 నాటికి కేరళకు దాదాపు 10,000 మెగావాట్ల విద్యుత్ అవసరమవుతుంది. స్థానికంగా ఇంత పెద్ద మొత్తంలో ఉత్పత్తి చేయడం జరగని పని. కాబట్టి కేంద్రం లేదా ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 4,260 మెగావాట్ల సరఫరాను మాత్రమే నిల్వ చేసే సదుపాయాలు ఉన్నాయి. మరింత విద్యుత్ కొనుగోలు చేయడానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు మనకు లేవు. అందువల్ల కేంద్రప్రభుత్వం నుంచి ఆర్థికసాయం కోరాము" అని వెల్లడించారు.అంతేకాకుండా బార్హ్ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ నుంచి 177 మెగావాట్ల విద్యుత్ సరఫరా కాంట్రాక్టు మార్చి వరకే ఉందని.. దానిని జూన్ వరకు పొడిగించాలని కేంద్రాన్ని అభ్యర్థించామన్నారు. సరఫరాను 177 మెగావాట్ల నుంచి 400 మెగావాట్లకు పెంచాలని కోరగా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## విజయవంతంగా వందే భారత్ స్లీపర్ ట్రయల్ రన్..



**గ్వాలియర్:** ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న వందే భారత్ స్లీపర్ రైలు పటాలెక్కింది. అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ప్యాసింజర్ ట్రెయిన్‌ను విజయవంతంగా పరీక్షించారు. మధ్యప్రదేశ్‌లోని కజురహో–ఉత్తరప్రదేశ్‌లోని మహోబా రైల్వే స్టేషన్ల మధ్య రెండు రోజులపాటు ట్రయల్‌రన్ నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం చైన్నై ఐసీఎఫ్ నుంచి కజురహో చేరిన వందేభారత్ స్లీపర్ రైలు.. శనివారం అక్కడి నుంచి మహోబాకు చేరుకున్నది. మరుసటి రోజు కజురహో నుంచి తిరిగి మహోబాకు వచ్చిం ది.ఎస్ఆర్‌డీవో ఆధ్వర్యంలో జరిగిన ఈ ట్రయల్ రన్‌లో రైల్వే టెక్నికల్ టీమ్ తోపాటు, ఐసీఎఫ్ అధికారులు కూడా పాల్గొన్నారు. ఈసందర్భంగా కజురహోకు వెళుతున్న సమయంలో గంటకు 115 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లిన రైలు.. తిరుగు ప్రయాణంలో 130 కి.మీ. వేగంతో నడిచింది. ఈ సందర్భంగా అధికారులు సాంకేతిక అంశాలను పరిశీలించారు. అయితే వందేభారత్ రైలును గంటకు 160 నుంచి 200 కి.మీ. స్పీడ్‌తో వెళ్లేలా తయారుచేశారు. కాగా ఈ రైలు వచ్చే ఏడాది అందుబాటులోకి తీసుకురావాలని ఇండియన్ రైల్వే భావిస్తున్నది. దీనికోసం పది రైళ్లను సిద్ధం చేస్తున్నది. వందే భారత్ స్లీపర్ రైలుకు చాలానే ప్రత్యేకలున్నాయి. విమానం తరహాలో ప్రయాణికులు ఈ రైలులో సౌకర్యాలుంటాయి. ఈ రైలు ముందు విలాసవంతమైన హోటల్స్ సైతం దిగదుడుపేనని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లనున్నది. వందే భారత్ స్లీపర్ రైలులో ఒకేసారి 823 మంది ప్రయాణికులు ప్రయాణించేందుకు అవకాశం ఉంటుంది. ఇందులో ఒక ఫస్ట్ ఏసీ కోచ్, నాలుగు సెకండ్ ఏసీ, 11 థర్డ్ ఏసీ కోచ్‌లు ఉంటాయి.

### గంటకు 160 కిలోమీటర్ల వేగంతో..

ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. దాంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనున్నది. రైలులో ఫైర్ సేఫ్టీతో పాటు ప్రతి బెర్త్ వద్ద అత్యవసర స్టాప్ బటన్స్ సైతం ఉంటాయి. ప్రయాణికులు సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు బెర్తులను మెరుగైన కుషన్‌తో ఏర్పాటు చేశారు. అప్పర్ బెర్తులు ఎక్కేలా మెట్లు ఏర్పాటు చేశారు. దాంతో ప్రయాణికులకు సరికొత్త అనుభవాన్ని అందించనున్నాయి. అలాగే, రైలులో అత్యాధునిక సేవలుఅందించనున్నారు. బయో వాక్యూమ్ టాయిలెట్లు, టచ్ ఫ్రీ ఫిట్టింగ్‌లు, షవర్ క్యూబికల్స్, ఆటోమేటిక్ డోర్లు, జీపీఎస్ ఆధారిత డిస్‌ప్లేలు, ఛార్జింగ్ సాకెట్లు వంటి సౌకర్యాలుఈ మరింతఆకర్షణీయంగా ఏర్పాటు చేస్తున్నది. రైలులో ఆటోమేటెడ్ డోర్లు ఏర్పాటు చేశారు. టాయిలెట్‌లో ఎలాంటి బయటన్ నొక్కకుండానే నీళ్లు వస్తాయి. ఒక కోచ్ నుంచి మరో కోచ్‌లోకి వెళ్లేందుకు ఆటో మేటిక్ డోర్లు ఏర్పాటు చేశారు. ప్రతి కోచ్‌లో ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ యూనిట్ సైతం ఉంటుంది.

### ప్రతి కోచ్‌లో సీసీ కెమెరాలు..

ప్రతి కోచ్‌లోనూ సీసీ కెమెరాలు ఉంటాయి. చార్జింగ్ పెట్టుకునేందుకు ప్రతి బెర్త్ వద్ద సాకెట్ ఉంటుంది. అలాగే, బెర్త్ వద్ద చిన్న లైట్ సైతం ఉంటుంది. దాంతో ఎవరైనా బుక్‌లు, పేపర్ చదువుకునేందుకు అవకాశం ఉంటుంది. సేఫ్టీ 'కవచ్' సిస్టమ్, బ్లాస్ట్ ప్రూఫ్ బ్యాటరీ, 3 గంటల ఎమర్జెన్సీ బ్యాకప్ ప్రయాణికుల భద్రతను నిర్ధారిస్తాయని రైల్వేశాఖ పేర్కొంది. అయితే, వందే భారత్ తొలి రైలు ట్రయల్ రన్ మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో జరుగనున్నది తెలుస్తున్నది. రైల్వే డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ పర్యవేక్షణలో ట్రయల్ జరుగనున్నది. రైలు స్థిరత్వం, వైబ్రేషన్, డైనమిక్ పనితీరును ట్రయల్స్‌లో అంచనా వేయనున్నారు.

## హఠాత్తుగా ఆర్మీ జనరల్‌ను మార్చేసిన జిన్‌పింగ్..!



**బీజింగ్:** ప్రపంచలోనే అతిపెద్దదైన చైనా పదాతి దళానికి అధిపతిని జిన్‌పింగ్ సర్కారు హఠాత్తుగా మార్చేసింది. కొత్త పొలిటికల్ కమిషనర్‌గా జనరల్ చెన్ హుయ్‌కు ఆ బాధ్యతలు అప్పగించింది. దీంతో జిన్‌పింగ్ సైన్యం పట్టును పెంచుకొనేందుకు మరో అడుగు ముందుకేసినట్లైంది. ప్రస్తుతం ఆ పదవిలో ఉన్న క్విన్ షుటాంగ్ స్థానాన్ని ఆయన భర్తీ చేయనున్నారు. ఈవిషయాన్ని షినోవా న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. ఈ మార్పునకు గల కారణాన్ని తెలియజేయలేదు. అంతేకాదు.. క్విన్‌కు ఎక్కడ పోస్టింగ్ ఇచ్చారో వెల్లడించలేదు. వాస్తవానికి చెన్ గతంలో ఏరోస్పేస్ ఫోర్స్ బాధ్యతలను దాదాపు ఏడాదిగా చూస్తున్నారు. ఆయనకు పదాతిదళంలో ఏమాత్రం అనుభవం లేదు. కానీ, జిన్‌పింగ్‌కు విశ్వాసపాత్రుడనే ఆ పదవిని అప్పగించినట్లు భావిస్తున్నారు. ప్రస్తుతం బాధ్యతల నుంచి తొలగించిన క్విన్‌ను, ఆయనతో కలిసి పదాతిదళంలో పనిచేస్తున్న లీక్వియావోమింగ్‌ను కూడా చెన్ బాధ్యతల స్వీకరణోత్సవానికి ఆహ్వానించకపోవడం గమనార్హం. సంప్రదాయానికి విరుద్ధంగా జరుగుతున్న ఈ పరిణామాలపై చైనా రక్షణ మంత్రిత్వశాఖ స్పందించలేదు. ఇటీవలకాలంలో చైనా సైన్యం తీవ్ర అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటోంది. గతంలో ఇద్దరు రక్షణమంత్రులు, రాకెట్ ఫోర్స్‌కు చెందిన పలువురు అధికారులను పదవుల నుంచి తొలగించారు. దేశంలోనే అత్యున్నత సైనిక విభాగమైన ది సెంట్రల్ మిలిటరీ కమిషన్‌లోని మియాఒహ్‌పై తీవ్ర ఆరోపణలు వచ్చాయి.గతేడాది రక్షణశాఖ మంత్రి లీ షాంగ్ఫు ఆచూకీ గల్లంతైంది. బీజింగ్‌లో జరిగిన చైనా–ఆఫ్రికా సదస్సులో మాట్లాడిన తర్వాత ఆయన ఏ బహిరంగ కార్యక్రమంలోనూ కనిపించలేదు. ఆయనతోపాటు జనరల్ వే పంగ్హా కూడా అదృశ్యం అయ్యారు. కొన్ని నెలల తర్వాత అవినీతి ఆరోపణలపై వారిపై వేటు వేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది.ఈ ఏడాది కూడా రక్షణ మంత్రి డాంగ్ జున్‌ను ప్రశ్నించారు. ఇప్పటవరకు దాదాపు 9 మంది జనరల్స్, కొందరు రక్షణరంగ ఎగ్జిక్యూటివ్‌లను నేషనల్ లెజిస్లేటివ్ బాడీ నుంచి తొలగించారని అంతర్జాతీయ కథనాలు పేర్కొన్నాయి. చైనాలో మావో తర్వాత శక్తిమంతమైన నేతగా జిన్‌పింగ్ ఎదిగారు. ఆయన సైన్యంపై పట్టు బిగించే క్రమంలో చాలా కుంభకోణాలు వెలుగులోకి వస్తున్నాయి.

## చండీగఢ్ కార్పొరేషన్ మీటింగ్‌లో రసాభాస.. కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్‌ల కొట్లాట



**చండీగఢ్:**చండీగడ మున్సిపల్ కార్పొరేషన్ మీటింగ్ రసాభాసగా మారింది. కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు కొట్లాడుకున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల రాజ్యసభలో బీఆర్ అంబేద్కర్‌ను కించపర్చేలా వ్యాఖ్యలు చేయడాన్ని కాంగ్రెస్, ఆప్ కౌన్సిలర్‌లు తప్పుపట్టారు. ఈ మేరకు అమిత్ షాకు వ్యతిరేకంగా కార్పోరేషన్‌లో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టి, దానికి ఆమోదముద్ర వేయించుకున్నారు.అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలని కూడా ఆ తీర్మానంలో డిమాండ్ చేశారు. దాంతో ఈ తీర్మానంపై ఓటింగ్‌కు పోల్ ఆఫీసర్‌గా వ్యవహరించిన అనిల్ మాషీ కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. రాహుల్‌గాంధీపై ఉన్న ఇండియా హెరాల్డ్ కేసును ప్రస్తావించారు. అది కార్పోరేషన్‌లో కాంగ్రెస్, బీజేపీల మధ్య గొడవకు దారితీసింది. ఇరు పార్టీల సభ్యులు బాహాబాహీకి దిగారు. కాంగ్రెస్ హయాంలోనే అంబేద్కర్‌కు అవమానం జరిగిందని, భారత ప్రధాని నెహ్రూ హయాంలోనే అంబేద్కర్‌ను అవమానించారని బీజేపీ కౌన్సిలర్‌లు ఆరోపించారు. దాంతో కాంగ్రెస్ కౌన్సిలర్‌లు బీజేపీపై మండిపడ్డారు. రెండు పార్టీల సభ్యులు ఒకరిపై ఒకరు బాహాబాహీగా దిగడంతో గందరగోళం నెలకొంది. ఈ గందరగోళానికి సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు.


## రామేశ్వరం తీరంలో రహస్య కెమెరా కలకలం

### దుస్తులు మార్చుకోవడానికి వెళ్లి గుర్తించిన మహిళ



**చెన్నై:** తమిళనాడులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన రామేశ్వరంలో ఓ భక్తురాలికి చేదు అనుభవం ఎదురైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పుదుకోట్టైకి చెందిన మహిళ కుటుంబసమేతంగా సోమవారం రామేశ్వరం దేవాలయానికి వెళ్లారు. ఆలయ ఆచారాల్లో భాగంగా అగ్నితీర్థం వద్ద సముద్రస్నానం చేసి.. దుస్తులు మార్చుకోవడానికి ఓ ప్రైవేటు సంస్థ ఏర్పాటుచేసిన గదిలోకి వెళ్లారు. అయితే అందులో రహస్యంగా దాచిఉంచిన కెమెరాలను ఆమె గుర్తించి కుటుంబసభ్యులకు, ఆలయ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.కెమెరాలను స్వాధీనం చేసుకొని.. బూత్ నిర్వాహకుడు రాజేష్‌ను అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. తదుపరి విచారణలో సమీపంలోని టీ స్టాల్‌లో పనిచేస్తున్న మీరా మొయిదీన్ అనే వ్యక్తి కూడా రాజేష్‌కి సహకరించినట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ ఘటనపై విచారణ జరిపి నిందితులపై తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఆలయ పరిసరాలలో ఇటువంటి చర్యలు జరగడం బాధాకరమని.. మరోసారి ఇలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

## కేన్-బెట్వా నదీ అనుసంధానం ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన



ఛాతర్‌పూర్: కేన్–బెట్వా నదీ అనుసంధానం జాతీయ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి నూరవ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. జాతీయ ప్రణాళికలో భాగంగా దేశంలో తొలిసారి నదీ అనుసంధానం ప్రాజెక్టు కార్యం రూపం దాల్చింది. మధ్యప్రదేశ్‌లోని ఛాతర్‌పూర్‌లో దౌదెన్ డ్యామ్‌ను నిర్మిస్తున్నారు. కేన్ నదిలో ప్రవహించే అదనపు నీటిని.. ఉత్తరప్రదేశ్‌లోని బెట్వా నదికి తరలిస్తారు. 2021లోనే ఈ ప్రాజెక్టుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం దక్కింది. కేబీఎల్పీ ప్రాజెక్టు కోసం సుమారు 44,605 కోట్లు ఖర్చు చేయనున్నారు. రాజకీయ, పర్యావరణ కారణాల వల్ల ప్రాజెక్టు ఆలస్యం అయ్యింది.నదీ అనుసంధానం ద్వారా యూపీలోని బేట్వా నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న బుందేల?ండ్‌లో పంటల సాగును పెంచనున్నారు. సుమారు 77 మీటర్ల ఎత్తు, రెండు కిలోమీటర్ల వెడల్పుతో కేన్–బెట్వా ప్రాజెక్టు కోసం డ్యామ్‌ను నిర్మిస్తున్నారు.పన్నా టైగర్ రిజర్వ్ ఫారెస్టులో ఈ ప్రాజెక్టును కడుతున్నారు. దౌధాన్ డ్యామ్‌తో పాటు సుమారు 230 కిలోమీటర్ల కెనాల్ కూడా నిర్మించనున్నారు.

## మనాలీని కమ్మేసిన మంచు.. చిక్కుకుపోయిన 1000 వాహనాలు



**శిమ్లా:** చలి తీవ్రతతో ఉత్తర భారతం గజగజా వణుకుతోంది. హిమాచల్‌ప్రదేశ్‌లోని ప్రముఖ పర్యటక ప్రాంతమైన మనాలీపై మంచు దుప్పటి కప్పేసింది. హిమపాతం భారీగా ఉండటంతో పర్యటకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోహ్‌తంగ్‌లోని సొలాంగ్, అటల్ టన్నెల్‌ల మధ్య సోమవారం రాత్రి తర్వాత దాదాపు 1000కి పైగా వాహనాలు చిక్కుకుపోయాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు.గత కొన్ని రోజులుగా మంచు కురుస్తుండటంతో మనాలీకి పర్యటకులు పోటెత్తారు. అయితే, నిన్న సాయంత్రం నుంచి వాతావరణం అనుకూలించలేదు. మంచు దట్టంగా కురుస్తుండటంతో ఎదురుగా ఉన్న వాహనాలు కన్పించని పరిస్థితి నెలకొంది. దీంతో వాహనాలు ముందుకుకదల్లేక భారీగా ట్రాఫిక్‌జామ్ నెలకొంది.రంగంలోకి దిగిన పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు700 మంది పర్యటకులనుసురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రస్తుతం అటల్ టన్నెల్ మార్గంలో వాహనాల రాకపోకలు నెమ్మదిగా సాగుతున్నట్లు అధికారులు తెలిపారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.అటు రాజధాని శిమ్లాలోనూ మంచు కురుస్తోంది. హిమపాతం కారణంగా రాష్ట్రంలోని పలు రోడ్లను అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. క్రిస్మస్, నూతన సంవత్సరం నేపథ్యంలో ఏటా డిసెంబరు చివరి వారంలో మనాలీకి పర్యటకుల రద్దీ విపరీతంగా ఉంటుంది. గత కొద్ది రోజులుగా వేల సంఖ్యలో వాహనాలు ఈ ప్రాంతానికి వచ్చాయని అధికారులు తెలిపారు.

## ధరలు పెరుగుతుంటే.. ప్రభుత్వం కుంభకర్ణుడిలా నిద్రపోతోంది: రాహుల్



**ఢిల్లీ:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పెరుగుతున్న ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం కుంభకర్ణుడిలా నిద్ర పోతోందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. 'కొన్ని రోజుల క్రితం స్థానిక కూరగాయల మార్కెట్‌కు వెళ్లాను. అక్కడ సామాన్యులను కలిసి మాట్లాడాను. పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న చిన్న విషయాలకు వారు రాజీ పడాల్సి వస్తుంది. గతంలో రూ.40 ఉండే కిలో వెల్లుల్లి ధర ప్రస్తుతం రూ.400 పలుకుతోంది. ఇలా ధరలు పెరిగిపోతుంటే.. ప్రజలు ఇంక పొదుపు ఏం చేయగలుగుతారు. ద్రవ్యోల్బణం పెరగడంతో సామాన్యుడి వంట గది బడ్జెట్ వారి చేయి దాటిపోతోంది. కేంద్ర ప్రభుత్వం ధరలను నియంత్రించకుండా.. కుంభకర్ణుడిలా నిద్రపోతోంది' అని విమర్శించారు. రాహుల్ గాంధీ ఇటీవల గిరినగర్‌లోని కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు. అక్కడ సామాన్యులతో ధరల పెరుగుదలపై చర్చించారు. అంతేకాకుండా దానివల్ల వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ధరలు పెరగడంతో ఆహారపు అలవాట్లను మార్చుకోవాల్సి వస్తుందని ఈసదర్భంగా కొందరు మహిళలు రాహుల్‌కు తెలిపారు. దీనికి సంబంధించిన వీడియోను ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

## ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఛైర్మన్ ఎంపిక లోపభూయిష్టం



**ఢిల్లీ:** జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సీ)ఛైర్‌పర్సన్‌గా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి.రామసుబ్రమణియన్ నియమితులైన సంగతి తెలిసిందే. అయితే ఛైర్మన్ ఎంపికలో సరైన విధానాన్ని పాటించలేదని కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తంచేసింది. ఈ ఎంపిక ప్రక్రియ ప్రాథమిక స్థాయిలోనే లోపభూయిష్టంగా సాగిందని తన అసమ్మతి తెలియజేస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది."ఈతరహా అంశాల్లో పరస్పర సంప్రదింపులు, ఏకాభిప్రాయ సాధన వంటి సంప్రదాయాన్ని విస్మరించారు. సమావేశంలో లేవనెత్తిన చట్టబద్ధమైన ఆందోళనలను పక్కనపెట్టి, పేర్లను ఖరారు చేయడానికి సంఖ్యాపరమైన మెజార్టీపై ఆధారపడ్డారు" అని ఆరోపించింది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఛైర్‌పర్సన్‌గా పనిచేసిన జస్టిస్ అరుణ్‌కుమార్ మిశ్రా ఈ ఏడాది జూన్ 1న పదవీ విరమణ చేయగా, సభ్యురాలు విజయభారతీ సయానీ ప్రస్తుతం యాక్టింగ్ ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. కొత్త ఛైర్‌పర్సన్ ఎంపికపై డిసెంబర్ 18న ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన అత్యున్నత స్థాయి సమావేశం జరిగింది. జస్టిస్ రామసుబ్రమణియన్‌ను నియమిస్తూ సోమవారం నిర్ణయం వెలువడింది. సభ్యులుగా ప్రియాంక్ కనూంగో, జస్టిస్ బిద్యుత్‌రంజన్ షడంగిలను నియమించారు.

## తుర్కియే ఆయుధ కర్మాగారంలో భారీ పేలుడు.. 12 మంది మృతి



**తుర్కియే:** తుర్కియేలోని ఆయుధ తయారీ కేంద్రంలో మంగళవారం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా.. ముగ్గురు గాయపడినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ప్రమాదం జరిగిన ఫ్యాక్టరీ బల్కిసెర్ ప్రావిన్స్‌లోని కవక్లి అనే పట్టణ శివార్లలో ఉంది. దీనిలో మందుగుండు, ఫ్లేయర్స్, ఇతర ఆయుధాలను తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తారు.తుర్కియే కాలమానం ప్రకారం ఉదయం 8.25 నిమిషాలకు జరిగిన ఈ పేలుడు దెబ్బకు భారీ అగ్నిగోళం గాల్లోకి ఎగసింది. జెఎస్ఆర్ ఎక్స్‌ప్లోజీవ్స్ ఫ్యాక్టరీలోని ప్రధాన భవనం పూర్తిగా కుప్పకూలిపోయింది. చుట్టుపక్కల భవనాలు కూడా దెబ్బతిన్నాయి. దీనిని క్యాప్సుల్ ప్రొడెక్షన్ విభాగంగా పేర్కొంటున్నారు. దీనిపై దర్యాప్తు చేపట్టినట్లు ఆ దేశ ఇంటీరియర్ మంత్రి వెల్లడించించారు. ఇప్పుడే ప్రమాదానికి గల కారణాలను వెంటనే చెప్పలేమన్నారు. పేలుడు జరిగిన వెంటనే భారీగా అగ్నిమాపక సిబ్బంది.. అంబులెన్స్‌లు అక్కడికి చేరుకొన్నాయి. ప్రమాదం జరిగిన వేళ ఫ్యాక్టరీలో ఎంతమంది ఉన్నారో తెలుసుకునేందుకు అధికారులు యత్నిస్తున్నారు.

## ఇంజిన్ రూమ్‌లో పేలుడు.. నడి సముద్రంలో మునిగిన రష్యా నౌక



**మాస్కో:** రష్యాకు చెందిన ఓ కార్గో నౌక మధ్యధరా సముద్రంలో మునిగిపోయింది. ఇంజిన్ రూమ్‌లో పేలుడు సంభవించడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని ఆ దేశ విదేశాంగ శాఖ ధ్రువీకరించింది. నౌకలో ఉన్న 16 మంది సిబ్బందిలో 14 మందిని రక్షించామని, ఇద్దరు గల్లంతయ్యారని అధికారులు తెలిపారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ఈ ఘటన చర్చనీయాంశమైంది.ఈ కార్గోషిప్ డిసెంబర్ 11న రష్యాలోని సెయింట్ పీటర్‌బర్గ్స్ నుంచి బయల్దేరింది. సోమవారం చివరిగా దానినుంచి సిగ్నల్ అందింది. వ్లాదివొస్తోక్ పోర్ట్‌లో అమర్చడం కోసం అందులో కొన్ని పరికరాలను తరలిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ కంటైనర్లను ఖాళీ చేసుకుని నౌకను సిరియా పంపాలని రష్యా భావించినట్లు కొన్ని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.తిరుగుబాటుదారుల నియంత్రణలో ఉన్న సిరియాలో ప్రస్తుతం కల్లోల పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆ దేశంలో ఉన్న తమ ఆయుధ సామగ్రిని స్వదేశానికి తీసుకొచ్చుకునేందుకు మాస్కో ఈ నౌకను పంపించాలని భావించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈలోగా ప్రమాదం జరిగి నౌక మునిగిపోవడం గమనార్హం.

# విజయవాడ కోర్టుకు హాజరైన ఏపీ, తెలంగాణ నేతలు



**విశ్వంభర, విజయవాడ:** ఉమ్మడి రాష్ట్రంలో ఓబులాపురం గనుల్లో 2007 జులై 21న అక్రమ మైనింగ్ పరిశీలనకు వెళ్లిన వారిపై నమోదైన కేసుకు సంబంధించిన విచారణను విజయవాడలోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు వచ్చే ఏడాది జనవరి 8వ తేదీకి వాయిదా వేసింది. 21 మందిపై కేసు నమోదు చేయగా.. అందులో ముగ్గురు కేసు విచారణ దశలో ఉండగానే మృతి చెందారు. మిగిలిన అందరూ మంగళవారం విచారణకు హాజరు కావా ల్సిందేనని గత విచారణ సమయంలో న్యాయాధికారి ఆదేశించారు. దీంతో అభియోగాలు నమోదైన ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు, మాజీ మంత్రులు నాగం జనార్ధన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయకర్‌రావు, దేవినేని ఉమామహేశ్వరరావు, నిమ్మకాయల చినరాజప్ప, పడాల అరుణ, అమర్‌నాథ్ రెడ్డి, వేం నరేందర్‌రెడ్డి, చిన్నం బాబురమేష్, కోళ్ల లలితకుమారి, బొమ్మడి నారాయణ రావు, మసాల పద్మజ, పూల నాగరాజు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, గురుమూర్తి, మెట్టు గోవిందరెడ్డి, యలమంచిలి బాబూ రాజేంద్రప్రసాద్ ఇవాళ ప్రత్యేక కోర్టు న్యాయాధికారి ముందు హాజరయ్యారు. 2007 జులై 21న అనంతపురం జిల్లా డి.హీరేహాళ్ మండలంలోని ఓబులాపురం ఇనుప గనుల పరిశీలనకు అప్పటి తెలుగుదేశం నేతలు ఓ బృందంగా వెళ్లినప్పుడు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు పేర్కొన్న అంశాలపై అభియోగాలు ఎదుర్కొంటున్న నేతల నుంచి 313 స్టేట్‌మెంట్‌ను న్యాయాధికారి రికార్డు చేశారు. తమపై తప్పుడు కేసు బనాయించారని, ఎఫ్ఐఆర్‌లో పొందుపరిచిన విధంగా తాము ఎక్కడా ఎలాంటి నేరానికి పాల్పడలేదని న్యాయాధికారి ప్రశ్నలకు వివరణ ఇచ్చారు. న్యాయస్థానంపై విశ్వాసం ఉందని, కచ్చితంగా న్యాయం గెలుస్తుందని విచారణ అనంతరం అభియోగాలు ఎదుర్కొంటున్న నేతలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీలో బలమైన నేతల్లో ఒకరైన నాగం జనార్ధన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు తదితరులు కోర్టు కేసులో భాగంగా రాష్ట్ర విభజన అనంతరం విజయవాడ రావడం, పాత మిత్రులను కలుసుకున్న తరుణంలో ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకుని తాజా పరిణామాలపై చర్చించుకున్నారు.

## అమరావతికి రూ.11వేల కోట్ల హడ్కో రుణం.. సీఎండీతో చర్చించిన మంత్రి నారాయణ



దిల్లీ: దేశ రాజధాని దిల్లీలో ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ పర్యటన కొనసాగుతోంది. హడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష్ఠ, జిందాల్ సా ఛైర్మన్ పృధ్వీరాజ్ జిందాల్‌తో నారాయణ సమావేశమయ్యారు. రాజధాని అమరావతికి రుణ సమీకరణ ప్రక్రియపై హడ్కో ఛైర్మన్‌తో నారాయణ చర్చించారు. రాజధాని నిర్మాణానికి రూ.11వేల కోట్ల రుణం ఇచ్చేందుకు ఇప్పటికే హడ్కో అంగీకారం తెలిపిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుపై పృధ్వీరాజ్ జిందాల్‌తో నారాయణ చర్చించారు. ఇప్పటికే గుంటూరు, విశాఖలో 2 ప్లాంట్ల ఏర్పాటుకు జిందాల్ ఆమోదం తెలిపారు. వీటికి అదనంగా రాష్ట్రంలో మరిన్ని ప్లాంట్ల ఏర్పాటుపై జిందాల్‌తో నారాయణ చర్చలు జరిపారు.

## పులి పంజలా కొట్టగలిగే శక్తి మాలో ఉంది..



**విశ్వంభర, అమరావతి :** వైసీపీ కీలక నేత ఏపీ కూటమి ప్రభుత్వానికి ఘాట్‌గా హెచ్చరించారు. హత్యకేసులోగుంటూరు జైలులో ఉన్న మాజీ ఎంపి నందిగాం సురేష్‌ను వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్‌సజ్జల రామకృష్ణారెడ్డి , మాజీ మంత్రి అంబటి రాంబాబు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. మాజీ ఎంపీ సురేష్‌పై ఆధారాలు లేకుండా కేసులు పెట్టి జైలులో ఉంచారని తెలిపారు. వైసీపీ హయాంలో చట్టం తన పని చేసుకుని వెళ్లిందని పేర్కొన్నారు. చట్టంలో ఉన్న లొసుగులను ఉపయోగించి వైసీపీ నాయకులను అక్రమంగా జైల్లో పెడుతున్నారని విమర్శించారు. సీఎం కొడుకే ఫోన్ చేసి సురేష్‌ను ఎలా ఉంచాలనేది పోలీసు అధికారులకు ఆదేశిస్తున్నారని ఆరోపించారు. గుంట నక్కల్లా వ్యవహరించడం వైసీపీకి తెలియదని, ముక్కుసూటి తనమే తమకు తెలుసని అన్నారు. నాలుగేళ్లలో తాము అధికారంలోకి వస్తే మా కార్యకర్తలు చెప్పినా కూడా వినే పరిస్థితి ఉండదని, మీ కంటే బలంగా పులి పంజలా కొట్టగలిగే శక్తి వైసీపీకి ఉందని స్పష్టం చేశారు. వేధించడం అంటే ఎలా ఉండాలో వైసీపీకి నేర్పుతుందని వ్యాఖ్యనించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా టీడీపీ సిస్టమ్‌ను మేనేజ్ చేసుకుంటూ వచ్చిందని, అధికారంలోకి వచ్చిన తరువాత మరింత మేనేజ్ చేసుకుంటున్నారని విమర్శించారు. అధికారం ఇచ్చింది ప్రజల శ్రేయస్సు కోసమని ప్రతిపక్షాలపై కక్ష తీర్చుకోవడానికి కాదని అన్నారు. చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలు ఎల్లకాలం చెల్లవని సజ్జల పేర్కొన్నారు.

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన కారు.. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి దుర్మరణం



**విశ్వంభర, కంచిలి:** శ్రీకాకుళం జిల్లాలో రోడ్డు ప్రమా దం జరిగింది. కంచిలి మండలం జక్కర సమీపంలో విద్యుత్ స్తంభాన్ని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. ఒకరు ఘటనాస్థలంలోనే మృతిచెందగా.. సోం పేట ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ఇద్దరు చనిపోయారు. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. మొక్కు తీర్చుకు నేందుకువెళ్తుండగా ఈ ప్రమాదం జరగడం తో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. వివరాల్లోకి వెళితే.. విశాఖపట్నం లోని సీతమ్మధారకు చెందిన ముత్తా వెంకట రంగ రాజేశ్ కుటుంబం ఒడిశా లోని జాజిపూర్‌లో ఆలయానికి మంగళ వారం తెల్లవారుజామున 5 గంటలకు బయల్దేరింది. భార్య లావణ్య, కుమార్తె నేహా గుప్తాతో పాటు తెలంగాణలోని భద్రాచలం ప్రాంతానికి చెందిన తోడల్లుడు కదిరిశెట్టి సోమేశ్వరరావు కుటుంబంతో కలిసి రాజేశ్ కారులో వెళ్లారు. ఉదయం 9 గంటల సమ యంలో కంచిలి మండలం జక్కర సమీపం లో విద్యుత్ స్తంభాన్ని వారి వాహనం ఢీకొట్టింది. దీంతో లావణ్య (43), నేహా గుప్తా (18), సోమేశ్వరరావు (49) చనిపోయారు. వెంకట రంగరాజేశ్‌తో పాటు సోమేశ్వరరావు భార్య రాధిక, తల్లి సుబ్బలక్ష్మికి గాయాలయ్యాయి. క్షతగాత్రు లకు సోంపేట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందించారు. వీరిలో రాధిక పరిస్థితి విషమంగా ఉండటంతో శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కుమార్తె నేహా గుప్తాకు ఐఐటీలో సీటు వచ్చిన సందర్భంగా మొక్కు తీర్చుకునేందుకు వెంకట రంగరాజేశ్ కుటుంబం వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కంచిలి పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీ లించారు. కారు అతివేగంతో వెళ్లడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధరించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అంబేడ్కర్‌ను అవమానించింది కాంగ్రెస్సే: పురందేశ్వరి



**విశ్వంభర, రాజమహేంద్రవరం:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను తీవ్రంగా అవమానించిన పార్టీ కాంగ్రెస్సేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి విమర్శించారు. రెండు సార్లు ఎన్నికల్లో ఓడించి పార్లమెంట్‌లో అడుగు పెట్టకుండా ఆయన్ను మానసిక క్షోభకు గురిచేశారన్నారు. రాజమహేంద్రవరంలో మీడియాతో పురందేశ్వరి మాట్లాడారు. వాజ్‌పేయీ ప్రధానిగా ఉన్న సమయంలో అంబేడ్కర్‌కు భారతరత్న పురస్కారం ప్రకటించామని గుర్తుచేశారు. అంబేడ్కర్, రాజ్యాంగాన్ని గౌరవించింది భాజపా అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రంలో 25 లక్షలకు పైగా బీజేపీ సభ్యత్వాలు నమోదవుతున్నాయని చెప్పారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో పూర్తి విచారణ జరగాల్సి ఉందని.. అక్కడ మరింత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని పురందేశ్వరి అభిప్రాయపడ్డారు.

## గొప్ప దేశభక్తులలో వాజ్‌పేయి ఒకరు : పవన్‌కల్యాణ్



**విశ్వంభర, అమరావతి :** రాజనీతిజ్ఞుడు, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి గొప్ప దేశ భక్తులలో ఒకరని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా పవన్‌కల్యాణ్ జనసేన తరుపున మంగళవారం ట్విటర్ వేదిక ద్వారా నివాళి అర్పించారు. మాతృభూమి స్వేచ్ఛ కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని అభివర్ణించారు. అటల్‌జీ అసాధారణ మాటతీరు ప్రత్యర్థుల వెన్నులో వణుకు పుట్టించే సామర్థ్యం గల గొప్ప రాజనీతిజ్ఞుడని పేర్కొన్నారు. అతని పదాలు, పద్యాలు లక్షలాది మంది హృదయాలను తాకాయని, చాలా మందికి స్ఫూర్తినిచ్చాయని అన్నారు. పార్లమెంట్‌లో ఆయన విలక్షణమైన మాటలు తనకు వ్యక్తిగతంగా మార్గనిర్దేశం చేశాయని పేర్కొన్నారు. దేశాన్ని ఐక్యత వైపు పరుగులు పెట్టించారని వెల్లడించారు. వాజ్‌పేయి నాయకత్వం భారతదేశ పరిస్థితులను మార్చివేశాయని స్వర్ణ చతుర్భుజం నుంచి, పోఖ్రాన్ అణు పరీక్షల వరకు, సర్వశిక్షా అభియాన్ నుంచి అందరికీ విద్యను అందించే అన్నపూర్ణ అన్న యోజన వరకు అహర్నిశలు ప్రజల కోసం శ్రమించారని తెలిపారు. అటల్‌జీ జీవితం ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. వాజ్‌పేయి అమర పదాలలో 'ఛోటే మన్ సే కోయ్ బడా నహీం హోతా, టూటే మన్ సే కోయ్ ఖడా' అనే పదం చిరకాలంగా నిలిచిపోతుందన్నారు.

## కేంద్రంలో వైసీపీ పాత్ర తటస్థమే : విజయసాయి రెడ్డి



**విశ్వంభర, అమరావతి :** కేంద్రంలో ప్రస్తుతం వైసీపీ వైఖరి తటస్థంగా ఉందని వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఇండియా కూటమికి గాని, ఎన్డీయే కూటమికి సమాంతర దూరంలో ఉన్నామని వెల్లడించారు. ఈనెల 27న ఏపీ లో విద్యుత్ చార్జీల పెంపుదలను నిరసిస్తూ తలపెట్టిన పోరుబాట పోస్టర్‌ను మంగళవారం విశాఖలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. తాము మొదటి నుంచి న్యూట్రల్‌గానే ఉన్నామని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని అన్నారు. జమిలి ఎన్నికలు వస్తాయని వైసీపీ ముందునుంచే చెబుతుందని అన్నారు. గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిన కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 15 వేల కోట్లకు పైగా విద్యుత్ ఛార్జీలు పెంచిందని ఆరోపించారు. వచ్చే నెల నుంచి రూపాయిన్నర వరకు యూనిట్‌పై భారం పడుతుందని అన్నారు. నాణ్యమైన విద్యుత్ , విద్య, వైద్యాన్ని అందిస్తామని చెప్పి నాణ్యమైన మద్యాన్ని అందజేస్తుందని విమర్శించారు.

## అన్న ప్రసాదం ట్రస్టుకు రూ. కోటి విరాళం





**విశ్వంభర, తిరుమల :** తిరుపతి లక్కీ ఫర్ యూ ఎగ్జిమ్స్ కంపెనీకి చెందిన సూర్య పవన్ కుమార్ అనే భక్తుడు టీటీడీ అన్న ప్రసాదం ట్రస్టుకు ఒక కోటి 10వేల 116 రూపాయలు విరాళంగా అందించారు. ఈ మేరకు తిరుపతిలో టీటీడీ ఈవో శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతను ఈవో, అదనపు ఈవో అభినందించారు.

### తిరుమలలో భక్తుల సమస్యలు తెలుసుకునేందుకు ఫీడ్‌బ్యాక్ వ్యవస్థ: ఈవో


తిరుమలలో తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తితిదే ఈవో శ్యామలరావు తెలిపారు. దర్శనం, వసతి సౌకర్యాల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భక్తుల సంఖ్య భారీగా పెరగడంతో అన్నప్రసాద తయారీ కేంద్రంలో ప్రస్తుతం ఉన్న సిబ్బంది సరిపోవడం లేదని, తగినంత సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. తిరుమలలో ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని ఏర్పాటు చేయాలని బోర్డు సమావేశంలో నిర్ణయించినట్టు ఈవో చెప్పారు. తిరుమలకు వచ్చే భక్తుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేందుకు వీలుగా ఫీడ్‌బ్యాక్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు.

## ఏపీ ఫైబర్‌నెట్‌లో గత ప్రభుత్వం నియమించిన 410 మందిని తొలగిస్తాం: జీవీ రెడ్డి



**విశ్వంభర, విజయవాడ:** ఏపీ ఫైబర్‌నెట్‌ను ప్రక్షాళన చేస్తున్నామని ఛైర్మన్ జీవీ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడారు. "ఫైబర్ నెట్ నుంచి ఆర్జీవీకి అక్రమంగా డబ్బు చెల్లించారు. డబ్బు తిరిగి చెల్లించేందుకు ఆయనకు 15 రోజుల సమయం ఇచ్చాం. గడువు లోగా డబ్బు చెల్లించకుంటే ఆర్జీవీపై పోలీసులకు ఫిర్యాదు చేస్తాం. గత ప్రభుత్వం అర్హత లేని వారిని ఫైబర్‌నెట్‌లో నియమించింది. గత ప్రభుత్వం నియమించిన 410 మందిని తొలగిస్తాం. వైసీపీ నేతల ఆదేశాలతో అర్హత లేని వారిని నియమించారు. కొందరు సిబ్బంది వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతల ఇళ్లలో పనిచేశారు. వేతనాల పేరుతో ఫైబర్‌నెట్‌నుంచి రూ. కోట్లు దుర్వినియోగం జరిగింది. వైసీపీ ప్రభుత్వం వైఖరితో ఫైబంనెట్ దివాలా అంచుకు చేరింది. మేం కక్షతో, దురుద్దేశంతో ఉద్యోగులను తొలగించడం లేదు. ఉద్యోగులకు లీగల్ నోటీసులు ఇచ్చి వివరణ కోరతాం. ఫైబర్ నెట్‌లో అవసరాల మేరకు ఉద్యోగులను తీసుకుంటాం" అని జీవీ రెడ్డి తెలిపారు.

## శ్రీశైలం మల్లన్న భక్తులకు అలెర్ట్.. ఆ రోజున స్పర్శ దర్శనం బంద్..!



**విశ్వంభర, శ్రీశైలం :** ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో జనవరి ఒకటిన మల్లికార్జున స్వామి స్పర్శ దర్శనం రద్దు చేస్తున్నట్లు దేవస్థానం అధికారులు వెల్లడించారు. సెలవు, న్యూ ఇయర్ సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భక్తులకు జనవరి ఒకటిన కేవలం అలంకార దర్శనాలు కల్పించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మల్లికార్జున స్వామివారి ఆర్జిత గర్భాలయ అభిషేకాలు, ఆర్జిత సామూహిక అభిషేకాలను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయాస్తమాన సేవ, ప్రాతఃకాల సేవ, ప్రదోషకాల సేవలను సైతం నిలిపివేసినట్లు చెప్పారు. సర్వదర్శనం క్యూలైన్లలోని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు భక్తులందరికీ త్వరితగతిన స్వామి వార్ల దర్శనాలు కల్పించేందుకు వీలుగా నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. క్యూకాంప్లెక్సులో భక్తులకు సమయానుసారంగా మంచినీరు, అల్పాహారం అందజేయనున్నట్లు వివరించారు. ఉదయం 10.30 గంటల నుంచే అన్నప్రసాద భవనంలో ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. దర్శనాలు ప్రారంభమైనప్పటి నుంచి భక్తులకు లడ్డు ప్రసాద విక్రయకేంద్రాల్లో లడ్డు ప్రసాదాలు అందుబాటులో ఉంచనున్నట్లు వివరించారు.

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం.. కోస్తాంధ్రకు భారీ వర్షం సూచన



**విశ్వంభర, అమరావతి :** బంగాళాఖాతంలో ఏర్పడ్డ తీవ్ర అల్పపీడనం వల్ల దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులువెల్లడించారు. నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడే అవకాశముందని పేర్కొన్నారు. తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీస్తాయని , మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. రాష్ట్రంలోని కళింగపట్నం, విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, నిజాంపట్నం, కృష్ణపట్నం, సహా తమిళనాడులోని వివిధ పోర్టుల్లో మూడో ప్రమాద హెచ్చరికను కొనసాగిస్తున్నారు. చేశారు. అల్పపీడనం తీరానికి సమీపంలో కదులుతున్న నేపథ్యంలో మేఘాలు కమ్ముకుని చలిగాలులు వీస్తున్నాయి. దీని ప్రభావంతో గురువారం వరకు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అధికారులు వివరించారు.

## ఏపీలో ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మృతి

విశ్వంభర, అమరావతి : ఏపీలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. విద్యుత్ స్తంభాన్ని కారు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. విశాఖ జిల్లా కంచిలి మండలం జక్కర వద్ద జాతీయ రహదారిపై మంగళవారం అతివేగంగా వచ్చిన కారు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి ఢీకొని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మృతులంతా విశాఖకు చెందిన ఒకే కుటుంబంగా గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందజేస్తున్నారు.

# నా బౌలింగ్ సీక్రెట్ అదే : జస్ప్రీత్ బుమ్రా




**ముంబయి:** ప్రత్యర్థి ఖాతాలోకి చేరుతుందనుకొన్న మ్యాచ్‌ను కూడా భారత పక్షానికి తీసుకురాగల సత్తా ఉన్న బౌలర్ బుమ్రా. అతడు ఒక్క ఓవర్లో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేయగలడు. తాను బౌలింగ్‌లో అంత పర్ఫెక్షన్ ఎలా సాధించాడో స్వయంగా బీసీసీఐ టీవీకి వెల్లడించాడు. ''మనం కొన్నాళ్లు అలసిపోయి ఉంటాము.. కానీ, మ్యాచ్ రోజూ అలసిపోతాము. అందుకే మిగిలిన రోజుల్లో కూడా నెట్స్‌లో అదనపు కృషి చేసేందుకు ప్రయత్నించాలి. మీరు టెస్ట్ క్రికెట్ ఆడితే అసలు ఎప్పుడూ కొత్తగా అనిపించదు. ఇక నా విషయానికొస్తే.. ఏది అనుకూలించింది..? ఎప్పుడు వికెట్లు ఎక్కువ తీసుకొన్నా, ఎలా వాటిని సాధించా, నేను ఎలా ఫీలయ్యా? నా శరీరం ఎలా స్పందించింది? వంటి విషయాలను కచ్చితంగా గుర్తుపెట్టుకొంటాను. మళ్లీ అలాంటి మైండ్‌సెట్‌నే అనుకరించేందుకు ప్రయత్నిస్తాను. ప్రతి ఆట అనుకున్నట్లే సజావుగా సాగదు. కానీ, మీరు మాత్రం బ్యాలెన్స్‌గా ఉండాలి.

మీరు ప్రాక్టిస్ చేసిన దానిని తరచూ కచ్చితంగా అమలు చేయలేరు. నిత్యం వైవిధ్యమైన బంతులను ప్రాక్టీస్ చేస్తే.. మీ శరీరంలోని కండరాలు ఆ కదలికలను గుర్తుంచుకొంటాయి. అందుకే.. ఈ ఆటమొత్తం సాధనపైనే ఆధారపడి ఉంటుంది. మొదటగా దీనిలో ఏదైనా నేర్చుకోవాలనుకుంటే.. మళ్లీ మళ్లీ దానిని సాధన చేయాలి. అందుకే లెంగ్త్‌బాల్స్‌ను మేము కచ్చితంగా వేయగలుగుతున్నాము. మీరు ఏమి చేస్తున్నారో తెలుసుకోవడానికి ప్రాక్టీస్ అనేది చాలా ముఖ్యం. పనిభారం గురించి ఆలోచించొద్దు. మీరు ఆట నేర్చుకోవాలి అనుకొన్నప్పుడు.. తగినంత బౌలింగ్ చేయకపోతే.. ఎలా ఆ కళను నేర్చుకొంటారు. మనం అనుకోగానే జరిగిపోవడానికి అదేమీ వీడియోగేమ్ కాదు. మీరు పదేపదే శ్రమించాల్సిందే'' అని జెస్సీ తన విజయ రహస్యాన్ని పంచుకొన్నాడు.

ప్రస్తుత సిరీస్‌లో ఆసీస్‌ను భయపెట్టిన భారత బౌలర్‌గా బుమ్రా నిలిచాడు. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో ఇప్పటి వరకు జరిగిన మూడు టెస్ట్ మ్యాచ్‌ల్లో మొత్తం 10.90 సగటుతో 21 వికెట్లను కూల్చి టాపర్‌గా నిలిచాడు. ఇక మూడో టెస్ట్‌లో ఆసీస్‌లో అత్యధిక వికెట్లు కూల్చిన భారత బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. గతంలో ఈ రికార్డు లెజెండ్ కపిల్‌దేవ్ పేరిట (51) ఉండేది. గబ్బాలో 9 వికెట్లు సాధించడంతో బుమ్రా కౌంట్ 53కి చేరింది. తొలి టెస్ట్‌లో ఏకంగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఘనతను అందుకొన్నాడు. ఆ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో 18 ఓవర్లుకు 5/30 సాధించి ఆసీస్ వెన్ను విరిచాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో కూడా 3/42తో భారత్‌ను విజయతీరాలకు చేర్చాడు.




## హర్లీన్ డియోల్ సెంచరీ..

### వన్డేల్లో టీమ్ఇండియా రికార్డు స్కోరు

**వదోదర:** వెస్టిండీస్‌తో టీ20 సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత మహిళల జట్టు.. వన్డే సిరీస్‌నూ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సాధించేలా ఉంది. ఇవాళ విండీస్‌తోజరుగుతున్న రెండో వన్డేలో టీమ్ఇండియా భారీ స్కోరు చేసింది. 50 ఓవర్లలో భారత్ 5 వికెట్ల నష్టానికి 358 పరుగులు చేసింది. వన్‌డౌన్ బ్యాటర్ హర్లీన్ డియోల్ (115; 103 బంతుల్లో 16 ఫోర్లు) శతకంతో కదం తొక్కింది. ఓపెనర్ స్మృతి మంధాన (53; 47 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) వరుసగా ఐదో అర్ధసెంచరీ చేసింది. మరో ఓపెనర్ ప్రతీకా రావల్ (76; 86 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్) అదరగొట్టింది. జెమీమా రోడ్రిగ్స్ (52; 36 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) కూడా హాఫ్ సెంచరీతో మెరిసింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (22) పరుగులు చేసింది. వన్డేల్లో భారత్ 350కిపైగా స్కోరు చేయడం ఇది రెండోసారి. 2022లో ఇంగ్లాండ్‌పై కూడా సరిగ్గా 358/5 స్కోరు చేసింది.

మంధాన, ప్రతీకా జోడీ తొలి వికెట్‌కు 110 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి భారీ స్కోరు బలమైన పునాది వేశారు. తర్వాత ప్రతీకా, హర్లీన్ జోరు కొనసాగించారు. 62 బంతుల్లో అర్ధ శతకం అందుకున్న హర్లీన్.. తర్వాత దూకుడు పెంచింది. డాటిన్ వేసిన 45 ఓవర్‌లో మూడు ఫోర్లు బాదేసిన ఆమె 98 బంతుల్లో శతకం పూర్తి చేసుకుంది. జైదా జేమ్స్ వేసిన 46 ఓవర్‌లో జెమీమా నాలుగు బౌండరీలు రాబట్టింది.

### బాక్సింగ్ డే టెస్టులో..

## ఆ కుర్రాడి అరంగేట్రం ఖాయం

**సిడ్నీ:** ఆస్ట్రేలియా, భారత్ ల మధ్య బాక్సింగ్ డే టెస్టుకు అంతా సిద్ధమైంది. డిసెంబరు 26 నుంచి ప్రతిష్టాత్మక మెల్‌బోర్న్ క్రికెట్ స్టేడియం ఈ మ్యాచ్‌కు ఆతిథ్యమివ్వనుంది. ప్రస్తుతం సిరీస్ 11తో సమంగా ఉండగా.. ఈ మ్యాచ్‌లో విజయం సాధించి ఆధిక్యంలోకి వెళ్లాలని ఇరుజట్లు ప్రణాళికలు రచిస్తున్నాయి. ఈ కీలక మ్యాచ్‌లో ఆసీస్ యువ బ్యాటర్ సామ్ కొన్‌స్టాస్ అరంగేట్రం చేయనున్నాడు. ఈవిషయాన్ని ఆసీస్ కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ వెల్లడించాడు. 19 ఏళ్ల కొన్‌స్టాస్‌ఉస్మాన్ ఖవాజాతో కలిసి ఓపెనింగ్ చేస్తాడు.

**ట్రావిస్ హెడ్ ఆడడా?**

బాక్సింగ్ డే టెస్టుకు గాయం కారణంగా ట్రావిస్ హెడ్ దూరమయ్యే అవకాశాలున్నాయి. ప్రస్తుతం అతను తొడ కండరాలు పట్టేయడంతో బాధపడుతున్నట్లు సమాచారం. గబ్బా వేదికగా జరిగిన మూడో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో హెడ్ కుంటుతూ కనిపించాడు. భారత్ రెండో ఇన్నింగ్స్ సందర్భంగా ఫీల్డింగ్ చేయడానికి రాలేదు. కాసేపటికే వర్షం కారణంగా మ్యాచ్ డ్రా అయింది. నాలుగో టెస్టు కోసం ఏర్పాటుచేసిన ట్రైనింగ్ సెషన్‌కు హెడ్ దూరంగా ఉన్నట్లు సమాచారం. అతను త్వరలో ఫిట్‌నెస్ టెస్టుకు హాజరుకానున్నట్లు తెలుస్తోంది. హెడ్ ఇంకా పూర్తిస్థాయి ఫిట్‌నెస్‌ను నిరూపించుకోలేదని ఆసీస్ కోచ్ మెక్‌డొనాల్డ్ తెలిపాడు. బాక్సింగ్ డే టెస్టు నాటికి అందుబాటులో ఉంటాడని ఆశిస్తున్నామని పేర్కొన్నాడు. హెడ్ ఈ మ్యాచ్‌కు దూరమైతే అది ఆసీస్‌కు గట్టిదెబ్బే అవుతుంది. ఎందుకంటే అతను ఇప్పుడు సూపర్ ఫామ్‌లో ఉన్నాడు.



# అవార్డులే నా లక్ష్యం కాదు: మను బాకర్




**ముంబయి:** ఒకే ఒలింపిక్స్‌లో భారత్‌కు రెండు మెడల్స్ సాధించిన షూటర్ మను బాకర్‌కు ఖేల్ రత్న అవార్డుల నామినేషన్ల జాబితాలో చోటు దక్కని విషయం తెలిసిందే. దీనిపై ఇప్పటికే ఆమె కుటుంబసభ్యులు, క్రీడాభిమానులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ విషయంపై మను బాకర్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో ఏదో లోపం జరిగి ఉండొచ్చని..దానిని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. ఒక అథ్లెట్‌గా దేశం కోసం ఆడటం తన బాధ్యత అని వెల్లడించారు. ప్రజల్లో గుర్తింపు, అవార్డులు తనకు స్ఫూర్తినిస్తాయే.. కానీ, అవే తన లక్ష్యాలు కాదని సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. కాగా అంతకు ముందు ఆమె కోచ్ జస్పాల్ రాణా స్పందించారు. ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన చరిత్ర సృష్టించిన మను బాకర్ ఎవరో కమిటీ వారికి తెలీదా?అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ''దేశానికి అంతటి పేరు తెచ్చిన మను దరఖాస్తు చేసుకోలేదని అంటున్నారు. అలా ఎలా చెబుతారు? తను దరఖాస్తు చేసుకోకపోయినా లిస్ట్‌లో కచ్చితంగా తన పేరు ఉండి తీరాలి. ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న దరఖాస్తుల్లో ఆమె పేరు లేకపోతే క్రీడా మంత్రిత్వ శాఖ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఏమి చేస్తున్నాయి..దీనికి వారినే బాధ్యులను చేస్తాను'' అని అన్నారు. క్రీడాకారులు అవార్డుల కోసం నేరుగా దరఖాస్తు చేసుకోవాలనే నిబంధనలు ఉండకూడదన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.

సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వి.రామసుబ్రమణియన్ నేతృత్వంలో 12 మందితో దేశ అత్యున్నత క్రీడా పురస్కారం ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డు కమిటీ ఏర్పాటు చేశారు. ఈ అవార్డుల కోసం స్వయంగా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని అథ్లెట్లకు మంత్రిత్వ శాఖ కల్పించింది. అయితే ఈ జాబితాలో మను బాకర్‌కు చోటుదక్కకపోవడంతో వివాదం మొదలైంది. కాగా ఈ పురస్కారానికి ఇంకా తుది ప్రతిపాదనల జాబితా సిద్ధం కాలేదని, అందులో ఆమె పేరు ఉంటుందని కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ఉన్నత వర్గాలు చెబుతున్నాయి. ''ఇంకా తుది జాబితా సిద్ధం కాలేదు. వచ్చిన ప్రతిపాదనలపై ఒకట్రెండు రోజుల్లో క్రీడా మంత్రి మన్‌సుఖ్ మాండవీయ నిర్ణయం తీసుకుంటారు. ఇందులో కచ్చితంగా ఆమె (మను) పేరుండే అవకాశముంది'' అని ఆ వర్గాలు తెలిపాయి.

## బెన్ స్టోక్స్ 3 నెలలు క్రికెట్‌కు దూరం



**లండన్:** ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ గాయపడ్డాడు. అతని తొడ కండరాల్లో చీలిక వచ్చింది. దీంతో అతను మూడు నెలల పాటు క్రికెట్‌కు దూరంగా ఉండనున్నాడు. తొడకండరాలకు వచ్చే నెలలో స్టోక్స్‌కు సర్జరీ చేయనున్నారు. దీనిపై ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ఓ ప్రకటనలో తెలిపింది. హామిల్టన్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మూడవ టెస్టు సమయంలో స్టోక్స్ గాయపడ్డాడు. ఫిబ్రవరిలో పాకిస్థాన్‌లో ప్రారంభంకానున్న చాంపియన్స్ ట్రోఫీకి ప్రకటించిన జట్టులో స్టోక్స్ కు చోటు దక్కలేదు. గతంలో కూడా కండరాల సమస్యతో స్టోక్స్ బాధపడ్డాడు. శ్రీలంకతో జరిగిన హోం సిరీస్, పాకిస్తాన్‌తో జరిగిన ఫస్ట్ టెస్టుకు అతను మిస్సయ్యాడు.




## మోకాలి గాయంపై ఆందోళన వద్దు: రోహిత్ శర్మ

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియాతో జరిగే బాక్సింగ్ డే టెస్టు గురించి టీమిండియా జోరుగా ప్రిపరేవుతున్నది. అయితే ప్రాక్టీస్ సెషన్‌లో మోకాలికి గాయమైన అంశంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. అయితే బ్యాటింగ్ పొజిషన్‌పై మాత్రం రోహిత్ సస్పెన్స్ పెట్టేశాడు. ఆదివారం ప్రాక్టీస్ టైంలో.. ఎంసీజీ మైదానంలో రోహిత్ గాయపడ్డాడు. బంతి అతని మోకాలికి బలంగా తగిలింది. అయితే ఆ గాయం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నట్లు ఊహాగానాలు వినిపించాయి. ఇవాళ మీడియాతో మాట్లాడుతూ.. మోకాలు బాగానే ఉన్నట్లు రోహిత్ చెప్పాడు.

ఇక కేఎల్ రాహుల్ పర్ఫార్మెన్స్ వల్ల రోహిత్ తన బ్యాటింగ్ ఆర్డర్‌పై తర్జనభర్జన పడుతున్నాడు. జైస్వాల్, రాహుల్ సెట్ కావడంతో.. చివరి రెండు టెస్టుల్లో రోహిత్ లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగాడు. చివరి మూడ ఇన్నింగ్స్‌లో అతను కేవలం 10, 3, 6 రన్స్ మాత్రమే చేశాడు. జట్టు ఏది ఉత్తమమో అదే చేయనున్నట్లు రోహిత్ తెలిపాడు. తన బ్యాటింగ్ పొజిషన్‌ను త్యాగం చేస్తున్నట్లు రెండో టెస్టు సమయంలో రోహిత్ చెప్పిన విషయం తెలిసిందే. బ్యాటింగ్ పొజిషన్ గురించి ఆందోళన వద్దన్నాడు.

విరాట్ కోహ్లీ ఫామ్ గురించి కూడా రోహిత్ రియాక్ట్ అయ్యాడు. పెద్ద స్కోర్లు చేయలేకపోతున్న కోహ్లీ గురించి మాట్లాడుతూ.. అతను తప్పకుండా తన ఫామ్ సాధిస్తాడన్నాడు. ఆధునిక క్రికెట్‌లో కోహ్లీ ఓ మేటి బ్యాటర్ అని, మ్రాడన్‌డే క్రికెటర్లు తమ మార్గాన్ని తామే ఎంచుకుంటారని రోహిత్ బదులిచ్చాడు. పెర్త్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో కోహ్లీ సెంచరీ చేసినా.. ఆ తర్వాత రెండో టెస్టులో 7, 11 రన్స్ చేశాడు. బ్రిస్బేన్‌లో కేవలం 3 రన్స్ మాత్రమే స్కోర్ చేశాడు. జైస్వాల్ స్వేచ్ఛ ఆడే రీతిలో అతన్ని ఎంకరేజ్ చేస్తున్నట్లు చెప్పాడు.ఇక ఆస్ట్రేలియా యువ బ్యాటర్ సామ్ కొంటాస్ .. బాక్సింగ్ డే టెస్టులో అరంగేట్రం చేయనున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. ఇండియన్ పేసర్ మహమ్మద్ షమీని ఆసీస్‌తో జరిగే మిగితా రెండు టెస్టులకు ఎంపిక చేయలేదు.

## మహీంద్రా ట్రాక్టర్స్..పీఎన్‌బీతో భాగస్వామ్యం




**ముంబయి:** మహీంద్రా & మహీంద్రా లిమిటెడ్‌లో భాగమైన మహీంద్రా ట్రాక్టర్స్..తమ డీలర్లకు ఫైనాన్సింగ్ అందించడానికి పంజాబ్ నేషనల్ బ్యాంకుతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ఈరోజు (మంగళవారం) తెలిపింది. ఇద్దరు భాగస్వాములు అవగాహన ఒప్పందంపై సంతకం చేసినట్లు కంపెనీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ భాగస్వామ్యంలో భాగంగా, మహీంద్రా ట్రాక్టర్స్ డీలర్లు ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం డీలర్‌షిప్‌ను కలిగి ఉండాలి. 105 రోజుల అమ్మకాల ఆధారంగా పరిమితి అంచనాలతో పంజాబ్ నేషనల్ బ్యాంకు రూ.5 కోట్ల వరకు ఫైనాన్స్‌ను అందిస్తుంది. డీలర్లు 105 రోజుల క్రెడిట్ పీరియడ్‌ను పొందుతారు. అదనంగా 15 రోజుల గ్రేస్ పీరియడ్ ఉంటుంది. ఎటువంటి మార్జిన్ అవసరాలు లేకుండా మహీంద్రా అండ్ మహీంద్రా ఇన్‌వాయిస్‌కు సంబంధించిన 100% నిధులను పొందుతారని కంపెనీ తెలిపింది. పంజాబ్ నేషనల్ బ్యాంకు (PNB)తో ఈ ఆర్థిక సహకారం డీలర్ల వర్కింగ్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ సామర్థ్యాన్ని, సమర్థతను మెరుగుపరుస్తుందని మహీంద్రా & మహీంద్రా లిమిటెడ్ ప్రెసిడెంట్, ఫార్మ్ ఎక్విప్‌మెంట్ సెక్టార్, హేమంత్ సిక్కా అన్నారు.

# రికార్డుకు చేరువలో యాపిల్..

### 4 ట్రిలియన్ డాలర్లకు కాస్త దూరంలో మార్కెట్ విలువ



**ముంబయి:** ప్రముఖ టెక్ సంస్థ యాపిల్ సరికొత్త రికార్డును అందుకోనుంది. కంపెనీ మార్కెట్ విలువ 4 ట్రిలియన్ డాలర్లకు చేరువలో నిలిచింది. ఐఫోన్లలో ఏఐ ఫీచర్లను జోడించడం ద్వారా కంపెనీ పనితీరుపై మదుపర్లలో విశ్వాసాన్ని నింపిన నేపథ్యంలో కంపెనీ షేర్లు రాణించాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ ఇటీవల కాలంలో భారీగా పెరిగింది.కృత్రిమ మేధ సాంకేతికతను అందిపుచ్చుకోవడంతో పాటు యాపిల్ చేపడుతున్న పలు చర్యల వల్ల నవంబర్ ప్రారంభం నుంచి కంపెనీ షేర్లు రాణిస్తున్నాయి. గత నెల ప్రారంభం నుంచి షేర్లు సుమారు 16 శాతం వృద్ధి చెందడంతో కంపెనీ మార్కెట్ విలువ సుమారు 500 బిలియన్ డాలర్ల మేర పెరిగింది. దీంతో ఏఐ రేసులో దూసుకెళ్తున్న ఎన్విడియా, మైక్రోసాఫ్ట్‌ను దాటి మరీ మార్కెట్ విలువపరంగా ముందువరుసలో నిలిచింది. చివరి ట్రేడింగ్ సెషన్ ముగిసేసరికి యాపిల్ మార్కెట్ విలువ 3.85 ట్రిలియన్ డాలర్లను తాకింది. ఈ స్థాయికి చేరుకున్న మొదటి అమెరికా సంస్థగా యాపిల్ నిలిచింది.

దాదాపు అన్ని సంస్థలూ కృత్రిమ మేధను వేగంగా అందిపుచ్చుకోవడంలో నిమగ్నమవుతున్న సమయంలో యాపిల్ కాస్త వెనకబడింది. దీంతో కంపెనీ తీవ్ర విమర్శల్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. అదే సమయంలో మైక్రోసాఫ్ట్, ఆల్ఫాబెట్, అమెజాన్, మెటా సంస్థలు ఏఐ వినియోగంలో దూసుకెళ్లాయి. ఈక్రమంలోనే చిప్ తయారీ సంస్థ అయిన ఎన్విడియా భారీగా లాభపడింది. గత రెండేళ్లలో ఆ కంపెనీ షేర్లు 800 శాతం పెరిగాయి. అదే సమయంలో యాపిల్ షేర్లు రెండింతలయ్యాయి. ఈ ఏడాదిలోనే యాపిల్ తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను తన డివైజుల్లో తీసుకొచ్చింది. ఈక్రమంలోనే కంపెనీ షేర్లు పెరగడంతో యాపిల్ పీఈ రేషియో 33.5 మూడేళ్ల గరిష్ఠాన్ని తాకింది. ఇక ఎన్విడియా 31.7, మైక్రోసాఫ్ట్ 31.3 పీఈ రేషియోతో ట్రేడవుతున్నాయి.

## స్వల్ప నష్టాల్లో ముగిసిన సూచీలు..

### - ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపాయి





**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. ఈ ఉదయం లాభాల్లో కదలాడిన సూచీలు.. ఆఖర్లో అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ఎఫ్ఎంసీజీ స్టాక్స్‌లో కాస్త కొనుగోళ్ల మద్దతు లభించగా.. మెటల్, పీఎస్‌యూ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. బుధవారం క్రిస్మస్ సందర్భంగా సెలవు కావడంతో మళ్లీ గురువారమే మార్కెట్లు తెరుచుకోనున్నాయి.

సెన్సెక్స్ ఉదయం 78,707.37 పాయింట్ల (క్రితం ముగింపు 78,540.17) వద్ద లాభాల్లో ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 78,877.36 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. ఆఖర్లో అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకుంది. చివరికి 67.30 పాయింట్ల నష్టంతో 78,472.87 వద్ద ముగిసింది. నిఫ్టీ 25.80 పాయింట్ల నష్టంతో 23,727.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 9 పైసలు క్షీణించి 85.20 ఆల్‌టైమ్ కనిష్ఠానికి చేరింది. డాలరు బలపడడం, దేశీయ స్టాక్ మార్కెట్‌లో అమ్మకాల ఒత్తిడి దీనికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు.

సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, ఐటీసీ, నెస్లే ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, టీసీఎస్ షేర్లు లాభపడ్డాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టైటాన్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 73.17 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2631 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

### 50ఎంపీ కెమెరా, 5,500mAh బ్యాటరీతో

## వివో కొత్త 5జీ ఫోన్



**ముంబయి:** ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ వివో మరో కొత్త స్మార్ట్‌ఫోన్‌ను భారత్ మార్కెట్లోకి తీసుకొచ్చింది. వివో వై29 5జీ (Vivo Y29 5G) పేరిట దీన్ని లాంచ్ చేసింది. మూడు రంగులు, నాలుగు వేరియంట్లలో కంపెనీ ఈ మొబైల్‌ను ఆవిష్కరించింది. IP64 రేటింగ్, 5,500mAh బ్యాటరీతో వస్తోన్న ఈ మొబైల్ ధర, ఫీచర్ల వివరాలు చూద్దాం..

వివో కొత్త మొబైల్.. 4జీబీ +128జీబీ వేరియంట్ ధర రూ.13,999గా, 6జీబీ +128జీబీ వేరియంట్ ధర రూ.15,499గా కంపెనీ నిర్ణయించింది. 8జీబీ +128జీబీ వేరియంట్ ధర రూ.16,999గా, 8జీబీ + 256జీబీ వేరియంట్ ధర రూ.18,999గా పేర్కొంది. డైమండ్ బ్లాక్, గ్లేసియర్ బ్లూ, టైటానియం గోల్డ్ రంగుల్లో లభిస్తుంది. కంపెనీ వెబ్‌సైట్ ద్వారా కొనుగోలు చేయొచ్చని వివో తెలిపింది. ప్రారంభ ఆఫర్ కింద రూ.1000 క్యాష్‌బ్యాక్ ఇవ్వనుంది. ఎస్‌బీఐ, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, యెస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ కార్డుల ద్వారా కొనుగోలు చేసేవారికి ఈఎంఐ సదుపాయం, వీ షీల్డ్ డివైజ్ ప్రొటెక్షన్ అందించనుంది.

వివో వై29 5జీ.. 6.68 అంగుళాల హెచ్‌డీ ఎల్‌సీడీ డిస్‌ప్లేతో వస్తోంది. 120Hz రిఫ్రెష్ రేటు, 1,000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగి ఉంటుంది. ఆండ్రాయిడ్ 14 ఆధారిత ఫన్‌టచ్ ఓఎస్14తో వస్తోంది. 6nm ఆక్టా కోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 6300 SoCతో పనిచేస్తుంది. మైక్రో ఎస్‌డీ కార్డ్ సాయంతో 1టీబీ వరకు స్టోరేజీ పెంచుకొనే సదుపాయం కల్పిస్తోంది. వెనుకవైపు 50ఎంపీ ప్రధాన కెమెరా, 8ఎంపీ సెల్ఫీ కెమెరా ఇస్తున్నారు. 5,500mAh బ్యాటరీ, 44W వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో వస్తోంది. 79 నిమిషాల్లో 100 శాతం ఛార్జింగ్ పూర్తవుతుందని కంపెనీ తెలిపింది. బ్లూటూత్ 5.4, యూఎస్‌బీ టైప్ సీ పోర్ట్, 3.5mm ఆడియో జాక్ వంటి కనెక్టివిటీ ఫీచర్లు ఉన్నాయి.

## టాటా గ్రూప్ నుంచి మరో ఐపీఓ..!

### వచ్చే ఏడాదిలో లిస్టింగ్




**ముంబయి:** టాటా గ్రూప్‌నకు చెందిన మరో కంపెనీ ఐపీఓకు సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. వచ్చే ఏడాదిలోనే టాటా క్యాపిటల్‌ను పబ్లిక్ ఇష్యూకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది. దీనిద్వారా దాదాపు 2 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.17వేల కోట్లు) వరకు సమీకరించొచ్చని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. టాటా టెక్నాలజీస్ బంపర్ లిస్టింగ్ తర్వాత ఈ గ్రూప్ నుంచి రానున్న మరో సంస్థ కావడంతో మదుపర్లలో ఆసక్తి నెలకొంది.

టాటా క్యాపిటల్‌ను నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం.. ఎన్‌బీఎఫ్‌సీలుగా ఉన్న సంస్థ షేర్లు మూడేళ్లలోపు లిస్ట్ చేయడం తప్పనిసరి. అంటే 2025 సెప్టెంబర్‌లోపు కంపెనీ షేర్లు మార్కెట్లో లిస్ట్ కావాల్సి ఉంది. దీంతో టాటా క్యాపిటల్ ఐపీఓకు వచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. టాటా క్యాపిటల్‌లో.. టాటా సన్స్‌కు 93 శాతం వాటా ఉంది. ఇక పబ్లిక్ ఇష్యూ విషయంపై టాటా గ్రూప్ నుంచి ఎటువంటి అధికారిక ప్రకటనా రాలేదు.

2024 మార్చి 31 నాటికి టాటా క్యాపిటల్ ఆదాయం రూ.18,178 కోట్లుగా ఉంది. నికర లాభం రూ.3,315 కోట్లుగా ఉంది. ఈ ఏడాది మార్చి ముగిసే సమయానికి కంపెనీ నికర విలువ రూ.23,417 కోట్లుగా ఉంది. 2023లో టాటా క్యాపిటల్ రైట్ ఇష్యూ ద్వారా రూ.593.80 కోట్లను సమీకరించింది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత టాటా గ్రూప్ నుంచి గతేడాదిలో టాటా టెక్నాలజీస్ ఐపీఓకు వచ్చింది. అంతా ఊహించినట్లుగానే బంపర్ లిస్టింగ్‌ను సొంతం చేసుకుంది. ఆ తర్వాత ఈ గ్రూప్ నుంచి రానున్న మరో సంస్థ ఇదే.

### డాకు మహారాజ్‌లో

# సరికొత్త బాలకృష్ణను చూస్తారు

### - చిత్ర దర్శక నిర్మాతలు



నందమూరి అభిమానులతోపాటు తెలుగు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'డాకు మహారాజ్'. గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా 2025, జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. చిత్ర బృందం తాజాగా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా నిర్మాత సూర్యదేవర నాగవంశీ, దర్శకుడు బాబీ కొల్లి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ.. "గత 2030 ఏళ్ళలో బాలకృష్ణని చూడనంత కొత్తగా 'డాకు మహారాజ్'లో కనిపించబోతున్నారు. ఈ చిత్రం ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం మాకుంది. బాలకృష్ణ కెరీర్‌లో గుర్తుండిపోయే చిత్రాలలో ఒకటిగా 'డాకు మహారాజ్' నిలుస్తుంది. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేయబోతున్నాం. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా మూడు భారీ వేడుకలను నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నాం. జనవరి 2న హైదరాబాద్‌లో ట్రైలర్ విడుదల వేడుక జరపాలి అనుకుంటున్నాం. జనవరి 4న యూఎస్‌లో ప్రీ రిలీజ్ వేడుక చేసి, ఒక పాట విడుదల చేయాలి అనుకుంటున్నాం. జనవరి 8న ఆంధ్రాలో ప్రీ రిలీజ్ వేడుక ప్లాన్ చేస్తున్నాం." అన్నారు.

దర్శకుడు బాబీ కొల్లి మాట్లాడుతూ.. "పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. బాలకృష్ణ నుంచి ప్రేక్షకులు కోరుకునే అన్ని అంశాలు ఇందులో ఉంటాయి. అదే సమయంలో ఈ సినిమా విజువల్ గా ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని ఇస్తుంది. మీరు ఊహించిన దానికంటే బ్రహ్మాండమైన యాక్షన్ సన్నివేశాలు ఉంటాయి. అలాగే ఎంటర్టైన్మెంట్, ఎమోషన్స్ ఉంటాయి. దర్శకుడు ఏం చెప్తే అది నూటికి నూరు శాతం బాలయ్యబాబు చేస్తారు. అలాంటి హీరోతో ఏదైనా కొత్తగా చేద్దామని చేసిన ప్రయత్నమే డాకు మహారాజ్. మాస్, క్లాస్ అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చేలా ఈ సినిమా ఉంటుంది." అన్నారు.

'డాకు మహారాజ్' చిత్రంలో ప్రముఖ బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ తో పాటు ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, చాందిని చౌదరి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సంచలన స్వరకర్త తమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు విజయ్ కార్తీక్ కన్నన్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కళా దర్శకుడిగా అవినాష్ కొల్లా, ఎడిటర్ గా నిరంజన్ దేవరమానే వ్యవహరిస్తున్నారు.

# నిఖిల్ సతిగా మేజర్ బ్యూటీ



టాలీవుడ్ నిఖిల్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తున్న సినిమాల్లో ఒకటి 'ది ఇండియా హౌస్'. స్టార్ హీరో రాంచరణ్ సమర్పిస్తున్నఈ సినిమాకు రామ్‌వంశీ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. సయీ మంజ్రేకర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. చాలా రోజుల తర్వాత మేకర్స్ ఫస్ట్ లుక్ రూపంలో ఆసక్తికర అప్‌డేట్ అందించారు. సయీ మంజ్రేకర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ మూవీ నుంచి ఆమె పాత్రను పరిచయం చేశారు. సయీ మంజ్రేకర్ ఇందులో సతి పాత్రలో నటిస్తుండగా.. నీలం రంగు చీరలో తెలుగుదనం ఉట్టిపడేలా కనిపిస్తోంది.

1905 బ్యాక్‌డ్రాప్‌లో పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో లవ్, రెవల్యూషనరీ ఎలిమెంట్స్‌తో సాగే కథాంశంతో ఈ చిత్రం రాబోతుంది. ఈ మూవీలో బాలీవుడ్ దర్శకనిర్మాత అనుపమ్ ఖేర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు.

ఈ మూవీని వీ మెగా పిక్చర్స్, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై విక్రమ్ రెడ్డి, అభిషేక్ అగర్వాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి మయాంక్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మూవీ కర్ణాటకలోని హంపి విరూపాక్ష దేవాలయంలో పూజా కార్యక్రమాలతో మొదలు కాగా.. ఈ వీడియో ఇప్పటికే నెట్టింట చక్కర్లు కొడుతోంది.

భారతీయ కథను గ్లోబల్ ఆడియెన్స్‌కు అందిస్తుండటం ఎక్జయిటింగ్‌గా ఉంది. ఈ సినిమా ప్రపంచంలో ప్రతీ ఒక్కరికీ కనెక్ట్ అవుతుందంటూ రాంచరణ్ ఇప్పటికే ట్వీట్ చేసి సినిమాపై అంచనాలు పెంచేశాడని తెలిసిందే.




# వైభవంగా మహిషా ట్రైలర్ లాంచ్

బిగ్ బాస్ ప్రేమ్ పృథ్వి, ప్రవీణ్‌ఆంధ్వైష్ణవి, యాసికా హీరో హీరోయిన్స్ గా ప్రవీణ్ కేవీ దర్శకత్వంలో స్క్రీన్ప్లే పిక్చర్ పతాకం పైరామనారెడ్డి, మధుసూదన్ రావు, ఈ శ్వర్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం మహిషా చిత్రం ట్రైలర్ లాంచ్ ప్రసాద్ ల్యాబ్‌లో వైభంగా జరిగింది. ఈ ట్రైలర్ లాంచ్ ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్ మెన్, తెలంగాణ మిషన్ భగీరథ ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్ రంగారెడ్డి బ్యాంక్ చైర్ మెన్ భట్టు భద్రి నారాయణ, డాక్టర్ అనిల్ చేతుల మీదుగా ట్రైలర్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు, హీరో మాట్లాడుతూ... సినిమా ట్రైలర్ చూసిన తరువాత చాలా ఆనందం వేసింది. కష్ట పడి ఇష్టపడి తీసిన చిత్రం ఇది నటుడిగా, దర్శకుడిగా ఈ చిత్రం నాకు చాలా సంతృప్తి నిచ్చింది. తప్పకుండా ఈ చిత్రాన్ని అందరూ ఆదరించి మాకు సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాను. నిర్మాత మధుసూదన్ రావు మాట్లాడుతూ.. మన తెలుగు ప్రేక్షకులు కొత్తదనాన్ని, కొత్తవాళ్లను ప్రోత్సహించడంలో ఎప్పుడు ముందుంటారు. ఈ చిత్రంలో నడుడుగా, నిర్మాతగా రెండు బాధ్యతలు నిర్వహించాను. మగపులి దర్శకుడు తెలుగు శీను మాట్లాడుతూ.. ఈ సినిమా చాలా బాగా వచ్చింది. గోవాలో తీసిన సాంగ్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది అని అన్నారు. హీరోహిన్స్ వైష్ణవి, యాశికా మాట్లాడుతూ.. ఈ చిత్రంలో పాటలు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. గోవాలో తీసిన సాంగ్ హైలెట్ గా నిలుస్తాయని శ్రీ వెంకట్ మ్యూజిక్ అద్భుతంగా అందించాడు. ఈ చిత్రం ఘన విజయం సాధిస్తుంది. మీ అందరి సపోర్ట్ మాకు కావాలి ఈ చిత్రంలో నటించిన మిగితా నటి నటులు తదితరులు ఉన్నారు. ఈ చిత్రం కు సంగీతం వెంకట్, డీఓపీ సతీశ్, వివేక్, ఎడిటర్ ఎంఎన్ఆర్, పీఆర్ఓ బాబు నాయక్.

### సూపర్ స్టార్ కృష్ణ నటించిన చివరి చిత్రం

# జనవరి 3న ప్రేమచరిత్ర - కృష్ణ విజయం విడుదల



ప్రేమ చరిత్ర కృష్ణ విజయం చిత్రం రిలీజ్ డేట్ ప్రకటన ప్రెస్ మీట్ మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడారు. సూపర్ స్టార్ కృష్ణ అభిమానుల గుండెల్లో దర్శకనిర్మాత మధుసూదన్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. సూపర్ స్టార్ కృష్ణ నటించిన చివరి చిత్రం "ప్రేమ చరిత్ర - కృష్ణ విజయం". అంబుజా మూవీస్ - రామ్ ఫిల్మ్స్ బ్యానర్స్ పై హెచ్ మధుసూదన్ దర్శకనిర్మాతగా రూపొందిన ఈ చిత్రంలో యశ్వంత్ -సుహాసిని జంటగా నటించగా.. నాగబాబు, ఆలీ తదితరులు ముఖ్యపాత్రలు పోషించారు. ఈ చిత్రం జనవరి 3, సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. సూపర్ స్టార్ కృష్ణ పర్సనల్ మేకప్ మేన్ మాధవరావు, ప్రముఖ నిర్మాతలు తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, రత్నమయ్య, ప్రముఖ సాహితీవేత్త గీత రచయిత బిక్కి కృష్ణ, సూపర్ స్టార్ కృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఖాదర్ గోరి, ప్రముఖ చిత్రకారిణి వాసిరెడ్డి స్పందన, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ ధీరజ అప్పాజీ, దర్శకనిర్మాత హెచ్.మధుసూదన్, సహనిర్మాత ఎం శంకర్ ఈ వేడుకలో పాల్గొన్నారు.

దర్శకనిర్మాత మధుసూదన్ మాట్లాడుతూ... "సూపర్ స్టార్ కృష్ణతో సినిమా రూపొందించడం తన అదృష్టంగా భావించానని, ఆయన నటించిన ఆఖరి చిత్రం విడుదల కాని చిత్రాల జాబితాలో ఉండకూడదనే పట్టుదలతో ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నామని తెలిపారు. ఆధునిక సాంకేతిక హంగులన్ని అద్దుకున్న ఈ చిత్రం కృష్ణ అభిమానులతో పాటు అందరినీ అమితంగా అలరిస్తుందని మధుసూదన్ ఆకాంక్షించారు.

ఎంఎం శ్రీలేఖ సంగీతం సమకూర్చిన ఈ చిత్రానికి పబ్లిసిటీ డిజైనర్: శ్రీకాంత్, పీఆర్ఓ: ధీరజ్అప్పాజీ, సహ నిర్మాతలు: బండ్రి నాగరాజ్ గుప్తా, బి.వెంకటేష్ శెట్టి, శ్రీపాద హన్ చాటే, ఎం. శంకర్, కథ స్క్రీన్ ప్లే మాటలు నిర్మాణం దర్శకత్వం: హెచ్. మధుసూదన్.

# మర్రిచెట్టు కింద మనోళ్ళు ప్రారంభోత్సవం

శ్రీ నారసింహ చిత్రాలయ బ్యానర్‌పై నరేష్ వర్మ ముద్దం దర్శకత్వంలో, ప్రమోద్ దేవా, రణధీర్, కీర్తన స్వర్గం ముస్కాన్ రాజేందర్ హీరోహీరోయిన్లుగా తెరకెక్కనున్న చిత్రం మర్రిచెట్టు కింద మనోళ్ళు సారథి స్టూడియోలో పూజ కార్యక్రమంతో ప్రారంభమైంది. సీనియర్ నటుడు బాబు మోహన్ నటీనటులపై క్లాప్ కొట్టారు. ఆర్టిస్టు నాగ మహేష్. కెమెరా స్విఛాన్ చేశారు. థర్టీ ఇయర్స్ పృథ్వీ, రాజీవ్ కనకాల, తెలుగు ఫిలించాంబర్ అధ్యక్షుడు దామోదర ప్రసాద్, నిర్మాత సీ కళ్యాణ్, టీఎంఏఏ ప్రెసిడెంట్ రష్మీ ఠాగుర్ చిత్ర ప్రారంభోత్సవంలో పాల్గొని చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాబుమోహన్ మాట్లాడుతూ.. "బ్యానర్, టైటిల్, డైరెక్టర్.. ఇలా ఈ సినిమాకు అన్నీ పవర్ ఫుల్‌గానే ఉన్నాయి. బ్యానర్ నారసింహుడి పవర్‌ఫుల్ రూపాన్ని చూపించడం సినిమాపై పాజిటివ్ పెంచుతుంది. "మర్రిచెట్టు కింద మనోళ్ళు'' చాలా మంచి టైటిల్. నేను కూడా ఈ సినిమాలో నటిస్తున్నాను. ఈ సినిమా మంచి హిట్ అవుతుందని నమ్మకం ఉంది." అని అన్నారు.

దర్శకుడు నరేష్ వర్మ ముద్దం మాట్లాడుతూ.. "ప్రతి ఒక్కరిని అలరించే విధంగా ఒక మంచి సబ్జెక్టుతో చేస్తున్న చిత్రమిది. "మర్రి చెట్టు కింద మనోళ్ళు" టైటిల్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ప్రారంభానికి ముందే ఈ సినిమా జనాల్లోకి వెళ్లిపోయింది. ఈ సినిమాను సపోర్టు చేసి, ఆదరించాలని అందరిని కోరుకుంటున్నాను." అని అన్నారు.



# 27న వస్తున్న లీగల్లీ వీర్




హాట్ టాపిక్ గా మారుతూ అరుదైన లీగల్ థ్రిల్లర్ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. వీర్ రెడ్డి, దయానంద్ రెడ్డి, ఢిల్లీ గణేశన్, గిరిధర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'లీగల్లీ వీర్'. రవి గోగుల దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. సిల్వర్ కాస్ట్ బ్యానర్ పై శాంతమ్మ మలికిరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా తాజాగా ఈ సినిమా ప్రీరిలీజ్ ఫంక్షన్‌ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో వీర్ రెడ్డి మాట్లాడుతూ.. "నాకు ఎటువంటి సినీ బ్యాక్ గ్రౌండ్ లేదు. కరోనా టైమ్‌లో పాడ్ కాస్ట్ చేయాలనే ఆలోచన వచ్చింది. ఆ సమయంలో సినిమా వాళ్ళతో పరిచయం ఏర్పడింది. ఓ మంచి సినిమా చేద్దాం అనుకుని, లీగల్ లాయర్‌ను కాబట్టి నాకు ఈ పాత్ర చేయడం సులభంగా అనిపించింది. ఇంత వరకు మన దగ్గర లీగల్ థ్రిల్లర్ సినిమాలు అంతగా రాలేదు." అని అన్నారు. డిసెంబర్ 27 ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు.

దర్శకుడు రవి మాట్లాడుతూ.. "వీర్ నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నానని అనిపించింది. అరుదైన సబ్జెక్టు. మా సినిమాను మీడియాతో పాటు ప్రేక్షకులు ఆదరించాలి." అని కోరారు. డిస్ట్రిబ్యూటర్ విశ్వనాథ్ చౌదరి మాట్లాడుతూ.. "టీజర్‌కు మంచి బజ్ వచ్చింది. మేము ఈ సినిమాను 70 థియేటర్లలో విడుదల చేస్తున్నాం. డైరెక్టర్ రవి గోగుల మాట్లాడుతూ.. అందరు చూడదగిన సినిమా. వీర్ రెడ్డి చాలా నాచురల్ గా చేశారు. ప్రతి సీన్ మన కళ్ళ ముందే జరిగినట్టు ఉంటుంది. మన చుట్టూ జరిగే వాస్తవిక సంఘటనలా ఉంటుందన్నారు.

# చలికాలంలో అమృతం వంటి పండు



చలికాలంలో సాధారణంగానే ఎక్కువగా అనారోగ్యానికి గురవుతూ ఉంటారు. ఎందుకంటే చలికాలంలో రోగ నిరోధక శక్తి వేగంగా తగ్గిపోతుంటుంది. పైగా అలవాటు లేని చల్లని వాతావరణంలో ఉండడంతో రోగాలు ఎక్కువగా వస్తుంటాయి. దగ్గు, జలుబు, జ్వరం వంటి అనారోగ్య సమస్యల బారిన పడుతుంటాము. రోగాలు రాకుండా ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి. అలాగే జీవన శైలిలో మార్పులు చేసుకోవాలి. అయితే చలికాలంలో బొప్పాయి తినడం వల్ల అనారోగ్య సమస్యల నుంచి తప్పించుకోవచ్చు. ఇది తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది మీ శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. అలాగే ఈ బొప్పాయి తినడం వల్ల నీరసం తగ్గిపోతుంది. జీర్ణక్రియ కూడా మెరుగ్గా పని చేస్తుంది. అసలు చలికాలంలో బొప్పాయి తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**రోగ నిరోధక శక్తి బలపడుతుంది..**

బొప్పాయి పండులో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. దీనిని తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీని వల్ల చలికాలంలో ఎక్కువగా ఇబ్బంది పెట్టే జలుబు, దగ్గు, జ్వరం వంటి సీజనల్ వ్యాధుల నుంచి మనల్ని మనం రక్షించుకోవచ్చు. అలాగే ఇతర వైరల్ ఇన్ఫెక్షన్లు కూడా మీ దరికి చేరవు.

**జీర్ణక్రియ ఆరోగ్యంగా ఉంటుంది..**

బొప్పాయి పండు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా పని చేస్తుంది. మలబద్ధకం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలు దూరమవుతాయి. బొప్పాయిలో పపైన్ ఎంజైమ్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కావడానికి సహాయపడతాయి. అలాగే మలబద్ధకాన్ని నివారిస్తాయి.

**బరువును నియంత్రిస్తుంది**

ఈ పండులో ఎక్కువగా ఫైబర్ ఉంటుంది. అలాగే చాలా తక్కువ మొత్తంలో క్యాలరీలు ఉంటాయి. దీని కారణంగా దీనిని తినడం వల్ల త్వరగా జీర్ణం కావడంతో పాటు, తిన్న ఆహారం కూడా తక్షణమే జీర్ణమై శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తుంది. తద్వారా ఎక్కువ ఆహారం తినకుండా ఉండొచ్చు. ఫలితంగా బరువు కూడా నియంత్రణలో ఉంటుంది.

**చర్మం తేమగా ఉండడం**

సాధారణంగా చలికాలంలో నీరు తక్కువగా తాగుతుంటారు. దీని కారణంగా చర్మం వెంటనే పొడిబారుతుంది. అలాంటి సందర్భాల్లో బొప్పాయి పండు తినడం వల్ల చర్మం తేమగా ఉంటుంది. ఇందులో విటమిన్ ఏ, యాంటీ యాక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అందుకే బొప్పాయి తినడం వల్ల చర్మం తేమగా, ఆరోగ్యంగా ఉంటుంది.

**గుండె ఆరోగ్యం కోసం**

బొప్పాయిలో యాంటీ యాక్సిడెంట్లు, ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీని కారణంగా శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. దీంతో గుండె సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి. అలాగే గుండె జబ్బులు తగ్గిపోతాయి.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com